ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం  : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 352 పేజీలు : 8+16 వెల : 6.50



అన్ని దారులూ.. అయోధ్య వైపే 5లో

అక్రమ డెప్యుటేషన్ల రద్దుకు సర్వం సిద్ధం 7లో


## అసోం ప్రభుత్వం బెదరించినా నాయాత్ర ఆగదు: రాహుల్

**బిశ్వనాథ్‌చరియాలి(అస్సాం), జనవరి 21:** అస్సాంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను తాను చేపట్టిన భారత్‌జోడో న్యాయ్‌యాత్రకు వెళ్లవదనదని బెదిరింపులకు గురిచేస్తోందనిఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ఆదివారం తన యాత్రలోభాగంగా కూడలి సమావేశంలో అసోం ముఖ్యమంత్రి, బిజెపిలపై నిప్పులు కురిపించారు. రాష్ట్రప్రభుత్వం, బిజెపి బెదిరింపులకు గురిచేస్తున్నా ప్రజలు తనను కలిసేందుకు వస్తున్నారని,ప్రభుత్వ హెచ్చరికలు లక్ష్యపెట్టడంలేదన్నారు. అలాగే అసోం ప్రభుత్వం ఇప్పటికే తమ యాత్రకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తోందని సనపష్టంచేసారు. బిశ్వనాథ్ చరియాలిలో హాజరయిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిజెపిపై కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. యాత్రలో తాము సుదీర్ఘప్రసంగాలేమీ చేయడంలేదని, ప్రతి రోజు ఏడెనిమిది కిలోమీటర్లుప్రయాణిస్తున్నట్లు తెలిపారు.అనేక బృందాలతోను, ప్రజలతోను నేరుగా ముఖాముఖిచర్చలుజరిపి వారిసమస్యలను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటంచేసేందుకే ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో బిజెపిని మట్టికరిపిస్తుందని చెప్పారు. పార్టీ కార్యకర్తలు ఎన్ని హెచ్చరికలు ఎదురయినా, దాడులు జరిపినా ప్రజలకోసమే పనిచేస్తున్నారని చెప్పారు.అసోంలో నాలుగోరోజు న్యాయ్‌యాత్ర కొనసాగుతోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో రాత్రి బసచేసిన తర్వాత మళ్లీప్రారంభించారు. అస్సాంలో ఈనెల 25వరకూ కొనసాగుతుంది. అప్పటికి 17జిల్లాలు కవర్‌చేసి 833 కిలోమీటర్లుపూర్తిచేసినట్లవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన బ్యానర్లు, జెండాలను కూడా ధ్వంసంచేసారని రాహుల్ ఆరోపించారు. అయితే ఇది రాహుల్ యాత్ర కాదని ప్రజల వాణిని వినిపించే న్యాయ్ యాత్ర అని అస్సాంలోని బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీకేడర్ తెలుసుకోలేకపోతోందన్నారు. రాహుల్ గానీ, రాష్ట్రప్రజలు కానీ ఇలాంటి హెచ్చరికలకు భయపడరని చెప్పారు. మరోసారి అస్సాంముఖ్యమంత్రి అత్యంత అవినీతిపరుడదని, దేశంలోనే ఆయనంత అవినీతిపరుడు ఎక్కడా లేడన్నారు. ముఖ్యమంత్రి ఆయన కుటుంబం అత్యంత అవినీతిపరులని రాష్ట్రం మొత్తం తెలుసుని అస్సాంలో ప్రభుత్వం కేవలం ఒక కుటుంబంకోసం నడుస్తున్నదని ఆరోపించారు.

## అదిగో అయోధ్య..



# బాలరాముడదిగో!

### వైభవోపేతంగా నేడే ప్రతిష్ఠాపన మహోత్సవం

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తు ప్రజానీకం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తోంది. శతాబ్దాలనాటి కల నేడు నెరవేరబోతోంది. హిందూధర్మం నలుచెరగులా కదలాడే అయోధ్యలో అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతోంది.రికార్డు కాలంలోనే అద్వితీయ రూపశిల్పనైపుణ్యంతో ఈమందిరం నిర్మించారు. మరికొంత నిర్మాణపనులు ఉన్నప్పటికీ ముందుగా నిశ్చయించిన తేదీ 22వ తేదీ మధ్యాహ్నం 12.20 గంటలనుంచి ఒంటిగంటలోపే ఈ విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభోత్సవం జరుగుతాయి. గర్భగుడిలోనికి కేవలం అతికొద్దిమందిని మాత్రమే అనుమతిస్తున్నారు. ప్రధానిమోడీతోపాటు యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్, అయోధ్యరామమందిర నిర్మాణట్రస్టు ఛైర్మన్‌చంపత్‌రాయ్ మరో ఇద్దరు మినహా మరెవ్వరికీ అనుమతినివ్వలేదు. మిగిలిన ప్రముఖులంతా కూడా గర్భగుడి బయటినుంచే వీక్షించేవిధంగా ఏర్పాట్లుచేసారు. కాశీనుంచి విచ్చేసిన ప్రధాన ప్రముఖ అర్చకుని ఆధ్వర్యంలోనే ప్రతిష్ఠ జరుగుతుంది. భక్తజనం నేల నలుచెరగులనుంచి రావడంతో ఇపుడు రామనామ జపంతో మారుమోగుతోంది. భక్తుల నుదిటిపై జైశ్రీరామ్ నినాదాలే కనిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా భక్తబృందం భజనలతో అయోధ్య నిండిపోయింది. రామనామ జపంతోపాటు భజనలు, శ్రీరాముడు సీత రామాయణం సమగ్ర కథనం వివరించేపాటలతో అయోధ్య దద్దలిల్లిపోతోంది. చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా రామాలయ ప్రారంభోత్సవం జరుగుతోంది. కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అయోధ్యరామమందిరంలోకి బాలరాముడు ప్రవేశించేందుకు మార్గం సుగమం అయింది. ప్రపంచంలోనే అతిపెద్ద మూడో హిందూ దేవాలయంగా అయోధ్య

≫2

### ప్రధాని మోడీచే విగ్రహ ప్రాణప్రతిష్ఠ

### ప్రపంచం దృష్టి అంతా అయోధ్యపైనే

### భారీగా హాజరవుతున్న దేశ, విదేశ ప్రతినిధులు

### జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన అయోధ్య

**ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రామమందిరం**



ఆదివారం తమిళనాడులోని ధనుష్కోడి వద్ద హిందూ మహాసముద్రంలో ధ్యానం చేస్తున్న ప్రధాని మోడీ

## సముద్ర తీరంలో మోడీ ప్రాణాయామం

**చెన్నై, జనవరి 21:** రామసేతు వద్ద ప్రధాని నరేంద్ర మోడీప్రాణాయామం చేసారు. సముద్ర నీటితో ప్రార్థనలు చేసారు. తీరంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామాయణంతో సంబంధం ఉన్న తమిళనాడులోని అరిచల్మునై జిల్లాలో ప్రధానిమోడీ

≫2

## మూసీ అభివృద్ధిపై 70 సంస్థలతో చర్చలు

### దుబాయ్‌లో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్

### నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక



ఆదివారం దుబాయ్‌లో పలు సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి21:** లండన్ నుంచి బయల్దేరిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదివారం దుబాయ్‌లో బిజీ బిజీగా గడిపారు. ప్రపంచ స్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లతో సిఎం వరుసగా భేటీ అయ్యారు. హైదరాబాద్ సిటీలో మూసీ రివర్ ఫ్రంట్ డిజైన్లు,అభివృద్ధిపైనే కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. 56 కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్ ఫ్రంట్,గ్రీన్ అర్బన్ పార్క్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లు, అభివృద్ధి నమూనాలు,వాటికి అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. దుబాయ్ దాదాపు 70 సంస్థలతో ఆయన సంప్రదింపులు జరిపారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలు,డిజైన్,ప్లానింగ్, ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు,కన్సల్టెన్సీ నిపుణులతో సమావేశమయ్యారు. దాదాపు అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి, హైదారబాద్‌లో మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై ఆసక్తి ప్రదర్శించాయి. తదుపరి సంప్రదింపులకు త్వరలోనే రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకరించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'చారిత్రాత్మక

≫2






## డిజైన్ లోపం వల్లే విరిగిపడ్డ 'మేడిగడ్డ'

### 6, 7, 8 బ్లాకుల్లో కొట్టుకు పోయిన సిమెంట్ దిమ్మెలు

### బ్యారేజ్ పునరుద్ధరణకు నిపుణుల కమిటీ అవసరం

### 'విజిలెన్స్' నివేదిక



**హైదరాబాద్,జనవరి21,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి డిజైన్‌లోపం నాణ్యతా ప్రమాణాలు పాటించని కారణంగా పేకమేడలా కుప్పకూలిందని విజిలెన్ విచారణలో వెల్లడైనది. ఆరు,ఏడు, ఎనిమిది బ్లాక్‌లో టన్నుల కొద్ది బరువైన సిమెంట్ దిమ్మెలు వంద మీటర్లదూరం కొట్టుకుపోవడంతో మేడిగడ్డ బ్యారేజిలో

≫2



## నరాల్లోకి నాసి గుళికలు!

### మందుల్లో ఏది అసలు! ఏది నకిలీ?

### 580 ఫార్మా కంపెనీల నుంచి ఔషధాలు

### నాణ్యత పరిశీలనకు ఒకటే ల్యాబ్

### తనిఖీలకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల కొరత

### 380 మందిపైగా అధికారులు అవసరం.. కానీ 71 పోస్టులే మంజూరు.. వాటిలో 18 ఖాళీ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య కాలంలో నకిలీ, నాసిరకం మందులు భారీ ఎత్తున సరఫరా అవుతున్నట్లు తెలుస్తున్నది. జ్వరాలకు వాడే మందులే కాకుండా ప్రాణపాయం నుండి కాపాడే మందులు సైతం నాసిరకం ఉండడంతో రోగుల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతుంది. ఆఖరికి ఇంజెక్షన్లు కూడా నాసిరకం,నకిలీవి మార్కెట్‌లోకి వస్తున్నాయి. దీంతో అసలు ఏది,నకిలీ ఏదో, నాశిరకమోదో డాక్టర్లు కూడ కనిపెట్టలేకపోతున్నారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న నకిలీ, నాసిరకం మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దేశంలో నకిలీ, నాసిరకం మందుల సరఫరా అంతకంతకు పెరిగిపోతుంది. ఇండియా నుంచి ఇతర దేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ, నాసిరకం మందులు ఉండటంతో దేశ ప్రతిష్ట ప్రశ్నార్థకంగా మారుతుంది. నకిలీ, నాసిరకం మందుల వల్ల జబ్బులు తగ్గకపోవడంతోపాటు.. ఇటు రోగులు, వైద్యులు ఇద్దరూ ఆందోళన చెందుతున్నారు. రోగం తగ్గకపోవడంతో వైద్యుడి వైఫల్యమా? లేకపోతే ఉపయోగించిన మందులు కారణమా? తెలియడం లేదు. తాను రాసిచ్చిన మందులతో రోగం తగ్గకపోవడంతో ఇటు వైద్యులు

≫2

## సర్కార్‌కు ముగ్గురు సలహాదారులు

### నరేందర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, వేణుగోపాల్ నియామకం

### ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి21:** తెలంగాణ ప్రభుత్వం ముగ్గురిని సలహాదారులుగా నియమించింది. కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డిని సిఎం సలహాదారునిగా, మాజీ మంత్రి షబ్బీర్ అలీని,ప్రభుత్వ సలహాదారులుగా (ఎస్సీ,ఎస్టీ, ఓబిసి, మైనారిటీ) ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్ సలహాదారునిగా హారకర

≫2



రామేశ్వరం వద్ద కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రధాని మోడీ

# బాలరాముడదిగో!

రామమందిరం రూపుదిద్దుకుంది. సుమారు 1300 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తి అయింది. మూడు దశలుగా ఈ ఆలయ నిర్మాణం పూర్తిచేయనున్నారు. ప్రధాన మార్గం ఇరువైపులా శ్రీరామ జెండాలు, శ్రీరాముని ఫ్లెక్సీలతో నింపివేసారు. శ్రీలంకలో రావణ వధ అనంతరం వచ్చిసీతారాములకు అయోధ్యలో అంగరంగవైభవంగా పట్టాభిషేకం జరిగిన దృశ్యాలను మొదటి అంతస్తులో ఏర్పాటుచేసారు. సీతారామ లక్ష్మణభరత శత్రుఘ్నులు ఆంజనేయుల విగ్రహాలను రాజస్థాన్ తెల్లరాయితో నిర్మించారు. అయోధ్యకు దేశ నలువైపులనుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. రామాలయ సందర్శనం కోసం విదేశీ యాత్రికులు, దేశంలోని ప్రముఖ పర్యాటకులందరూ వీక్షించేవిధంగా మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానసర్వీసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ సెలబ్రిటీలతోపాటు వివిధ రంగాల ప్రముఖులు, క్రికెట్ సెలబ్రిటీలకు ఆహ్వానాలు స్వయంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు వెళ్లి అందించడంతో వారంతా ఇప్పటికే అయోధ్యకు చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉగ్ర కార్యకలాపాలకు దుర్భేద్యంగా అయోధ్యను తీర్చిదిద్దడంలో యుపి ప్రభుత్వం సఫలం అయింది. సుమారు 40వేలమందికిపైగా పోలీసులతో బందోబస్తును ఏర్పాటుచేసారు. స్పెషల్‌బ్యాండాలు, యుపిఎస్ఎఫ్, సిపిఎఫ్, సిఐఎస్ఎఫ్ వంటివే కాకుండా మరోవక్క కేంద్ర నిఘా ఏజెన్సీలు కూడా అయోధ్యపై దృష్టిపెట్టాయి.

**మూలవిరాట్‌గా కొత్త విగ్రహం, ఉత్సవ మూర్తిగా పాతవిగ్రహం**

దిగువ అంతస్తులో బాలరాముడు, మొదటి అంతస్తులో పట్టాభిరాముడు దర్శనం ఇస్తుండటం ఒక విశేషం అయితే దిగువ అంతస్తులోనే బాలరాముడితోపాటు పురాతన విగ్రహం కూడా దర్శనానికి ఏర్పాటుచేసారు. 1947లో రాముడి విగ్రహం వెలుగుచూసింది. గుర్తించిన వెంటనే సమీపంలోనే ఉంచి పూజలుచేస్తున్నారు. ఆలయప్రాంగణంలోని తాత్కాలిక మందిరంలో బాలరాముడు పూజలందుకుంటున్నాడు. కొత్తవిగ్రహం ప్రాణప్రతిష్టకు సిద్ధంచేసిన తరుణంలో పాతవిగ్రహాన్ని కూడా దిగువ అంతస్తులో బాలరాముడి విగ్రహం ముందే పాతవిగ్రహాన్ని కూడా ప్రతిష్టించనున్నారు. 30 అడుగుల దూరంనుంచి భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. దశాబ్దాలుగాపూజలందుకుంటున్న పాతవిగ్రహాన్ని కూడా గర్భాలయంలోనే ప్రతిష్టించాలనినిర్ణయించారు. కొత్తవిగ్రహాన్ని మూల విరాట్‌గాను, పాతవిగ్రహాన్ని ఉత్సవమూర్తిగాను మారుస్తున్నారు. ప్రత్యేక పూజాదికాలకోసం ఉత్సవ విగ్రహం వివిధప్రాంతాలకు సైతం వెళుతుంది. మూలవిరాట్ గర్భాలయంలోనే స్థిరంగా ఉంటుంది. అదేవిధంగా 15 అడుగుల ఎత్తు 20 అడుగుల పొడవుతో జటాయువు కంచు విగ్రహాన్ని కూడా రూపొందించారు. అక్కడి కుబేర్‌టీలాపై ప్రతిష్టించే విగ్రహం మూలమూర్తివైపు ధ్యానముద్రలోచూస్తు ఉంటుంది. ప్రముఖ శిల్పి పద్మభూషణ్‌రామ్ సుతార్ సిద్ధంచేసారు. దక్షిణాది శైలిలో కాకుండా ఉత్తరాది శైలి అంటే నాగరశైలిలో రూపొందిస్తున్నారు. ఆలయ ప్రవేశం వద్ద భారీ ఎత్తున గాలిగోపురం నిర్మించేందుకు నిర్ణయించారు. దేశం నలుమూలలనుంచి ఇటుకలను పంపించారు. నాలుగు లక్షలగ్రామాలనుంచి నాలుగున్నర లక్షల ఇటుకలు అయోధ్యకు చేరాయి. ఆలయాన్ని పూర్తి రాతికట్టడంగానిర్మిస్తున్నందున ఇటుకల వాడకం సాధ్యం కాలేదు. అయితే వాటిని ఆలయ పునాదుల్లో వినియోగించింది. ఇపుడు ఈ ఇటుకలన్నీ ఆలయ పునాదిలో శాశ్వతంగా నిలుస్తాయి. అలాగే 60 కిలోల బంగారంతో తలుపులకు బంగారు తాపడంచేస్తున్నారు. అన్ని తలుపులకు కలిపి 60 కిలోల బంగారం వినియోగిస్తున్నారు. తలుపులపై ఉన్న నగిషీల తరహాలోనే బంగారు తాపడంపైనా సిద్ధంచేస్తారు.

**ఆరంభం అయిన వేడుకలు**

బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఈనెల 16 నుంచే మొదలయ్యాయి...హోమాలు, జపాలు ఇతరధార్మిక క్రతువులతోపాటు బాలరాముడి విగ్రహానికి శోభాయాత్రను నిర్వహిస్తారు. తెల్లవారుఝామునే సరయూనదిలో విగ్రహానికి స్నానం చేయించి నేత్రపర్వంగాశోభాయాత్రతో పట్టణానికి తరలిస్తారు. అక్కడ అభిషేకాదులతో ఆలయ సందర్శన తర్వాత గర్భాలయం లోప్రాణప్రతిష్టకు తరలిస్తారు. అప్పటివరకూ విగ్రహ నేత్రాలను కప్పి ఉంచుతారు. బాలరాముడు అప్పట్లో అయోధ్యలో స్నానపానాదులుచేస్తూ సంచరించిన తరహాలోనే ఈ వేడుక నిర్వహిస్తున్నారు. అలాగే అయోధ్యరాముడికోసం 3500 కోట్లకుపైగానే విరాళాలు వచ్చాయి. కేంద్రంనుంచికానీ రాష్ట్రప్రభుత్వంనుంచి కానీ ఒక్కరూపాయి కూడా తీసుకోలేదని ట్రస్టు ఇప్పటికే ప్రకటించింది. భక్తుల విరాళాలతోనే పనులుచేస్తున్నట్లు వివరించింది. ఈ మొత్తంనుంచి వస్తున్న వడ్డీతోనే ప్రస్తుతంపనులుజరుగుతున్నాయని చెప్పారు. భక్తులనుంచి ఇప్పటికీ విరాళాలు వస్తూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో కూడా భక్తుల విరాళాలు అందుతున్నాయి. ప్రతినెల పదినుంచి 15 కోట్లవరకూ వస్తున్నట్లు ట్రస్టుప్రతినిధులు తెలిపారు.

# సముద్ర తీరంలో మోడీ ప్రాణాయామం

పర్యటించారు. రాత్రి రామేశ్వరంలో బసచేసిన మోడీ రామసేతు నిర్మించిన ప్రదేశంగా పేరుపొందిన అరిచల్మునైకి వెళ్లారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రదేశాలను మూడురోజులపరనయటనలోప్రధానిమోడీ ముగించారు. చెన్నైలో ఖేలో ఇండియా ప్రారంభించిన తర్వాత శ్రీరంగంలోని రంగనాథస్వామి, రామేశ్వరంలోని అరుల్మిగు రామనాథస్వామి ఆలాయాలు సందర్శించారు. అయోధ్య రామమందిరంలో జనవరి 22న బాలరాముని ప్రాణప్రతిష్ట జరగనుంది. ఇందుకోసంప్రధానిమోడీ 11రోజులపాటు అనుష్టానం కూడా నిర్వహించారు.

సుమారు ఎనిమిదివేలమందికిపైగా వస్తున్న విశిష్ట అతిథులతోపాటు లక్షలాదిగా భక్తులు కూడా అయోధ్యకు పోటెత్తుతున్నారు. ప్రత్యేకించి రామాయణ కాలం నాటి రామ్‌సేతు ప్రాంతంలో ప్రధాని పూజలుచేసి ప్రత్యేక ప్రార్థనలుచేసారు. అక్కడే సముద్ర తీరంలో ప్రాణాయామం చేసారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:21/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 293296
2nd Prize Rs.7000/- 26506
3rd Prize Rs.3500/-
14318 15641 42494 58372 66730
68201 70228 78245 81623 98590
4th Prize Rs.200/-
1727 1957 5048 5637 6509 7735 8570
9028 9584 9783
5th Prize Rs.100/-
0020 0274 2415 2573 3290 4098 7867
7996 8193 8670
6th Prize Rs.50/-
0004 1408 3138 4324 5842 7049 8519
0072 1449 3177 4343 5852 7070 8908
0108 1621 3375 4346 6393 7267 8997
0114 1717 3465 4362 6468 7273 9046
0151 1968 3518 4363 6526 7411 9235
0168 2020 3577 4467 6631 7642 9551
0204 2043 3578 4496 6636 7649 9851
0304 2055 3598 4508 6773 7894 9877
0512 2216 3857 4558 6783 7933 9935
0819 2371 3869 4578 6830 8024 9948
0972 2462 3883 4829 6846 8153
1072 2748 4047 5158 6897 8178
1128 2765 4186 5315 6954 8331
1159 2832 4201 5742 6971 8344
1345 2906 4293 5776 7045 8486

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 632558
2nd Prize Rs.7000/- 80055
3rd Prize Rs.3500/-
15006 22265 30662 38954 55532
60653 63696 76642 76871 84260
4th Prize Rs.200/-
1409 1624 2767 4704 5908 7826 8520
8620 9459 9725
5th Prize Rs.100/-
0800 0836 3093 3207 4871 5183 6087
6371 7621 7944
6th Prize Rs.50/-
0160 1945 2747 4153 5445 7127 8960
0216 2034 2877 4220 5641 7143 9001
0223 2051 2929 4279 5738 7159 9223
0260 2096 3065 4357 5844 7254 9288
0324 2098 3088 4432 5856 7406 9387
0582 2176 3091 4571 6089 7425 9423
1214 2217 3130 4691 6152 7606 9531
1273 2225 3261 4694 6181 7669 9591
1296 2292 3308 4720 6582 7784 9831
1350 2418 3390 4823 6590 8103 9836
1489 2521 3627 4892 6647 8424
1535 2539 3663 4930 6940 8468
1547 2612 3837 4964 6957 8587
1755 2718 3872 5034 7052 8693
1937 2739 3920 5258 7068 8764

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:21/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 378203
2nd Prize Rs.7000/- 27825
3rd Prize Rs.3500/-
10201 18466 20420 29047 40594
44700 60975 75670 87974 90775
4th Prize Rs.200/-
0247 1663 2087 2517 2652 2907 4147
4614 6622 8207
5th Prize Rs.100/-
1661 2665 6852 7367 7875 7973 7989
8823 9533 9823
6th Prize Rs.50/-
0198 1831 3487 5004 6673 8037 9230
0352 2121 3503 5204 6750 8233 9307
0481 2235 3684 5298 6779 8273 9312
0499 2332 3851 5329 7024 8307 9538
0560 2394 3940 5397 7058 8605 9544
0621 2436 3954 5478 7268 8636 9596
0653 2545 4048 5549 7285 8730 9773
0833 2603 4615 5805 7311 8777 9812
0883 2613 4642 5839 7338 8804 9846
1005 2664 4685 5840 7410 8828 9890
1011 2700 4730 5893 7427 9013
1126 2947 4778 5985 7817 9017
1185 3121 4824 6086 7871 9026
1404 3304 4875 6503 7978 9039
1567 3458 4963 6551 8035 9135

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 776575
2nd Prize Rs.7000/- 13126
3rd Prize Rs.3500/-
07282 08616 10273 18844 32197
41067 60196 69127 74086 78286
4th Prize Rs.200/-
0451 1616 2006 2392 5352 6213 6986
7210 7501 8187
5th Prize Rs.100/-
0814 1907 2298 2326 2700 3114 4600
6632 9025 9915
6th Prize Rs.50/-
0133 1332 2684 4246 6053 7534 9087
0191 1426 2718 4456 6124 7605 9260
0258 1485 2916 4526 6157 7614 9319
0298 1747 3104 4690 6400 7786 9433
0394 1749 3218 4819 6555 7835 9458
0447 1861 3222 4905 6566 7910 9540
0455 2032 3306 5019 6580 8042 9591
0738 2050 3345 5209 6760 8159 9646
0818 2084 3420 5466 6823 8184 9701
0974 2183 3700 5478 6826 8254 9805
0976 2365 3823 5666 6875 8335
1050 2433 3915 5716 6929 8481
1051 2565 3918 5794 6956 8677
1152 2573 3962 5940 6984 8820
1282 2631 4139 5994 7148 8934

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:21/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 951104
2nd Prize Rs.7000/- 54143
3rd Prize Rs.3500/-
08958 19199 31480 49993 53444
67985 69445 78376 91163 92524
4th Prize Rs.200/-
1128 1145 2782 3580 4467 4568 6633
7447 7945 9335
5th Prize Rs.100/-
0854 2728 3809 4134 5588 7034 7429
7596 8186 9433
6th Prize Rs.50/-
0069 1674 3050 4934 6138 7538 8825
0209 1806 3134 4999 6167 7547 8834
0328 1920 3162 5059 6202 7735 9250
0335 2056 3252 5238 6487 7760 9298
0591 2091 3352 5328 6593 7792 9330
0650 2243 3620 5367 6763 7802 9383
0757 2384 3702 5617 6960 7874 9529
0853 2392 3902 5660 7040 7920 9650
0855 2422 3936 5684 7191 7925 9704
0937 2523 4021 5718 7217 8002 9878
1135 2625 4030 5766 7243 8429
1267 2812 4069 5906 7276 8438
1342 2871 4254 5950 7399 8579
1357 2933 4588 6005 7423 8591
1579 3045 4791 6048 7503 8745

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139930
2nd Prize Rs.7000/- 21300
3rd Prize Rs.3500/-
04732 34414 35935 51099 59534
80096 82842 86777 92412 96320
4th Prize Rs.200/-
0737 0738 2349 3026 3342 3829 4461
4900 7988 8765
5th Prize Rs.100/-
0516 0801 0872 0893 1427 3518 3877
7798 8650 9954
6th Prize Rs.50/-
0139 1475 2777 4906 6783 8330 9255
0203 1576 2823 4948 6815 8434 9277
0444 1644 3316 4989 7006 8469 9364
0697 1781 3350 5340 7126 8480 9437
0712 1790 3385 5353 7175 8550 9506
0722 2137 3654 5409 7232 8606 9512
0762 2227 3920 5423 7422 8664 9572
0871 2253 4121 5536 7518 8755 9696
0916 2288 4330 5714 7843 8954 9735
0975 2291 4391 5775 7844 8994 9849
0978 2315 4454 5899 8066 9020
0979 2343 4462 6023 8125 9047
1064 2482 4494 6184 8223 9120
1358 2565 4661 6253 8244 9178
1446 2730 4784 6629 8250 9192

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:21/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 415349
2nd Prize Rs.7000/- 85562
3rd Prize Rs.3500/-
00671 11429 16679 23621 27590
28126 30408 50739 66790 76688
4th Prize Rs.200/-
0381 0448 0879 2962 5394 6466 8006
8282 8732 9916
5th Prize Rs.100/-
0803 2686 3532 4142 6053 6689 7180
7213 8375 8643
6th Prize Rs.50/-
0173 1034 2134 3546 6304 7688 8951
0188 1040 2227 3623 6488 7968 8992
0190 1208 2296 3919 6492 7999 9074
0200 1370 2355 4280 6512 8028 9191
0384 1484 2511 4453 6606 8056 9218
0442 1571 2512 4515 6718 8075 9321
0477 1585 2556 4879 6723 8090 9573
0506 1610 2587 4981 6796 8217 9624
0563 1730 2594 5017 6802 8285 9840
0668 1810 2627 5100 6809 8386 9888
0692 1820 2724 5117 6859 8387
0809 1839 2926 5302 6873 8393
0861 1897 2991 5325 7019 8435
0899 1929 3387 5417 7033 8780
0905 2065 3405 5445 7599 8936

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 574359
2nd Prize Rs.7000/- 29337
3rd Prize Rs.3500/-
13736 17983 23998 33627 36594
38556 44809 48826 90469 97852
4th Prize Rs.200/-
0407 0477 2879 4989 6288 6617 7854
9257 9534 9973
5th Prize Rs.100/-
1066 1875 1904 4404 7150 7202 7261
8260 9115 9940
6th Prize Rs.50/-
0013 1978 3846 5657 6843 8036 9446
0082 2363 3913 5728 7001 8104 9527
0145 2556 3936 5771 7007 8111 9596
0163 2558 3971 5885 7031 8372 9735
0237 2628 4632 5888 7059 8460 9772
0365 2638 4696 5892 7088 8842 9789
0636 2642 4733 5906 7113 8860 9853
0701 2680 4874 6238 7199 8883 9933
0875 2723 4916 6314 7361 8897 9951
1494 2748 4976 6437 7384 8906 9972
1649 2961 5225 6458 7757 9031
1701 3261 5228 6484 7798 9167
1742 3489 5364 6667 7875 9268
1846 3648 5526 6677 7958 9376
1895 3688 5587 6836 7975 9387

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:21/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 823551
2nd Prize Rs.7000/- 43487
3rd Prize Rs.3500/-
06140 10214 20586 24159 30521
35932 42712 55741 73944 98463
4th Prize Rs.200/-
0676 1449 2282 3076 6239 6538 6935
7757 7947 9681
5th Prize Rs.100/-
0771 1288 1698 2540 3959 5670 6288
7613 7748 9531
6th Prize Rs.50/-
0127 1306 3113 4416 5674 6915 8930
0235 1542 3307 4421 5744 7098 8949
0265 1600 3350 4651 5786 7313 9004
0343 1689 3713 4675 5827 7356 9068
0484 2222 3740 4688 5842 7400 9184
0535 2240 3837 4864 6064 7472 9422
0568 2429 3839 4987 6110 7574 9575
0575 2457 3919 5068 6349 7662 9654
0615 2472 4083 5082 6357 7872 9742
0906 2609 4085 5277 6380 7962 9760
0979 2835 4172 5352 6587 8172
0996 2851 4183 5386 6673 8253
1071 2877 4263 5435 6693 8572
1148 2985 4284 5554 6695 8784
1241 3109 4363 5588 6862 8889

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 536504
2nd Prize Rs.7000/- 74914
3rd Prize Rs.3500/-
03676 04361 06700 08341 17153
23226 43542 61937 62384 90141
4th Prize Rs.200/-
2430 3136 4059 5815 6606 7388 7882
8069 8547 9979
5th Prize Rs.100/-
0954 1299 4131 4502 4774 6663 6738
8001 9070 9753
6th Prize Rs.50/-
0076 1176 2420 3707 5209 6759 8747
0099 1439 2527 3959 5417 7029 8808
0194 1533 2619 3986 5426 7121 9373
0302 1541 2633 4158 5496 7156 9503
0404 1732 2826 4196 5668 7238 9545
0433 1800 2838 4416 5848 7279 9629
0502 1870 2872 4478 6011 7485 9688
0514 1956 2945 4496 6019 7563 9721
0566 1972 2995 4554 6034 7690 9784
0606 2097 3097 4566 6265 8086 9940
0627 2114 3274 4605 6365 8133
0724 2130 3376 4614 6425 8217
0789 2330 3463 4889 6617 8273
0945 2365 3465 5045 6728 8348
1139 2381 3507 5089 6735 8447

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:21/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 742815
2nd Prize Rs.7000/- 97525
3rd Prize Rs.3500/-
18761 29533 31119 42143 53335
53526 64424 64725 75925 86685
4th Prize Rs.200/-
1225 1712 3361 3689 5414 7357 7577
8193 8803 9880
5th Prize Rs.100/-
0075 0682 4105 5826 6149 6240 6701
7931 8257 9325
6th Prize Rs.50/-
0094 1904 3399 4945 6869 7923 9218
0169 2239 3486 5043 6876 8064 9410
0316 2242 3588 5050 6941 8363 9571
0330 2273 4000 5213 7012 8457 9588
0431 2436 4013 5313 7077 8475 9654
0652 2527 4088 5518 7150 8499 9724
0758 2550 4102 5618 7232 8505 9806
0957 2652 4152 5673 7278 8526 9821
0989 2745 4169 5731 7379 8530 9897
1104 2757 4180 5732 7554 8630 9903
1291 2781 4222 5738 7629 8647
1340 2885 4247 6570 7737 8763
1468 2892 4509 6665 7798 8765
1507 3271 4630 6697 7825 8922
1608 3308 4707 6810 7877 9062

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 139705
2nd Prize Rs.7000/- 63844
3rd Prize Rs.3500/-
17333 28308 39465 39814 41794
52689 63537 74803 85749 96531
4th Prize Rs.200/-
0675 1385 1432 2521 2530 2985 3386
4981 6448 7919
5th Prize Rs.100/-
0794 1610 1664 2292 2293 2515 3557
4253 4788 6880
6th Prize Rs.50/-
0010 1768 3034 4463 6144 7501 8924
0063 1785 3228 4470 6169 7619 9302
0408 1836 3414 4489 6193 7669 9340
0412 1950 3512 4533 6374 7694 9341
0437 1980 3564 4682 6489 7718 9362
0587 2037 3571 4943 6700 7746 9525
0872 2331 3943 4988 6702 7963 9646
0925 2386 3964 4993 6921 8060 9653
0955 2408 3975 5100 7004 8112 9724
1030 2563 3992 5142 7017 8132 9795
1183 2565 4161 5318 7071 8392
1245 2629 4291 5402 7164 8413
1559 2670 4298 5646 7167 8438
1618 2676 4309 5966 7312 8466
1685 2969 4420 6120 7354 8579

# నరాల్లోకి నాసి గుళికలు!

ఏమీ చేయాలో తెలియక.. రోగులు డాక్టర్లను మార్చుతుంటే.. వైద్యులు ఇతర పరీక్షలను రాయాల్సిన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారు. ఇలా ఇతర మందులతోపాటు ఔషధాలను పదే పదే మార్చుతుండటంతో రోగుల ఆరోగ్యంగా ఇంకా దెబ్బతింటుంది. సరఫరా అవుతున్న నకిలీ, నాసిరకం మందుల్లో 10 శాతం మందులు కూడా పట్టుబడటం లేదనే వాదనలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యానికి అవసరమైన మందులు కాకుండా నకిలీ, నాసిరకం మందులు కూడా మార్కెట్‌లోకి వస్తున్నాయి. దీంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా.. వారికి త్వరగా నయం కాకుండా.. ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. లక్షలు, కోట్ల విలువ చేసే నకిలీ, నాసిరకం మందులు పట్టుబడుతున్నాయి. అయితే మందుల తయారీకి సంబంధించిన నాణ్యత ప్రమాణాలను పరిశీలించడానికి ఉండే ప్రభుత్వ ల్యాబ్ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కటే ఉంది. వందల, వేలాది మందుల(ఔషధాల)ను ప్రొడక్షన్ చేస్తున్న క్రమంలో వాటి నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. వారి అనుమతి పొందిన తరువాతనే ఔషధాల ఉత్పత్తిని సంబంధిత ఫార్మా కంపెనీలు ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే ఇందుకు సంబంధించిన పరిశీలన చేసి ఫైనల్ చేయడం కోసం ఒక్కటే ల్యాబ్ ఉండటంతో వాటికి సంబంధించిన అనుమతులు ఇవ్వడంలో కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఫార్మా కంపెనీలు తయారు చేయాలనుకున్న మందుకు సంబంధించిన ఫార్ములాను బట్టి సేకరించిన శాంపిల్ నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ అధికారులు ఫైనల్ చేయడానికి ఒక రోజు నుంచి నెల రోజుల వరకు సమయం పడుతుంది. ప్రభుత్వ అధికారులు నాణ్యత ప్రమాణాలను ఫైనల్ చేసిన తరువాతనే ఫార్మా కంపెనీలు ఆ మందులకు సంబంధించిన ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంటుంది.

**తనిఖీ అధికారుల కొరత..**

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 560 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఫార్మా కంపెనీలు లేవు. అందులో మాత్రం నంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉంది. తెలంగాణ రాష్ట్రం మందుల తయారీలో మొదటిస్థానంలో ఉంది. ఇందుకు సంతోషించాల్సిందే. అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతా లోపం లేకుండా ఎన్ని రకాల మందులు తయారువుతున్నాయి.. వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనే ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులుతోపాటు.. కల్తీ మందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాదు.. దేశ వ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి. అయితే వాటిని అధిగమించాలంటే అధికారులను ఎక్కువ సంఖ్యలో నియమించాల్సి ఉంటుంది. తెలంగాణలో సుమారు 560 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔషధాలు(మందులు).. వేలు, లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి. అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు 20 ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. రాష్ట్రంలో ఉన్న ఫార్మా కంపెనీలను తనిఖీలు చేయడానికి సుమారు 28 మంది అధికారులు అవసరం ఉంటారు. దీంతోపాటు రాష్ట్రంలో 36000 మెడికల్ షాపులు ఉన్నాయి. వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లే. ప్రతి 100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారి ఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేయడానికి 360 మంది అధికారులు అవసరం అవుతారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పోస్టులు మాత్రమే మంజూరు ఉన్నాయి. ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లో కూడా ఇంకా 18 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. రాష్ట్రంలోని ఫార్మా కంపెనీలు, మెడికల్ షాపులను తనిఖీలు చేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా.. ప్రస్తుతం కేవలం 71 మంది మాత్రమే అధికారులు ఉన్నారు. ఇంత మంది అధికారులతో నాణ్యమైన మందులు అందుబాటులో రావడం సాధ్యమేనా? అనే అనుమానం కలగక మానదు. ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందుల కోసం ప్రభుత్వం టెండర్లను పిలుస్తుంది. టెండర్లలో పాల్గొని టెండర్లను కైవసం చేసుకున్న కంపెనీల నుంచి తయారయ్యే మందుల నాణ్యతను మాత్రంఅధికారులు పక్కాగా అమలు చేస్తున్నారు.



అసోంలోని రాజ్‌ఘర్ వద్ద భారత్ జోడో న్యాయ్ యాత్ర నిర్వహించిన రాహుల్ గాంధీ

# సర్కార్‌కు ముగ్గురు సలహాదారులు

వేణుగోపాల్‌ను నియమిచారు. ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవిని నియమించారు. ఈ నలుగురికి స్టేట్ కేబినెట్ హోదాను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల ముందు నామినేటెడ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేసి కేడర్‌లో ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం ఆరంభించింది. దీనిలో భాగంగా ఇటీవల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మహేశ్‌కుమార్‌గౌడ్‌కి, బల్మూరి వెంకట్‌లకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించారు. గవర్నర్ కోటాలో కూడా ఎమ్మెల్సీలను నామినేటెడ్ చేయడానికి మిత్రపక్షాల నేతలను ఎంపిక చేసేందుకు కసరత్తు చేశారు. కాగా, గవర్నర్ తమిళిసై నామినేటెడ్ పోస్టులు కోర్టు పరిధిలో ఉన్నాయని వాటిని నియామకాలకు అడ్డుకోవడం జరిగింది. ఇక స్థానిక సంస్థలు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పోస్టులు మాత్రం భర్తీకి అవకాశం వుంది. ఆర్టీసి చైర్మన్, మహిళా శిశు సంక్షేమ రీజినల్ కోఆర్డినేటర్లు, మహిళా ఆర్థిక సహాకర సంస్థ చైర్మన్, బ్రూవరేజీ వంటి చైర్మన్ పదవులు నియాకానికి ఇప్పటికే ఢిల్లీలో ముఖ్యమంత్రి హైకామాండ్‌తో చర్చలు జరిపినారు. కూడికలు తీసివేతలు కూడా జరిపి నామినేటెడ్ పోస్టుల జాబితాను పూర్తిస్థాయిలో సిద్ధం చేశారు. సిఎం లండన్ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత వీటికి తుది రూపం ఇచ్చి ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

షబ్బీర్ అలీకి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తారనే మొదట్లో టాక్ వచ్చింది. మైనారిటీ కోటాలో ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరిగింది. కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చి తాను నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం మైనారిటీ కోటాలో ఎమ్మెల్యేలు లేకపోవడంతో రేవంత్ మంత్రివర్గంలో ఆ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. దీంతో షబ్బీర్ అలీని ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఆయనను ప్రభుత్వ సలహాదారుగా నియమించడంతో మంత్రి పదవి రేసు నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక వేం నరేందర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి మిత్రుడు, సన్నిహితుడు. గతంలో వీరిద్దరూ టిడిపిలో చేరుగ్గా పనిచేశారు. 2004-09లో నరేంద్‌రరెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యేగా పని చేశారు. తర్వాత ఆ నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్ అయింది. ఓటు నోటు కేసులో రేవంత్ ఎదుర్కున్న అనేక ఒడిదుడుకుల్లో నరేందర్‌రెడ్డి వెన్నుదన్నుగా నిలిచారు. ఆ తర్వాత ఇద్దరూ ఒకే సారి కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల సమయంలో పిసిసి అధ్యక్షుడి ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఆయనకు సముచిత స్థానం దక్కుతుందని అందరూ భావించారు. దీని ప్రకారం కేబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా నరేందర్‌రెడ్డిని నియమించారు. హరకర వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, ప్రస్తుతం టిపిసిసి ఉపాధ్యక్షుడిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు కల్పించింది.

# మూసీ అభివృద్ధిపై 70 సంస్థలతో చర్చలు

నగరాలన్నీ నీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయి. నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయి. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ సిటీ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుంది'అని పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న మూసీ రివర్ ప్రాజెక్టుకు అపురూపమైన డిజైన్లు, నమూనాలు రూపొందించాలని కోరారు. ఇతర సిటీలు, రాష్ట్రాలతో తాము పోటీ పడటం లేదని, ప్రపంచంలోనే అత్యుత్తమమైన బెంచ్ మార్క్, నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. దుబాయ్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందంతో కలిసి దుబాయ్ వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించారు. ఆదివారం మధ్యాహ్నం ఒక స్కై స్కాపర్(ఆకాశ హర్మ్యం)పైకి వెళ్లి ఏరియల్ వ్యూ లా కనిపించే వాటర్ ఫ్రంట్ అందాలను తిలకించారు. చుట్టూ నీళ్లు... పక్కనే అకాశాన్ని తాకినట్లుగా కనిపించే అందమైన భవంతులు, నీళ్ల చుట్టూ అందమైన రహదారులతో ఒకదానికొకటి అనుబంధంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు దుబాయ్‌లో పర్యాటకులను అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ వ్యవహారాలు, దాంతో ముడిపడి ఉన్న సామాజిక ఆర్థిక ప్రభావాలను సిఎం అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత సమయం పట్టింది... ఎంత ఖర్చయింది? ఏమేం సవాళ్లు ఎదురయ్యాయి? నిర్వహణకు అనుసరిస్తున విధానాలపై చర్చించారు. హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ నిర్మించేందుకు దేశ విదేశాల్లోని వివిధ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రతినిధి బృందం అధ్యయనం చేస్తోంది. అందులో భాగంగానే సిఎం నేతృత్వంలో రాష్ట్రప్రతినిధి బృందం లండన్‌లో థేమ్స్ రివర్ ఫ్రంట్‌ను, దుబాయ్‌లో వాటర్ ఫ్రంట్‌ను సందర్శించింది.

**దుబాయ్‌లో ఆదివారం వర్కింగ్ డే...** దుబాయ్‌లో ఆదివారం కూడా వర్కింగ్ డేనే. ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అర్ధరాత్రి వరకు ఈ సంప్రదింపులు కొనసాగించనుంది. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు సిఎం హైదరాబాద్‌కు చేరుకుంటారు. సిఎంతో పాటు సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, సిఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్‌రెడ్డి, హెచ్‌ఎండిఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రపాలితో పాటు అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.52, మృగశిర తె.4.57
వ.ఉ.9.43-11.23, దు.మ.12.49-1.34
2) మ.3.04-3.49
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్పల ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మధ్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విరిగిపడ్డ 'మేడిగడ్డ'

నీటిని నిల్వ చేయ దం అంత శ్రేయస్కరం కాదని వైఫల్యాలకు గల కారణాలను అంచనా వేయడానికి నిపుణుల కమిటీని వేయాలని విజిలెన్స్ అధికారులు ప్రభుత్వంకు ప్రాథమికంగా సూచినట్లు తెలిసింది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ లో ఏడవ బ్లాక్‌లోని 19,20,21పియర్స్ పగుళ్ళకు మాత్రమే పరిమితమైందని ఇన్నాళ్ళు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పోరేషన్ అధికారులు నమ్మబలికారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ గత వారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టులను సునిశితంగా క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో లక్ష్మీబ్యారేజిలో జరిగిన తీవ్ర నష్టం బహిర్గతం అయింది. 6,8 బ్లాక్‌లో పియర్స్‌కు చెందిన అవశేషాలు టన్నుల బరువుగలవి కొట్టుకొని పోయాయి. బ్యారేజి దిగువన వంద మీటర్ల దూరం కొట్టుకొచ్చిన 20 టన్నుల బరువ కలిగిన సిమెంట్ దిమ్మను చూసి విజిలెన్స్ డిజి కూడా ఆశ్చర్యం చెందారని తెలిసింది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి కు ఉపయోగించిన మెటిరియల్ తీరు తెన్నులకు సంబంధించిన లాగ్‌బుక్, కాంక్రీట్‌మిక్సింగ్, నిర్వహణకు సంబంధించిన రికార్డులు విజిలెన్స్ అధికారులు అడుగగా అవి కూడా లేవని ఇంజనీరింగ్ అధికారులు చేతులెత్తారు. మేడిగడ్డ సమస్య ఆకస్మికంగా జరగలేదని గత రెండు మూడేళ్ళ నుంచి దెబ్బతింటూ వస్తున్నదని విజిలెన్ అధికారులు నిర్ణయానికి వచ్చారు. వర్షాకాలం ముందు తరువాత తనిఖీ చేయాల్సిన ఆప్రాన్ వద్ద ఉన్న నిర్మాణాలను కూడా నీటిపారుదల ఇంజనీర్లు పట్టించుకోలేదని వెల్లడైనది. బ్యారేజి దిగువన అమర్చిన సిమెంట్ దిమ్మల నిర్వహణ ఏ మాత్రం పర్యవేక్షణ చేయలేదని అవి ప్రవాహంకు తగ్గట్టుగా డిజైన్ చేయలేదు. దాని కారణంగా 20టన్నుల బ్లాక్‌లు కూడా కొట్టుకు పోయాయి. సిసి బ్లాక్‌లు కొట్టుకొనిపోవడం వల్ల ఇసుక కొట్టుకు పోయి రాఫ్ట్‌దిగువన ఖాళీ ఏర్పడం తో ఆరు,ఏడు, ఎనిమిది బ్లాక్‌లో పియర్స్‌కు పగుళ్ళువచ్చాయని నిపుణలతో పరిశీలన చేసి అవసరమైన చర్యలుతీసుకుంటే నష్టం తగ్గించే అవకాశం వుంటుందని నిపుణులు విజిలెన్స్ అధికారులకు వివరించారు. పియర్స్‌పైన ఐదు సంవత్సరాలు కూడా కాకముందే సిమెంట్ లేచిపోవడం గడ్డర్ల వద్ద పగుళ్ళు రావడం నాణ్యతా ప్రమాణాల విషయంలో గత ప్రభుత్వం ఎంత ఉదాసీనంగా వ్యవహారించిందో ఇట్టే అర్థం అవుతుందని విచారణ చేసే అధికారులకు ఇంజనీరింగ్‌నిపుణులు వివరించినట్లు తెలిసింది. బ్యారేజి నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి నిర్మాణ సంస్థకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ ఇంజనీర్లకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలుకూడా విజిలెన్స్ అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారు.



బేగంపేట విమానాశ్రయం నుంచి అయోధ్యకు బయలుదేరివెళుతున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ

# అయోధ్యకు విజయేంద్ర సరస్వతీస్వామి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 21, ప్రభాతవార్త :** కంచి కామకోటి పీఠం 70వ శంకరాచార్య శ్రీ శంకరవిజయేంద్ర సరస్వతిస్వామిజీ ఆదివారం ఉదయం గం 8.15 నిలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో అయోధ్యకు బయలుదేరి వెళ్లారు.అయోధ్య ఆలయ ప్రతిష్ఠకోసం యజ్ఞశాల చివరి పూర్ణాహుతి నిర్వహించేందుకు ఆయన హైదరాబాద్ నుంచి అయోధ్యకు బయలుదేరి వెళ్లారు.

# మకరవిళక్కు పూజలతో శబరిమలై ఆలయం మూసివేత

**తిరువనంతపురం, జనవరి 21:** శబరిమలై అయ్యప్పస్వామి ఆలయంలో మండల మకరు విళక్కు పూజలు ముగిసాయి. దీనితో పడిపూజ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని ఆదివారంనుంచి మూసివేసారు. గత ఏడాది నవంబరు 16న అయ్యప్ప ఆలయాన్ని మండలపూజలకోసం తెరిచి నవంబరు 17 నుంచి భక్తుల దర్శనానికి అనుమతించారు. మండలపూజల అనంతరం మూడురోజులపాటు ఆలయాన్ని మూసివేసి తిరిగి డిసెంబరు 30న మకరు విళక్కుకోసం దర్శనాలు ప్రారంభించారు. సీజన్ పూర్తికావడంతో ఆదివారంనుంచి దేవాలయాన్ని మూసివేసారు. దేశం నలుమూలలనుంచి ఈ ఏడాది 50,06,412 మంది భక్తులు వచ్చారని ట్రావెన్కూరు దేవస్వామ్ బోర్డు వెల్లడించింది. గత ఏడాది



44 లక్షలమంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే ఆలయానికి భారీ ఆదాయం కూడా వచినచందని, మొత్తం 357.47 కోట్లరూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించింది. గత ఏడాది ఇదేసీజన్‌లో స్వామివారికి 347.12కోట్ల ఆదాయం వచ్చింది. స్వామివారి అరవణప్రసాదం వినరకయాలతో 146.99 కోట్లు, అప్పం అమ్మకాలతో 17.77 కోట్ల ఆదాయం వచినచందని ఛైర్మన్ పిఎస్‌ప్రశాంత్ తెలిపారు. ఈ ఏడాదిభక్తులకు సౌకర్యాల కల్పనపరంగాను, రద్దీనియంత్రణపరంగాను దేవస్వామ్ బోర్డు, కేరళ పోలీస్ శాఖలు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాయి.

# పాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

## తెలంగాణ పాడి పరిశ్రమ సమాఖ్యకు రైతు ప్రతినిధుల లేఖ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** పాల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ సహకార సమాఖ్య అధికారులకు రైతు ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అలాగే అసెంబ్లీ న్నికల సందర్భంగా చేసిన ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు లీటరుకు 5 రూపాయల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు సమాఖ్య అధికారులకు రైతు ప్రతినిధులు లేఖ రాశారు.
గత రెండు, మూడు దశలుగా విజయ డెయిరీ నుండి పాలు సరఫరా చేసినందుకు గాను చెల్లించాల్సిన మొత్తం పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. దీంతో ప్రత్యమ్నాయంగా ప్రైవేటు డెయిరీలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఫలితంగా పాల సేకరణ తగ్గుముఖం పట్టిందన్నారు. అలాగే పశు గ్రాసం వంటి ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్ల పాడి పశువుల రైతులపై ఆర్థిక భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని లీటరుకు 5 రూపాయలను ప్రోత్సాహకం కింద ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా పాడి పశువులకు బీమా సౌకర్యం, బ్యాంకుల నుండి రుణాలు ఇప్పిండం తదితర వాటిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత



స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

**శంషాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం పెద్దఎత్తున్న మాదకద్రవ్యాన్ని పట్టుకున్నారు.దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ డ్రగ్స్‌ను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఉదయం జాంబియా నుండి హైదరాబాద్ వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద పెద్ద ఎత్తున మత్తు పదార్థాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.నిందితురాలు సౌత్ ఆఫ్రికా చెందిన యువతిగా గుర్తించారు.మహిళ తన వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌తో పాటు,సూట్ కేసు,డ్యాకుమెంట్ ఫోల్డర్‌లో డ్రగ్స్‌ను దాచిపెట్టి తీసుకువచ్చింది.మహిళ వద్ద నుండి 5.93 కేజీల హెరాయిన్ స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రపంచంలోనే 5వ ఆర్థిక శక్తిగా భారత్

## ● ఎటిఐ నూతన భవనం ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా భారతదేశం నిలించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నల్లకుంట శివం రోడ్డులో ఉన్న అడ్వాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఎటిఐ)లో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో నిర్మించిన నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(ఎన్ఎస్‌టిఐ) నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవప్ మెంట్ సెంటర్లను 16కు పెంచి స్వశక్తితో ఎదిగేలా కృషి చేశామన్నారు.
ఇక్కడ ప్రారంభమైన ఇనిస్టిట్యూట్‌లో మహిళలకు షార్ట్‌టర్మ్ కోచింగ్‌లు నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోది మహిళల అభున్నతి, సంక్షేమం, సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. దేశంలో స్వచ్ఛభారత్,బేటి బచావో బేటి బడావో పథకాన్ని తీసుకోచ్చారని చెప్పారు. నేడు డిఫెన్స్ రంగంలో ఐటి రంగంలో సెక్యూరిటీ విభాగాల్లో మహిళలు ముందు వరుసల్లో ఉన్నారని పేర్కొ న్నారు. మారుమూల గ్రామాల్లో పేద మహిళల కోసం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.
హర్ ఘర్ జల్ పథకంతో 12 కోట్ల ఇండ్లకు నల్లా కనెక్షన్లు అందాయని పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 12 వారాల నుంచి 26 వారాలకు పెంచడం జరిగిందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో మహిళలకు వర్తించే హక్కులు పొందారని చెప్పారు.
మహిళలకు పూచికత్తు లేని రుణాలు, సైనిక్ స్కూల్లు, మిలిటరీ అకాడమిలో అవకాశం ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి ముస్లిం మహిళల గౌరవాన్ని పెంచి వారి హక్కులను కల్పించింది నరేంద్రమోది ప్రభుత్వమే అన్నారు.



నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# రుణమాఫీ లాంఛనమే.. త్వరలో ప్రకటన

## నిధుల సమీకరణ దిశగా ఆర్థిక శాఖ బిజీ

## బ్యాంకర్ల నుంచి అందిన జాబితా

## మార్గదర్శకాల ఖరారులో సర్కార్

## రూ. 40వేల కోట్ల సర్దుబాటుకు శ్రీకారం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** త్వరలో రైతురుణమాఫీకి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా బ్యాంకులనుంచి జాబితాలను సేకరిసునతన్నది. అధికారంలోకి వస్తే రూ. 2లక్షల రైతురుణాలను మాఫీ చేస్తామని ప్రకటించినట్లుగానే కసరత్తును ప్రభుత్వం మొదలుపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. కాంగ్రెస్ పార్టఈ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి చర్యలు తీసుకుంటుండగా, ఆర్థిక శాఖ నిధుల సమన్వయంపై లోతుగా అధ్యయనం ప్రారంభించింది. రైతు రుణాలకు చెందిన అసలు, వడ్డీ కలిపి రూ. 2 లక్షల వరకు మాఫీ చేయాలని, ఇందుకు 39లక్షల మంది రైతులు అర్హులుగా ఉన్నాఆరని గుర్తించారు. వీరి రుణమాఫీకి రూ. 40వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ భావిస్తున్నది. ప్రభుత్వం ప్రకటించిన మరుక్షణం నిధుల విడుదలకు వీలుగా ప్రత్యామ్నాయాలను సిదనదం చేసుకుంటున్నది. బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలనుంచి రుణగ్రహీతల జాబితాను ప్రభుత్వం సేకరించింది. గతంలో రుణాలు తీసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసునతందని వేచిచూసిన రైతులు వేలాదిమంది రెన్యూవల్ చేసుకోకపోవడంతో డీఫాల్టర్లుగా మారారు. వీరు కూడా ఇప్పుడు రుణమాఫీ ప్రకటనపై ఆశక్తితో ఎదురు చూస్తున్నారు.
ఈ దఫా రుణమాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. రూ. 40వేల కోట్లను కొంతమేర తగ్గించుకునేందుకు కుటుంబ యూనిట్‌గా తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని అధికారులు చెబుతున్నాఆరు. ప్రభుత్వానికి ఈ మేరకు నివేదిక అందజేసినట్లు తెలిసింది. అయితే ఇప్పటికీ మార్గదర్శకాలు ఖరారు కాని నేపథ్యంలో ఆర్థిక శాఖ ఎటువంటి అబ్దిదారుల వివరాలను వెల్లడించడంలేదు. అధికారికంగా ప్రభుత్వం ఫైనల్ చేసి ఇచ్చుఇన జాబితా మేరకు నిధులను విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది.
తాజాగా రానున్న బడ్జెట్‌లోపే రుణమాఫీ ప్రకటన చేసి జాబితాలను వెల్లడించాలని ప్రభుత్వం భావిస్తున్నది. బ్యాంకర్లతో సంప్రదించి ప్రభుత్వమే రుణం తీసుకొని రైతుల రుణాలను తన పేరుపై బదలాయించుకోవాలని యోచిస్తోంది. బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని చూపి లాంగ్‌టర్మ్ రుణాలుగా చూపే వెసులుబాటుపై ఆరా తీస్తోంది. మార్గదర్శకాల రూపకల్పనలో జాప్యర, బ్యాంకర్ల సమ్మతిలేని పక్షంలో బడ్జెట్‌లో రుణమాఫీ పద్దును ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. ఈ మేరకు అన్ని మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మరోవైపు రుణమాఫీకి కటాఫ్ తేదీపై కూడా భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తేదీని లేకపోతే హామీనిచ్చిన తేదీని కటాఫ్ తేదీగా తీసుకోవాలా అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ఏదేమైనా వీలైనంత త్వరగా రైతు రుణమాఫీ అంశాన్ని ముగించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏకకాలంలో రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేయాలని ప్రభుతన యోచనగా ఉంది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఇప్పటినుంచే నిధుల సమీకరణపై ఫోకస్ పెట్టింది.
పెండింగ్‌లో ఉన్న 4.78లక్షల బిల్లుల చెల్లింపు కూడా కష్టసాధ్యంగా మారింది. ఇందుకు రూ. 40,154కోట్లు అవసరం కానున్నాయి. వీటిని ఇప్పటికిప్పుడు చెల్లించొద్దని ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో కొంత సమయం చిక్కనుంది. అప్పుల పరిమితి కూడా ప్రస్తుత ఆర్థిక ఏడాది ముగియడంతో కొత్త అప్పులకు వీలు లేకుండా పోయింది. అదేవిధంగా భూముల విక్రయాలు, ఓఆర్ఆర్ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 26వేలకోట్లు గత ప్రభుత్వమే ఖర్చు చేసింది. మద్యం లైసెన్సుల జారీతో రూ. 4వేల కోట్లు ఇప్పటికే వ్యయం చేశారు. దీంతో ఈ ఆర్థిక ఏడాది ఆదాయంపై ఆందోళన వ్యక్తమవుతోంది.
అంతేకాకుండా కొత్త పథకాలు, రైతు బంధు చెల్లింపుల వంటివి ఆలస్యమవుతున్నాయి. దీంతో రుణమాఫీ నిధుల సమీకరణకు ఆర్థిక శాఖ ప్రాధాన్యతనిచ్చి ముందుకు సాగుతోంది. నిధుల సాధనకు వీలున్న అన్ని మార్గాలను పరిశీలిస్తోంది.

# ఉడాన్‌తో సామన్యుడికి సైతం విమానం ఎక్కే ఛాన్స్

## ● హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 21, ప్రభాతవార్త :** ఉడాన్ కార్యక్రమం ద్వారా అతి సామాన్యుడు కూడా విమానం ఎక్కే పరిస్థితులను కేంద్రం కల్పిస్తుందని హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.పౌరవిమానయాన శాఖ ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రయంలో ఈ నెల 18న ప్రారంభమైన వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ ప్రదర్శనను ఆదివారం సాయంత్రం బండారు దత్తాత్రేయ సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకిన్ ఇండియా,ఆత్మనిర్భర్ భారత్ తదితర కార్యక్రమాల ద్వారా దేశీయ ఉత్పత్తి రంగానికి తగిన ప్రోత్సాహం లభిస్తుందన్నారు.ఇందుకు అనుగుణంగానే విమనాయాన రంగం అభివృద్ధి చెందుతుందన్నారు.దేశంలోని అన్ని మారుమూల గ్రామాలు కూడా వాయు మార్గం ద్వారా అనుసంధానమవు తాయ న్నారు. అన్ని రంగాలతోపాటు విమానయాన రంగంలో కూడా జరిగే ఉత్పత్తులు విదే శాలకు ఎగుమతి అవుతుండటం దేశం సాధిస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. దేశం లోనే మరిన్ని విమానాలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పౌర విమాన యాన రంగంలో సాధిసఉన్న అభివృద్ధికి వింగ్స్ ఇండియా 2024 షో అద్దం పడుతుందని అభినందించారు.ఈ సందర్భంగా ఈ ప్రదర్శనలో ఉన్న పలు విమానాలను దత్తాత్రేయ ఎక్కి పరిశీలించారు. ఏవియేషన్ విడిభాగాల ప్రదర్శనను ఆసక్తిగా చూసారు.భారత వాయుసేన ఆధ్వర్యంలో హెలికాప్టర్ విన్యాసాలు చేస్తున్న సారంగ్ బృందంతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.



సారంగ్ బృందంతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

# ఈసారి నైరుతి రుతుపవనాలు సాధారణమే

## ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ఈ సారి నైరుతి రుతుపవనాలు సాధారణంగానే ఉంటాయని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనావేసింది. ప్రస్తుత ఏడాదికి సంబంధించి ప్రాథమిక రుతుపవన సూచన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది.
స్కైమెట్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ వర్షపాతం పరిధి ఎల్‌పిఎలో 96 నుండి 104 శాతం మేర 868.6 మిల్లీమీటర్ల వరకూ ఉండవచ్చని తెలిపింది. పసిఫిక్ మహాసముద్రం యొక్క శీతలీకరణ ద్వారా ప్రేరేపించబడిన ఎల్‌నినోకు మద్దతు ఇచ్చే రుతుపవనాలు, సీజన్ చివరి భాగంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

# వేసవిలో 243 గిగావాట్ల విద్యుత్ డిమాండ్

## వచ్చే ఐదేళ్లలో విద్యుత్ సామర్థ్యం 900 గిగావాట్లకు పెంపు

## ప్రస్తుత యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం 427 గిగావాట్లు

## విద్యుత్ రంగాన్ని సంస్కరించే దిశగా అడుగులు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం ఏటా గణనీయంగా పెరుగుతోంది. ఇందులో భాగంగా ఈ వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా 243 గిగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. ఈ వినియోగం క్రమేపీ పెరుగుతూ వచ్చే ఐదేళ్లకు 366 గిగావాట్ల మేరకు గరిష్ట విద్యుత్ డిమాండ్ చేరుకోనుంది. విద్యుత్ డిమాండ్, సామర్థ్యంలో ఈ గణనీయమైన పెరుగుదల దేశం యొక్క వేగవంతమైన ఆర్థిక వృద్ధి, అభివృద్ధి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి కీలకమైనదిగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఏటా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు గాను దేశంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త యూనిట్లను ఏర్పాటు చేసే దిశగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రణాళిను రూపొందించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 427 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన కేంద్రాలు ఉండగా, దాన్ని 2030 నాటికి 900 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తోంది. వీటితో పాటు, 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించే దిశగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే గత నెలాఖరు నాటికి 187.5 గిగావాట్ల మేర నాన్ ఫాసిల్ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి సాధించింది. ఇదే సమయంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీ వంటి ఇటెన్సివ్ పరిశ్రమలకు ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో కొత్తగా నిబంధనలు అమల్లోకి తెస్తోంది. మరోపక్క విద్యుత్ మెరుగుదలను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలను తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీంతో 2014లో 27 శాతం ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు 2023 నాటికి 15.41 శాతానికి గణనీయంగా తగ్గుదల నమోదైంది. ఇక కేంద్రం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం అంతరాష్ట్ర పంపిణీ విధానంలో 25 మెగావాట్ల కంటే తక్కువ లోడ్ లేని వినియోగదారులు, ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లు (ఇఎస్ఎస్), ఇంట్రా స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌లో ఇప్పుడు 10 మెగావాట్లను స్థాపించే అవకాశం కల్పించింది. లైసెన్స్ అవసరం లేకుండా ట్రాన్స్మిషన్ లైన్లకు అనుసంధానం చేసే వీలును కలిస్తూ నిర్ణయించింది. అలాగే ఓపెన్ యాక్సెస్ చార్జీల హేతుబద్ధీకరణ ఈ కొత్త నిబంధనల్లో ఒకటిగా ఉంది. కొన్ని రాష్ట్రాలు విధించిన అధిక చార్జీలు గతంలో వినియోగదారులచే ఓపెన్ యాక్సెస్‌ను సమర్థవంతంగా ఉపయోగించడాన్ని అడ్డుకున్నాయి. అయితే ప్రస్తుత సవరించిన నియమాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఈ చార్జీలను మరింత సహేతుకైనఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు, పంపిణీ సంస్థలకు నష్టాలను మరింత తగ్గించి, వాటి సాధ్యతను పెంచుతాయని విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యాదర్శి ఒకరు వెల్లడించారు.

# అఫ్ఘాన్ కొండల్లో కుప్పకూలిన మొరాకో విమానం



**కాబూల్, జనవరి 21:** మాస్కోవైపునకు వెళుతున్న చిన్న విమానం ఒకటి ఆఫ్ఘనిస్తాన్ పర్వతశ్రేణుల్లో కుప్పకూలింది. దేశంలోని తోప్‌ఖానా పర్వతప్రాంతంలో కూలినట్లు ఆఫ్ఘన్ వార్తాసంస్థ టోలో వెల్లడించింది. బదాక్షన ప్రానవిన్సుల్లో ఆదివారంఉదయం ఈఘటన చోటుచేసుకుంది. ఈ విమానంరష్యాలోని మాస్కోకు వెళుతున్నట్లు సమాచారం. బదాక్షన్‌ప్రావిన్స్‌లోని కురాన్,ముంజన్, జిబాక్ జిల్లాలతోపాటు తోప్‌ఖానా పర్వతాల సమీపంలో భారతీయ ప్రయాణీతకుల విమానంకూలిపోయిందని బదాక్షన్ సమాచార సంస్కృతిక విబాగం అధిపతి జబీహుల్లా అమిరి తెలిపారు. ఘటనపై స్పందించిన భారత డిజిసిఎ భారతీయ విమానం ఏదీ కూలిపోలేదని ధృవీకరించింది. మొరాకో రిజిస్టర్ అయిన ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోయిందని, భారతీయ విమానంకాదని వెల్లడించింది. చిన్న విమానమని, విమానంలో ఎంతమంది ఉన్నారు ప్రాణనష్టంగురించి వివరాలుర ఆలేదన్నారు. ఈ విమానంలో పది మందిలోపు ప్రయాణీకులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉంటుందని డిజిసిఎ స్పష్టంచేసింది. కాగాప్రమాదానికి గురయిన విమానం మొరాకో దేశం రిజిస్ట్రేషన్‌తో ఉందని, డిఎఫ్10 ఎయిర్‌క్రాఫ్ట్ అని ధృవీకరించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం

## జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు వరుస భేటీ

## సౌదీ అరేబియా ప్రభుత్వం వర్గాలతోనూ చర్చలు

**హైదరాబాద్,జనవరి 21,ప్రభాతవార్త:** పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రమని బహుళజాతి కంపెనీలు ముందుకు రావాలని రాష్ట్ర ఐటి పరిశ్రమలశాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడుల సాధనలో భాగంగా సౌదీఅరెబియాలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం పర్యటించారు. జెడ్డాలో ఆయన పలు సంస్థలతో రాత్రి వరకు సమావేశమయ్యారు. సౌదీ యువరాజు ప్రత్యేక కార్యాలయపు జనరల్ డైరెక్టర్ మహ్మద్ బిన్ అబ్దుల్లా అల్ రాయేస్‌తో సమావేశమైన శ్రీధర్ బాబు తెలంగాణ పరిశ్రమల విధానం ఐటి పరిశ్రమలకు ఇచ్చే సదుపాయాలను వివరించారు. సౌది కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని ఆయన కోరారు. అకోరాసంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు కలిసి పెట్టుబడులను కోరారు. ఆ సంస్థ పరిశ్రమలకు మంచి మార్కెట్ కూడా వుంటుందని ఆయన వివరించారు. అకోరా సంస్థ రసాయనాలు,ఇంధన రంగంకు దిగ్గజకంపెనీ అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఆల్‌షరీఫ్‌నవాబు బిన్‌ఫైజ్ బిన్ అబ్దుల్ హకీమ్ హోల్డింగ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షరీఫ్ నవాబ్ బిన్ ఫైజ్ బిన్ అబ్దుల్ సులేమాన్‌కే తో సమావేశమైనారు. విద్యుత్ హాస్పెటాలిటి రియల్ ఎస్టేట్ టెన్నాలోజజి ఆవిష్కరణలో అగ్రగామిగా వున్న అల్‌ఫరీఫ్ నవాబ్‌హోల్డింగ్ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో జెడ్డ చాంబర్‌తో ఆహార ఉత్పత్తుల దిగ్గజ సంస్థ సవోలా గ్రూప్ సిఇవో వలీద్ ఫతానాతో సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సిఈవో, మోర్డుసభ్యులతో పెట్రోమిన్ కారొరేషన్ ప్రతినిధులతో బట్టర్జి హోల్డింగ్ కంపెనీ ఛైర్మన్ మాజెన్ బెటర్జితో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమైనారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితుల గురించి మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు తెలిపరు.విద్యుత్ పుష్కలంగా ఉందని పుష్కలమైన నీటిలభ్యత, మానవ వనరులు కూడా వున్నాయనితెలిపారు. మౌళిక వసతులు పెరగడంతో రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో కూడా రవాణాసౌకర్యాలువేగంగావెళ్ళడానికి మౌళిక వసతులు ఉన్నాయని వివరించారు.అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపుతున్నాయని ఆయన తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు వెంట ఐటిప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ విష్ణువర్థన్‌రెడ్డిలు వున్నారు.

# ధర్మారం బేస్ క్యాంపుపై దాడి చేసింది మేమే

## ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత

**చర్ల, ప్రభాతవార్త :** జనవరి 16న ధర్మారంలో పీఎల్‌జీఏ బేస్ క్యాంపుపై దాడి చేసిన ఘటనలో విరోచితంగా పోరాడి ముగ్గురు కామ్రేడ్‌లు అమరులయ్యారని, ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం నిర్భంద కాండకు ఆపరేషన్ (క్రధార్) అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతోనే ధర్మారం పోలీసు క్యాంపుపై దాడి చేశామని, ఈ దాడికి పూర్తి బాధ్యత కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, రాష్ట్ర హోం మంత్రి విజయ్‌శర్మలే బాధ్యత వహించాలని మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో తెలిపారు. సుమారు ఆరు గంటల పాటు సాగిన ఈ వీరోచిత పోరాటంలో అమూల్యమైన ముగ్గురు కామ్రేడ్‌లు అమరులయ్యారని, వీరిలో కరిగుండంకు చెందిన కటకం దేవాల్ (కంపెనీ కమాండర్), సుక్మా జిల్లా చింతగుప్ప గ్రామానికి చెందిన కామ్రేడ్ మూసిక విక్రం (చందా), యర్రం గ్రామానికి చెందిన మడకం దేవాల్ వీరి ముగ్గురు పీఎల్‌జీఏలో వివిధ హోదాల్లో పనిచేశారని అన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది పోలీసులు చనిపోయి, గాయపడ్డారని, వీరు పేద, మధ్యతరగతి వర్గాల నుండి వచ్చిన వారేనని, చదువుకుని ఉద్యోగాలు లేక సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ,సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్ వంటి ప్రజా వ్యతిరేక పోలీసు విభాగాల్లో చేరి ఇటువంటి ఘటనల్లో దోపిడి వర్గాల కోసం తమ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు వారి కుటుంబాలకు మా సానుభూతిని తెలియ జేస్తున్నామని, ఈ సందర్భంగా తెలియ జేసేదేంటంటే చదువుకున్న యువత ఇటువంటి ప్రజా వ్యతిరేక పోలీసు దళాల్లో చేరవద్దని, వేరే ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోరా డాలని కోరారు. ఇంత జరిగినా ఈ ఘటనపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకుండా తేలు కుట్టిన దొంగలా ఉండిపోయిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దేశంలోని వనరులను, సంపదను ప్రభుత్వరంగ సంస్థలను వేగంగా కార్పొరేట్‌లకు అప్పగిస్తూ ఇది అభివృద్ధి అని, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందన్నారు. ధర్మారం క్యాంపు మీద జరిగిన దాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగిందని అభివర్ణిస్తూ రైతులు, వ్యాపారులు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనార్టీలు, విద్యార్థులు, యువకులు, మేధావులు, అందరూ కలిసి కట్టుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఫాసిస్టు దుర్మార్గ మారణకాండకు వ్యతిరేకంగా కలిసి పోరాడదాం, బీజేపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని, దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.



మావోయిస్టులు విడుదల చేసిన లేఖ

వార్త

ఇతరుల సంపాదనను అక్రమంగా ఆశించేవారు నికృష్టులు. తన సంపాదనను అనుభవించేవారు శ్రేష్టులు.

-సోక్రటీస్

# రగులుతున్న సరిహద్దు మంటలు!

ప్రపంచంలో ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా నిర్మూలిస్తామని చెపుతున్న దేశాలకు సరిహద్దు చొరబాట్లు,మిలిటెంట్ దాడులు నిరంతరం తప్పని పరిస్థితులు అలుముకుంటున్నాయి. ఒకప్పుడు తమ దేశంలో అసలు ఉగ్రస్థావరాలే లేవని, ఉగ్రవాదులు అంటూ ఎవరూలేరని భీరాలు పోయిన దేశంఇప్పుడు విచిత్రంగా పొరుగుననే ఉన్న మరో అగ్రరాజ్యం నుంచి భీకర దాడులు ఎదుర్కొంటున్నది. దాయాది పాకిస్థాన్‌కు అటు ఇరాన్‌నుంచి వస్తున్న దాడులు ఇప్పుడు కంటిమీద కునుకులేకుండాచేస్తున్నాయి. తమ దేశానికి వ్యతిరేకంగా ఏర్పడిన వేర్పాటువాద, తిరుగుబాటు గ్రూప్ జైష్ అల్ అదిల్ పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్ కేంద్రంగా తమపై దాడులు చేస్తున్నదని పక్కనేఉన్న ఇరాన్ ఆరోపిస్తోంది. అక్కడితో ఆగకుండా ఆ మిలిటెంట్ గ్రూపునే లక్ష్యంగా చేసుకుని తాము దాడులుచేయక తప్పదని కూడా ఇరాన్ హెచ్చరించింది. ఈహఠాత్పరిణామానికి ఒకింత విస్తుపోయిన పాకిస్థాన్ తేరుకుని మళ్లీ ప్రతీకారదాడులకు పాల్పడింది. ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా పాక్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఉగ్ర గూపులనే టార్గెట్ చేసుకుని దాడులుచేసామంటూ జరిపిన దాడుల్లో సుమారు తొమ్మిదిమంది హతులయ్యారు. ఉగ్రవాదాన్ని అరికట్టే నెపంతో ఈ దేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నాయి. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాయి. ఇక్కడితో ఈ పరిస్థితి ఆగుతుందా అంతే స్పష్టంగా చెప్పలేని పరిస్థితులున్నాయి. పరస్పర దాడులతో ఈ మంటలు చల్లారడంలేదు.పాకిస్థాన్, ఇరాన్‌లమధ్య సుమారు వెయ్యికిలోమీటర్లమేర సరిహద్దు ఉంది. ఇక పాక్‌ప్రావిన్స్‌ల్లో అతి పెద్దదైన బెలూచిస్తాన్‌ప్రావిన్స్ రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైంది.భారత్ పాక్ విభజనసమయంలో తమను బలవంతంగా పాక్‌లో విలీనంచేసారని,ఎప్పటికైనా తాము భారత్‌తోనే కలిసుంటామని తిరుగుబాటు, ఉద్యమాలు చేస్తూనేఉంది. అయితే వారి స్వేచ్ఛాఉద్యమంపై పాకిస్థాన్ మిలిటరీ అణిచివేత కొనసాగిస్తోంది. ప్రభుత్వాలు మారినా ఈ అణిచివేత ఎక్కడా తగ్గడంలేదు.ఓపక్క తమదికాని జమ్ముకాశ్మీర్‌పై అంతర్జాతీయవేదికలపైకూడా జోక్యం చేసుకుంటున్న పాకిస్థాన్‌కు ఇప్పుడు ఇరాన్ దాడులతో బుద్ధిమారింది. బుద్ధిమాంద్యం తగ్గిందనే భావించాలి. తాను తీసుకున్న గోతిలో తానే పడినట్లయింది. ఉగ్రవాద గ్రూపులు పాకిస్థాన్ స్థావరంగా చేసుకుని ఉన్నాయన్న అంశం మరోసారి రూఢీఅయింది. అమెరికాకు వ్యతిరేకంగా నిలిచే ఏ దేశానికైనా పెద్దన్నగా నిలుస్తామనిముందుకువచ్చే చైనా రెండుదేశాలమధ్య తాజాగా జోక్యంచేసుకుంది. మధ్యవర్తిత్వం చేస్తామని ఉద్రిక్తతలను సడలిస్తామంటూ ముందుకువచ్చింది. అగ్రరాజ్యాలు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటివి ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని చెపుతూ వచ్చాయి. చైనా మరో అడుగు ముందుకేసి మధ్యవర్తిత్వం పాటపాడుతోంది. ఇప్పుడుఈ ఇరుదేశాల్లో ఉన్న ఉద్రిక్తతలు మధ్యప్రాచ్య దేశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పవచ్చు.ఇదిలాఉంటే రెండుదేశాలమధ్య కూడా శాంతియుత వాతావరణం ఇప్పట్లో నెలకొనే పరిస్థితులు కూడా కనిపించడంలేదు. పాక్ దాడులకుప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ ఛాందసవాదులు అక్కడి సర్కారుపై ఒత్తిడిని మరింతపెంచే అవకాశం ఉంది. ఈ సమయంలో బెలూచిస్తాన్ ప్రాంతంలోని మిలిటెంట్‌గ్రూపులుమరోసారి కీలకంగా మారతాయి.రెండుదేశాలకు కూడా తిరుగుబాటు సంస్థ ఉగ్రసంస్థగా భావిస్తున్న జైష్ అల్ అదిల్ నుంచి తీవ్రస్థాయి ముప్పు ఎదురవుతుందనే పేర్కొంటున్నాయి. అందుకే ఇదే అవకాశంగా తీసుకుని రెండుదేశాలు పరస్పరదాడులకు పూనుకుంటున్నాయి. ఇవి ఆయాదేశాల భద్రతకు సవాల్‌గా మారుతున్నాయని మాత్రం గ్రహించడంలేదు. మరోపక్క ఇరాన్‌పై హమాస్,హిజ్బుల్లా,హౌతీ తిరుగుబాటుదారుల నుంచి కూడా ఒత్తిడిపెరిగిందని, అందుకే జైష్‌అల్‌అదిల్‌ను నిర్మూలించే లక్ష్యంతో వాటి స్థావరాలు పొరుగుదేశంలో ఎక్కడఉన్నా తిరుగుబాటుకు ఉపక్రమిస్తున్నట్లు అంతర్జాతీయ పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో వాస్తవం కూడా లేకపోలేదు.ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్ కేంద్రంగా ఉన్నఈసంస్థ సునీముస్లింల హక్కులపరిరక్షణకు కృషిచేస్తోంది. పాక్‌కు సరిహద్దుగా ఉన్న ఇరాన్‌లోని సిస్తాన్ బెలూచిస్తాన్, పాకిస్థాన్‌లోని బెలూచిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌లోని నిమ్రుజ్, హెల్మండ్‌ప్రాంతాల్లోనే ఎక్కువ మిలిటెంట్ కార్యకలాపాలుంటున్నాయన్నది నిర్వివాదాంశం. తాజాగా పాక్ జరిపినదాడులు ఇరాన్‌లోని బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, బెలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ స్థావరాలపైనేనని చెప్పుకుంటుంటే,ఇరాన్ మాత్రం పాక్ స్థావరంగా ఉన్న జైష్‌అల్ అదిల్‌సంస్థ టార్గెట్‌గా దాడులు చేసినట్లు సమర్థించుకుంది.ఈసంస్థ ఆధ్వర్యంలోనే2005లో ఇరాన్ మాజీఅధ్యక్షుడు మహ్మద్ అహ్మదీ నెజాద్‌పై దాడులు జరిగాయని ఇరాన్‌వాదిస్తోంది. 2009లో జైష్ అల్ అదిల్ అధినేత అబ్దుల్‌మాలిక్‌రెగిని అరెస్టు చేసింది. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుమరింతగా పెరిగాయని ప్రస్తుతం జరిగిన దాడులకు కేంద్ర బిందువు రెగిని అరెస్టుచేయడమేనని తేలిపోయింది. ఈదాడులను బట్టిచూస్తుంటే పాకిస్థాన్ ఇప్పుడు ఉగ్రస్థావరాలకుకేంద్రంగా మారిపోయిందని స్పష్టంగాతెలుస్తోంది. జైషేమహ్మద్, లష్కరేతాయిబావంటి సంస్థలతోపాటు ఇతరకీలకసంస్థలు కూడా పనిచేస్తున్నాయి.ఇరాన్ వంటిదేశం నుంచే దాడులను ఎదుర్కొంటున్నదంటే బెలూచిస్తాన్ కేంద్రంగా ఇంకెన్ని స్థావరాలున్నాయోనన్న ఆందోళన కూడా ఇతర దేశాల నుంచి వ్యక్తమవుతోంది.ఈక్రమంలోనే ఈ రెండుదేశాలను శాంతిపచేయకపోతే భవిష్యత్తులో ఈమంటలు మరింతగా రగులుకుంటూనే ఉంటాయి.ఈప్రభావం చమురువాణిజ్యంపై అత్యధికంగా చూపిస్తుందని నిష్కర్షగా చెప్పుకోవచ్చు.

గతంలోని వైఫల్యాలు భవిష్యత్తులో విజయాలకు మార్గం సుగమం చేస్తాయి.



లోవెల్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



వివేకానంద

# ప్రజావాక్కు



## త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్కసారక్క మహాజాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది.మరో రెండునెలల్లో ఈజాతరప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాలకోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు. రహదారులనిర్మాణం,విద్యుత్‌సౌకర్యాలు, మంచినీటి వసతులు,ఇంకా చాలాపనులుపూర్తి కావాల్సి ఉంది. కావునాఅధికారులు వీలైనంత త్వరగా అన్నిపనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామజిల్లా

## వృద్ధాశ్రమాలను నెలకొల్పాలి

ప్రభుత్వం ప్రతిజిల్లాలో వృద్ధాశ్రమాలనునెలకొల్పాలి. వృద్ధాప్యం రెండవ బాల్యం అంటారు. వారికి సేవ చేయడానికి 24 గంటలూ అటెండర్లు ఉండాలి. నామమాత్రపు ఫీజు కొన్ని, మరీ పేదవారికి అసలు ఫీజు లేకుండా చూడాలి. బాగా పెన్షన్ వచ్చేవారిపై ప్రైవేట్ వ్యక్తులు కన్నేశారు. చాలా వృద్ధాశ్రమాలు కార్పొరేట్‌స్థాయిలో నడుస్తున్నాయి. వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఇదో వ్యాపారం అయింది. చాలా ప్రైవేట్ వృద్ధాశ్రమాలు వెలుస్తున్నాయి. వీటి మీద ప్రభుత్వ నిఘా లేదు.అందిన కాడికి దోచేస్తున్నారు. కొందరు పిల్లలు విదేశాల్లో బాగా గడిస్తున్నారు. వారు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపిస్తున్నారు.

-కె.శశికళ, విశాఖపట్నం

## పోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉన్న శాంతినగర్ పోస్టాఫీస్‌ను పూర్తిస్థాయిలో కంప్యూటీకరణచేయాలి. కంప్యూటీకరణ లేని కారణంగా కొన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. శాంతినగర్ మున్సిపాలిటీగా మారి మంచివ్యాపార కేంద్రంగా విరాజిల్లుతుంది. ఇక్కడ చాలా విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. ఈపోస్టాఫీస్‌ను కంప్యూటీకరణ చేయడం వల్ల మరిన్ని పోస్టల్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

-అరుణసాగర్, హైదరాబాద్

## ఆధార్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల నేపథ్యంలో ఆధార్ కార్డుల్లో వివరాల మార్పుకై ప్రజలు ఆధార్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కష్టంచేస్తే కానీ కడుపు నిండని పేద ప్రజలు ప్రతిరోజూ ఆధార్‌కేంద్రం దగ్గరపనులు పోగొట్టుకుని రోజుల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుంది. సరిపడా కేంద్రాలు లేకపోవడం ఒక్కొక్క చోట రోజుకు 100 టోకెన్లు మాత్రమే ఇస్తుండడంతో తెల్లవారు జామునుంచి ప్రజలు బారులు తీరుతున్నారు. దీంతో 20వేల జనాభా ఉన్న మునిసిపాలిటీతోపాటు చుట్టుపక్కల అన్ని గ్రామాలకు రెండుఆధార్ కేంద్రాలు ఉండడం చాలా ఆశ్చర్యకరం కలిగిస్తుంది.ఒక్కొక్క రోజు సర్వర్‌పనిచేయకపోవడంవల్ల ప్రజలకు చాలాఇబ్బందిగా ఉంది.

-బలుపాల సుధాకర్, వనపర్తి జిల్లా

## పెరుగుతున్న దొంగతనాలు

ఈమధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతూ చేతివాటం ప్రదర్శిస్తూ హల్‌చల్ చేస్తున్నారు.సిసి కెమెరాలు వంటి టెక్నాలజీ మెండుగా గల అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినాపోలీసువారు దొంగతనాలకు ఆస్కారం ఉన్నప్రాంతాల్లో రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేసి, నిత్యం పికెటింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యంగా నగరాల్లో రోజురోజుకుదొంగతనాలు శృతిమించిపోతున్నాయి. అదే విధంగా ప్రజలు ఎవరైనా ఇంటికి తాళం వేసి ఏదైనా పనిమీద పక్క ఊర్లకో, వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు తమకు చెబితే ఆ ఇళ్లపై నిఘా పెడతామని పోలీసు డిపార్ట్‌మెంట్ వారు ఒకవైపు హెచ్చరిస్తున్నప్పటికీ వారిమాటలు పెడచెవిన పెట్టడంతోప్రజలు అందుకు భారీమూల్యం చెల్లించాల్సి వస్తున్నది.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## ప్రజల కోసం పనిచేయాలి

ఏ పార్టీ అయినా ప్రజలకోసం పనిచేయాలి.కులాలవారీగా మనుషులను విడగొట్టి వారి ఓటుబ్యాంకులను పదిలంగా కాపాడుకోవడం కోసం కాదు. ఈ లోకంలో కులాలు, మతాలు మానవ కల్పితాలు. మత మార్పిడులు అంగీకరిస్తున్న రాజ్యాంగం కుల మార్పిడులు కూడా అంగీకరించాలి. ఈ లోకంలో రెండే కులాలు ఉన్నాయి.ఒకటి ఉన్నవాడు, రెండు లేనివాడు. ఉన్నవాడికి అవసరం లేనివి లేనివాడికి అవసరమవుతాయి.ఆహారం, విద్య,వైద్యం, వృద్ధాప్యంలో ఆసరా వగైరా లేనివాళ్లకి ఇవ్వాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రత్యేక బడ్జెట్లే రైతు ఆత్మహత్యలకు పరిష్కారం

**రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం,విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



పులిరాజు

గత మూడు రోజులుగా స్విట్జర్లాండ్ పర్యటనలో భాగంగా దావోసులో జరిగిన ప్రపంచ వార్షిక ఆర్థిక సదస్సు వేదికగా (వరల్డ్ ఎకనామిక్ ఫోరం డబ్ల్యుఈఎఫ్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సదస్సులో మాట్లాడుతూ నేను రైతు బిడ్డను. వ్యవసాయం మా సంస్కృతి, కష్టపడి, చెమటోడ్చి పనిచేసే మానవ వనరులు మాకున్న పెద్ద ఆస్తి. సమాజానికి ఆహార ఉత్పత్తులు అందిస్తున్న రైతన్నకు ప్రపంచం అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్పొరేట్ సంస్థల్లో పెట్టిన పెట్టుబడులకు అధిక లాభాలు గడిస్తుంటే, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు ఎల్లక అప్పుల పాలై రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అన్నదాతకు కూడా లాభాలు లభించేలా చూస్తే 99 శాతం రైతు ఆత్మహత్యలు ఉండవని, కనీసం మద్దతు ధర కంటే అధికంగా, పంటలకు గిట్టుబాటు ధర లభించేలా మా ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి మేము 'రైతు భరోసా' పేరుతో నగదు ఆర్థిక సాయం ఇస్తున్నామని అన్నారు. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఈ రైతు ఆత్మహత్యలు దేశానికి, సమాజానికి తలవంపని, సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని, రైతుల ఆత్మహత్యలు మాకు పెద్ద సామాజిక సమస్యగా మారిందని, మా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోలేకపోతున్నారని, సరైన ఆదాయ భద్రత లేకపోవడంతో, బ్యాంకులు సరిగా రుణాలు అందించకపోవడంతో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని ప్రపంచ దేశాలకు ఈ నిజాన్ని తెలియచేయడం బహుశా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఇది మొదటిసారి. మనదేశంలో ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా నాయకుడైనా వార్డు మెంబర్ నుంచి ప్రధాన మంత్రి వరకు దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని ఒప్పుకోవడానికి ఇష్టపడరు.దాదాపుగా లేవనే చెబుతుంటారు. మొదటిసారిగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో కుండబద్దలు కొట్టినట్లు మా దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని, ప్రపంచ దేశాలు రైతులకు అండగా నిలవాలని పిలుపునివ్వడం ఒక మంచి పరిణామం. ఈ మాట తన పదవీకాలం ఉన్నంతవరకు నిజాన్ని నిర్భయంగా చెబుతాడని ప్రజలు ఆశిస్తున్నారు. గత ప్రభుత్వం మంత్రులనుండి ముఖ్యమంత్రి వరకు కూడా రైతుల ఆత్మహత్యలు తెలంగాణలో లేవని చాలా సందర్భాల్లో అన్నారు. అంతేకాకుండా ఆత్మహత్య చేసుకుంటున్న కొంత మంది రైతులు వ్యవసాయంలో వచ్చిన నష్టాలతో కాదు, కుటుంబ కలహాలతో, మద్యానికి బానిసై మాత్రమే ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పిన వారి చావులను అవహేళన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు ఉన్నాయని చెప్పడానికి కూడా ఇష్టపడని నాయకులు ఉన్న సమాజం మనది. ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన




రైతుల ఆత్మహత్యలు ఆగవు. దేశవ్యాప్తంగా వ్యవసాయ విధానంలో మార్పు వస్తే రైతులు ఆత్మహత్యలు ఉండవు. ఎన్‌సిఆర్‌బి రిపోర్టు ప్రకారం దేశవ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 3,97,540 మందిరైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు రిపోర్టు తెలియచేసింది. తెలంగాణ వ్యాప్తంగా 1995 నుంచి 2022 వరకు 32,538 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రిపోర్టు తెలియచేస్తుంది. రైతుల ఆత్మహత్యలలో 1995 నుండి 2022 వరకు వరుసగా కింది రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్థానాలలో ఉన్నాయి. పై రైతు ఆత్మహత్యలు కేవలం రికార్డుచేసిన ఆత్మహత్యలు మాత్రమే. ఇంకా రికార్డు కానీ రైతుల ఆత్మహత్యలు ఇంతకంటే ఎక్కువగా ఉంటాయని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు. రైతులు అప్పుల్లో పుట్టి అప్పుల్లో చనిపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక 'అడ్డికి పావు సేరు' లెక్కన అమ్ముకొని కనీసం పెట్టుబడులు కూడా రాక అటు ప్రభుత్వం, ఇటు ప్రకృతి కరుణించకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఆదాయ భద్రత లేని ఏకైక వ్యక్తి రైతు మాత్రమే. కేవలం 22 రకాల పంటలకు మాత్రమే నామమాత్రపు మద్దతు ధరలు ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుంటుంది. ఆ మద్దతు ధర శాస్త్రీయంగా కాకుండా కేంద్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాల పైన ఆధారపడి రైతులు వారి పంటలు అమ్ముకుంటున్నారు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం 18శాతం పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 11 శాతం మాత్రమే పంట రుణాలు ఇస్తున్నారు. ఆ కొద్దిపాటి పంట రుణాలు కూడా చిన్న,సన్నకారు రైతులకు అందడం లేదు. దేశంలో ప్రతి అరగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ప్రతిరోజు దాదాపు రెండువేల మంది వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. మిగతావారు లాభాలు వచ్చి కాదు ఉన్న ఊరు కన్నతల్లిదండ్రులను వదిలిపెట్టలేక సుమారు 40 శాతం మంది వ్యవసాయం ఇష్టం లేకున్నా చేస్తున్నారు. ఇప్పుడు వచ్చే యువతకైనా వ్యవసాయంపైన భరోసాతో పాటు ఆదాయ భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉంది. దశాబ్దాల తరబడి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఆత్మహత్యలకు గల అసలు కారణాలు గుర్తించే దిశగా ఏ ప్రభుత్వాలు పనిచేయడం లేదు. ప్రభుత్వాలు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు మారినంత మాత్రాన వ్యవసాయ రంగంలో మార్పురాదు. వ్యవసాయ చట్టాలు వ్యవసాయ విధానంలో సమగ్రమైన మార్పులు వస్తేనే వ్యవసాయం సంక్షోభం నుండి బయటపడుతుంది. రైతు ఆత్మహత్యలకు బలమైన కారణాలు కొన్ని ఉన్నాయి. అప్పులు, గిట్టుబాటు ధర, సాగునీరు, పెట్టుబడులు, పంటల బీమా, మార్కెటింగ్ విధానం,విత్తనాలు, విద్యవైద్యం, మొదలైన వాటిపైన దృష్టి సారించాలి. వీటితోపాటు ప్రొఫెసర్ ఎమ్ఎస్ స్వామినాథన్ రిపోర్టు అమలు, ప్రతి అసెంబ్లీ పార్లమెంట్లో ప్రత్యేక వ్యవసాయ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడితే కొంతవరకు రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ముఖ్యమంత్రి ప్రపంచ ఆర్థిక సదస్సులో వ్యవసాయ రంగంపైన మాట్లాడిన అంశాలపైన దృష్టి సారిస్తారని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు. •

# ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ కరవే!

మోటె చిరంజీవి

రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. మైనర్లను ప్రేమ పేరుతో ట్రాప్‌చేసి మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను గత రెండేళ్లతో పోలిస్తే ఈసారి మరి కొంత పెరిగాయి. వరకట్నం కేసులతో పాటు వేధింపుల కేసులు రెట్టింపు అయ్యాయి.మహిళా పోలీసు స్టేషన్లలో గత యేడాదికంటే ఈసారి అధిక మొత్తంలో ఫిర్యాదులు పెరిగాయి. మహిళలపై అత్యాచారాలు, దాడులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2018తో పోలిస్తే 2021నాటికి అత్యాచారాలు 22శాతం, దాడులు 15శాతం, ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసులు 13శాతం మేర పెరిగాయి. ఒక పక్క దేశంలో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతుంటే కొన్ని రాష్ట్రాలు ఈ విషయంలో టాప్‌లో ఉన్నాయి. అయితే వాస్తవాలను మరుగున పెట్టేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి మాత్రం వాటిని అదుపు చేయలేకపోయింది. మహిళలపై జరిగిన లైంగికదాడి, హత్య నేరాలలో 2017 నుంచి 2021మధ్య 218 కేసులతో యూపి మొదటి స్థానాన్ని ఆక్రమించింది. దీని తర్వాత స్థానాల్లో అసోం 191, మధ్యప్రదేశ్ 166, మహారాష్ట్ర 133 ఉన్నాయి. దేశంలోరోజూ 88 లైంగిక దాడులు జరుగుతున్నాయి. స్నేహం ముసుగులో, ఆన్‌లైన్ ఫ్రెండ్షిప్ పేరుతో, పెళ్లి చేసుకుంటామని మరికొందరు ఇలా చాలారకాలుగా మహిళలను మభ్యపెట్టి వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. దేశంలో ప్రతిరోజు దాదాపు 88 మంది మహిళలు అత్యాచారానికి గురవడం ఆందోళన కలిగించే విషయం. అత్యధిక మంది మహిళలు తెలిసినవారు, అయినవారి చేతుల్లోనే లైంగిక దాడికి గురవుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సినటువంటి వారే కాటేస్తుంటే బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని నోళ్లు నొక్కేస్తున్నారు. ఇల్లు మొదలుకొని ఆఫీస్ వరకు మహిళలకు ఎక్కడ కూడా రక్షణ లేకుండాపోతున్నది అనేది నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో నివే




దిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా 2022లో అత్యాచార కేసులు 96.6 శాతం నమోదయ్యాయి. 18నుంచి 30 సంవత్సరాల వారిపైన అత్యధికంగా 21,063కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్న విషయం. 30నుంచి 45ఏళ్ల వయసు గల వారిపైన 8,644 లైంగికదాడుల కేసులు నమోదయ్యాయి. మొత్తం 31,516 కేసుల్లో 31,982 మంది బాధితులు ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో తెలిపింది. ఎక్కువగా మహిళలపై జరుగుతున్నటువంటి దాడులలో సహోద్యోగులు, యజమానులు, తెలిసినవారు, కుటుంబ సభ్యులు, బంధువులే వారిని నమ్మించి వంచించినట్లు తెలుస్తుంది. 2,324 మంది కుటుంబ సభ్యుల చేతుల్లో లైంగిక దాడికి గురయ్యారు. అంటే ఆవేదన కలగక మానదు. వారందరూ కూడా బయటికి వచ్చి ఫిర్యాదు చేసినవారు.ఇంకా ఫిర్యాదు చేయనివారు కోకొల్లలుగా ఉన్నారు. దేశవ్యాప్తంగా గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో ఒక వెయ్యి అరవై రెండుమంది లైంగికదాడికి గురయ్యారు. 2022లో నమోదైనటువంటి అత్యాచారాలకేసుల్లో 14,4582 కేసులు స్నేహం, ప్రేమ, పెళ్లిపేరిట ఉన్నవే. తెలంగాణ రాష్ట్రంలో 814 లైంగికదాడి కేసులు నమోదుకాగా 523మందిని అరెస్టు చేశారు. రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల్లో 812 మంది తెలిసిన వారిచేతుల్లో అఘాయిత్యానికి గురయ్యారు. మిగతా రెండు కేసుల్లో నిందితులు గుర్తుతెలియనివారే. 2022లో రాష్ట్రాలవారీగా నమోదైన లైంగికదాడి కేసులను చూసినట్లయితే రాజస్థాన్‌లో 5,399,ఉత్తరప్రదేశ్‌లో 3,690,మధ్యప్రదేశ్‌లో 3,029,మహారాష్ట్రలో 2,904, హర్యానాలో 1,787, ఒడిశాలో 1,464, జార్ఖండ్‌లో 1,298, ఛత్తీస్‌గఢ్‌లో 1,246 లైంగిక దాడి కేసులు నమోదయ్యాయి.అత్యాచార బాధితులను గుర్తించేందుకు గాను వారిలో చైతన్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసు ఉమెన్ సేఫ్టీ వింగ్‌ను ఏర్పాటు చేసింది. మహిళల కోసమే షీటీమ్స్, భరోసా సెంటర్లు,హ్యూమన్ ట్రాఫికింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు అరికట్టేందుకు సాహస్ వంటి వ్యవస్థను విజయవంతంగా అమలు చేస్తుంది. ఏదిఏమైనా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అందరూ చింతించాల్సిన అవసరం ఉంది. సమాజంలో చైతన్యంరావాలి.తప్పు చేయాలంటేనే భయపడిపోయేలా కఠిన శిక్షలుండాలి.తప్పు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షిస్తే మరోవ్యక్తి తప్పు చేయడు. •

# పొత్తులతో ఎన్నికల్లో విజయం సాధ్యమా?

రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు జరగడానికి ఇక కొద్ది కాలం మాత్రమే ఉంది. ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలను అమలుచేసి ఎన్నికల రణరంగంలో అత్యంత బలవంతుడిగా కనబడుతున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి ప్రత్యర్థులు సరైన వ్యూహాలను పన్నవలసిందే. అందునా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇది ఆఖరి పోరాటంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. పొరపాటున చంద్రబాబుకి ఈ ఎన్నికలలో ఓటమి ఎదురైతే తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆగమ్య గోచరమవుతుంది. కాబట్టి జగన్‌తో ఒంటరి పోరాటం ఆత్మహత్యాసదృశ్యం అని తెలుసు. కాబట్టే చంద్రబాబు పవన్ కళ్యాణ్ గతం మరిచి కూటమితో జతకట్టారు. సీట్ల సర్దుబాటు చర్చలు ప్రారంభించి ముందడుగు వేశారు. అయినా సరే ఆంధ్రప్రదేశ్ ఒక శాతం మించి ఓటు బ్యాంకులేని బిజెపి పొత్తుకోసం ఇరువురు నాయకులు తాపత్రయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. బహుశా మూడు నెలలలో జరగబోయే ఎన్నికల అనంతరం కేంద్రంలో బిజెపినే అధికారం చేపడుతుందని, నరేంద్రమోడీయే ప్రధానమంత్రి అవుతారని మీడియా ప్రచారం జరుగుతోంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో టగ్‌ఆఫ్‌వార్‌గా జరగబోయే ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యాక ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మేజిక్ ఫిగర్ 88కి పదో పరకో సీట్లు తక్కువపడితే ఆ తరువాత జగన్,చంద్రబాబు మధ్య జరగబోయే రాజకీయ రంగులరాట్నంలో విజేతలు కావాలంటే కేంద్రంలోని నరేంద్రమోడీ, అమిత్‌షాల ఆశీస్సులు అవసరం.వారిని కాదని మొండిగా రాజకీయ రంగులరాట్నం సినిమా మొదలు పెడితే దివంగత జయలలిత నెచ్చెలి శశికళ తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీప్రమాణాల ముహూర్తంలోనే జైలు ఊచలు లెక్కపెట్టినట్లు, మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే శివసేన పార్టీతోపాటు నిలువు దోపిడీకి గురైనట్లు అనుభవాలు ఏపీ నేతలకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంది. ఇది ఊహించే వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్ కేంద్రంలోని బిజెపి పెద్దలను విభజనలు అంటూ ఇబ్బంది పెట్టకుండా సన్నిహితంగా మెదులుతున్నాడు. ఇటు ప్రాణ మిత్రుడైనా బాబు,పవన్ కళ్యాణ్‌లకు ఇదే ఆలోచనవచ్చింది. కాబట్టి వారు సైతం జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓట్లు చీలకూడదు కాబట్టే పొత్తుప్రయత్నాలు అంటూ బిజెపి అండ కోసం నానారకాల విన్యాసాలు చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పినవాడు. భారత ప్రధానులుగా హెచ్‌డి దేవగౌడ, ఐకె గుజ్రాల్‌ను ఎన్నిక చేసినవాడు.ఎన్డీడే కన్వీనర్ హోదాలో అటల్ బీహారీ వాజ్‌పేయ్ ప్రధాన మంత్రి కావడానికి సహకరించినవారు. భారత రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతిపాదించినవారు. చెప్పుకుంటూ వెళితే చంద్రబాబు భుజ కీర్తులకు తక్కువ ఏమీ కానీ ఈ కీర్తి కిరీటాలు కాలంతోపాటు కనుమరుగయ్యాయి. నేడు చంద్రబాబుది ఆయన తెలుగు దేశం పార్టీది అస్తిత్వ పోరాటం. జరగబోవు ఎన్నికలలో ఆరునూరైనా కూడా రెండోసారి అధికారంలో ఉన్న జగన్ దూకుడును తట్టుకొని 2029 వరకు రాజకీయ రంగంలో నిలదొక్కుకోవటం చాలా కష్టంఅని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కనుక కేంద్రంలోని బిజెపి పెద్దల మద్దతు పొందితే కొంత వరకు జగన్ దూకుడుకు చెక్‌పెట్టే




అవకాశం ఉంది. ఈ విషయాలన్నీ తెలిసినవాడు కాబట్టే చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాలపాటు తనఇగోను పక్కనపెట్టి ఎంత నిరాదరణకు గురవుతున్నా బిజెపి కటాక్ష వీక్షణలకోసం, నరేంద్ర మోడీ అనుగ్రహం కోసం చకోర పక్షిలా ఎదురు చూస్తున్నాడు. నరేంద్రమోడీ మనసును కరిగించేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నంలేదు.బిజెపితో తెలుగుదేశం పార్టీకి కటీఫ్‌కు కారణమైన ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్‌ను అటకెక్కించాడు.కోవిడ్ 19ఆపద నుంచి నరేంద్రమోడీ సమర్థ నాయకత్వం వల్లనే భారతదేశం సురక్షితంగా బయటపడిందని ప్రశంసించాడు. కేంద్రప్రభుత్వం అమలు చేయబోయిన మూడు వ్యవసాయ చట్టాలను రైతులు ముక్తకంఠంతో తిరస్కరించినా ఏపీత్రిమూర్తులు సమర్థించారు. ఈ సందర్భంలోనే జరిగిన లకింపూర్ ఖేరి దుస్సంఘటనపై నోరు మెదపలేదు.జమ్మూఅండ్ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించినా 370 రాజ్యాంగ అధికరణాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేయటాన్ని,జమ్మూ అండ్ కశ్మీర్‌ను మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించటాన్ని సమర్థించారు. ఈ సందర్భంలోనే ఒకప్పటి మిత్రుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా నిరసనకు కూటమిలో ప్రవేశాన్ని కోల్పోయారు.ఇటు అధికార ఎన్డీఏ కూటమిలోకి అనుమతిరాక త్రిశంకు స్వర్గంలో పడ్డారు.చివరికి నరేంద్ర మోడీతో చెడిన స్నేహం పునరుద్ధించుకోవడానికి చంద్రబాబుచివరి ప్రయత్నం ఎలా ఉండబోతోంది,ఎన్టీఆర్ నటించిన సీతారామ కళ్యాణం సినిమాలో పరమ శివుడు ఆగ్రహానికి గురైన రావణుడు శివుడు అనుగ్రహం పొందడం కోసం శత విధాల ప్రయత్నాలు చేస్తాడు.అవి ఫలించకపోయేసరికి చివరికి కైలాస ద్వారాం ముందు కూర్చుని తన కడుపు చీల్చి పేగులను లాగి వాటిని తంత్రులుగా వీణ వాయిద్యం చేసి శివుడ్ని మెప్పించి శివానుగ్రహం పొందుతాడు.చంద్రబాబు ఇంతటి దుస్సాహసానికి పూనబోడు కదా.. అయితే కటిక చీకటిలో చిరుదీపం మాదిరి చంద్రబాబు బిజెపిపొత్తుపై ఒక ఆశ అంటూలేకపోలేదు. బిజెపితో పొత్తుఉన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కూడా పొత్తుకు కలిసి రావాలని, ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి జనసేన బిజెపి కలిసి కూటమిగా ఎన్నికలలో పోటీ చేయాలని అగ్రనాయకత్వాన్ని కోరుతున్నాడు.ఏపి బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా చంద్రబాబుతో పొత్తుకు సానుకూలంగాఉన్నారు. బిజెపిలో ఉన్న బాబు శ్రేయోభిలాషులది ఇదే అభిప్రాయం. కాబట్టే జగన్ ప్రభుత్వం వ్యతిరేక ఓటు చీలకపోదు అన్న ఉద్దేశంతో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రయత్నాలు ఫలించి బిజెపి అగ్రనేతలు చివరి నిమిషంలో పొత్తుకు అంగీకరించే అవకాశం ఉంది.ఇలా జరిగిన టిడిపి జనసేన, బిజెపి కూటమికి సానుకూల ఫలితాలు లభిస్తాయా అనేది విశ్లేషకులు చేయాల్సిన అంశం. ఎందుకంటే విభజన హామీలు అమలు చేయడంలో బిజెపినాయకత్వం ఏపికి మొండిచేయిచూపింది. అయితే ఈ వైఫల్యం మొత్తం బిజెపిపై నెట్టివేయడం సరైనది కాదు. జగన్ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కూడా ఈ వైఫల్యంలో భాగంగా ఉంది.అదీకాక ఈ ఐదు సంవత్సరాల కాలంలో బిజెపి నాయకత్వం చంద్రబాబు పట్ల నిరాదరణ చూపింది. ఒకానొక సందర్భంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు అది వివరించడానికి చంద్రబాబు ఢిల్లీవెళ్లి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ కోరితే తిరస్కారమే ఎదురైంది.స్కిల్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేస్తే కేంద్రనేతలు నుంచి మౌనమే సమాధానమైంది. నామ్‌కే వాస్తే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో అమిత్‌షా సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ఏపిలో జనసేన మాత్రమే బిజెపి మిత్రపక్షమని రాష్ట్ర స్థాయి బిజెపి నేతలు పదేపదే ప్రకటించారు. పొత్తు కోసం చంద్రబాబు పవన్ ఆరాటాన్ని బిజెపి తృణీకారాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రేపోమాపో ఎన్నికల షెడ్యూల్ రావడానికి కొద్దిసమయం మాత్రమే ఉన్న ఈ తరుణంలో ఎవరికీ ప్రభుత్వాన్ని అప్పగించాలో ఒక స్థిర నిర్ణయానికి ప్రజలువచ్చే ఉంటారు.ఆలస్యం అమృతం విషం కాబట్టి బిజెపితో పొత్తు ప్రయత్నాలను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విరమించాలి. మిత్రులిద్దరూ అధికార వైసీపిని ఎదుర్కోవడానికి ధీటైన వ్యూహాలను రూపొందించాలి. •



# అన్ని దారులు అయోధ్య వైపే..

# బాల రామునిపైకి సూర్య కిరణాలు

## శ్రీరామ నవమినాడు తాకే విధంగా అద్భుత ఏర్పాటు

## వెయ్యేళ్ల జీవిత కాలం అంచనాతో రామమందిర నిర్మాణం

**అయోధ్య, జనవరి 21:** అత్యంత సుందరంగా నిర్మిస్తున్న రామమందిరంలో అన్ని విభాగాల్లోను ప్రత్యేకతలున్నాయి. శ్రీరామనవమి నాడు బాలరాముడి నుదుటిపై సూర్యకిరణాలునేరుగా ప్రసరించేటట్లు నిర్మాణం జరిపారు. దిగువ అంతస్తు గర్భాలయంలోని బాలరాముడి విగ్రహ నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరిస్తాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆకాంక్షమేరకే ఇలా నిర్మాణం జరుగుతోందని ట్రస్టు వివరించింది. కిరణాలునేరుగా బాలరాముడిని తాకే విధంగా గర్భాలయ ద్వారం ఎత్తు, విగ్రహ ఎత్తును ఖరారుచేసారు. చాలా విశాలమైన దేవాలయం కావడంతో సహజసిద్ధంగా సూర్యకిరణాలు లోనికి వచ్చే వీలు ఉండదేమోనన్న ఉద్దేశ్యంతో ప్రతిబింబం రూపంలో సూర్యకాంతి లోపలకు వచ్చేలా ఏర్పాట్లుచేసారు. నిర్మాణం పూర్తికాకముందే భక్తుల తాకిడిపెరిగింది. ఆలయనిర్మాణం ప్రారంభానికిముందు రోజుకు సగటున 1500నుంచి రెండువేల మందివరకూ వచ్చేవారు. ఆలయపనులు ప్రారంభించాక ఆ సంఖ్య ఒక్కసారిగా పదివేలకు పెరిగింది. ఇపుడు నిత్యం 40 వేలనుంచి 50వేలమంది భక్తులు అయోధ్యకు వస్తున్నారు. ప్రాణప్రతిష్ట జరిగినతర్వాత ఆసంఖ్య లక్షకు దాటుతుందని కూడా చెపుతున్నారు. అలాగే ఆలయానికి చేరువలో భక్తులకు వసతి మందిరం ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం 25వేల మందివరకూ ఉండవచ్చు. లక్షమంది భక్తులకు వసతి ఉండేలా గదులు సిద్ధంచేసే ఆలోచనలో ట్రస్టు ఉంది. సొంతంగా ఏర్పాటుచేయాలా, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలా అన్నది పరిశీలనచేస్తున్నారు. కాగా రామాలయం వేయి సంవత్సరాలవరకూ పటిష్టంగా ఉండేలా నిర్మిస్తున్నారు. పెద్దపెద్ద భూకంపాలను తట్టుకుని నిలబడే నిర్మాణం అవసరం. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చి సంస్థ నిపుణులు నిర్మాణ డిజైన్‌లో పాలుపంచుకున్నారు. నేపాల్‌నుంచి అయోధ్య వరకూ గతంలో సంభవించిన భూకంపాల తీవ్రతను పరిశీలించి వాటికి 50రెట్లు పెద్ద భూకంపాలను కూడా తట్టుకునేవిధంగా డిజైన్‌చేసారు. ఇపుడున్న మందిరం వద్దకు వరదనీరు వచ్చినా, వరదలు పోటెత్తినా ఎలాంటి గండం లేకుండా గుడిని నిర్మిస్తున్నారు. ఇందుకు సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తల సిపారసులు తీసుకున్నారు. కాకతీయులు అనుసరించిన శాండ్‌బాక్స్ టెక్నాలజీని వినియోగించి వెయ్యేళ్ల జీవిత కాలం ఉండేలా నిర్మాణంజరిగింది. ఇందుకు తెలంగాణలోని రామప్ప, వేయిస్తంభాల దేవాలయాలపై నిర్వహించిన పరిశోధన పత్రాలను జతచేసారు. ఐఐటి మద్రాస్ నిపుణులు కాంక్రీట్‌పైల్స్ డిజైన్ ఇచ్చినా వందేళ్లు మాత్రమే జీవితకాలం కావడంతో వెయ్యేళ్ల జీవితకాలానికి ప్రాధానయతనిచ్చారు. వరంగల్ నిట్ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావురాసిన లేఖపై స్పందించిన ప్రధానికార్యాలయం, ట్రస్టుప్రతినిధులు డిజైన్‌కు సమ్మతించారు. నిర్మాణ ప్రాంతంలో సరయూ నది వందల ఏళ్లకింద ప్రవహించినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. భూమి పొరల్లో ఇసుకమేటలు ఉన్నట్లు గుర్తించారు. తర్వాత 50 అడుగులమేర మట్టిని తొలగించి రీఇంజనీర్డ్ ఇసుక కొన్ని రసాయనాలు, స్వల్పమొత్తంలో సిమెంట్ కలిపి పొరలుగా వేసి కంప్రెస్ చేయాలని సిఫారసులు వెళ్లాయి. పాండురంగారావు సూచనమేరకే కొత్తపునాది ప్రణాళికలు అమలుచేసారు.





## రామమందిర ఉంగరాలకు భలే డిమాండ్

**సూరత్, జనవరి 21:** అయోధ్య రామమందిర రూపంలో తయారుచేసిన గులాబీ రంగు బంగారు ఉంగరాలకు భారీగా డిమాండ్ పెరిగింది. సూరత్‌లోని వ్యాపారులు వీటిని తయారు చేస్తున్నారు. ఇవి రూ. 2.5 లక్షల నుంచి రూ. 3 లక్షల మధ్య లభిస్తాయి. 38 గ్రాముల బరువుతో ఈ ఉంగరాలను తయూరుచేస్తున్నారు. వీటిని ఈ నెల 22వ తేదీన చెన్నై,ముంబయిలలో ఆవిష్కరించనున్నారు.

# మందిరంలో అద్భుత శిల్పకళా సంపద

**అయోధ్య, జనవరి 21:** శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామభక్తులకల నెరవేరుతోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిర్మాణంజరిగిన అయోధ్యరామమందిరానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆలయ పరిసరాలు మొత్తం 90 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. సుప్రీంకోర్టు తీర్పులో ట్రస్టుకు 72 ఎకరాలు సంక్రమించింది. ఇతర భూమిని ప్రైవేటు సంస్థలు, వ్యక్తులనుంచి ట్రస్టుకొనుగోలుచేసింది. ఇందులో 2.7 ఎకరాల్లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రధాన దేవాలయం రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం 235 అడుగుల వెడల్పు 350 అడుగుల పొడవు, 161 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఆలయ నిర్మాణం ఆగమశాస్త్రం నాగర విధానగుర్జర చాళుక్యశైలిలో రూపుదిద్దుకుంటున్నది. ప్రధాన ఆలయం మూడు అంతస్తుల్లో ఉంది. ప్రతి అంతస్తు 20 అడుగుల ఎత్తుతో ఉంటుంది. ఒక్కో అంతస్తులో నృత్య రంగ కుడు కీర్తన ప్రార్థన పేర్లతోఐదు మండపాలుంటాయి. ప్రధాన ఆలయంలో 366



స్తంభాలుంటాయి. ఒక్కోదానిపై 30 వరకూ శిల్పాలు ఇతర నగిషీలు ఉంటాయి. స్తంభాలపై శివుడు వినాయకుడు దశావతారాలు యోగినులు సరస్వతి ఇతర దేవతామూర్తుల రూపాలను చిత్రించారు. గర్భాలయం అష్టభుజి ఆకృతిలో చెక్కారు. లేత గులాబీరంగు ఇసుకరాయితో నిర్మించారు. ఇందుకు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌జిల్లా బన్సీపహాడ్‌పూర్ క్వారీనుంచి ఐదు లక్షల ఘనపుటడుగుల లేతగులాబిరంగు రాయి, గర్భాలయం కోసం ఇదే రాష్ట్రంలోని మక్రానా నుంచి లక్ష ఘనపుటడుగుల తెలుపురంగు చలవరాయినిరప్పించారు. ఆలయానికిప్రధానిమోడీ 2020 ఆగస్టు ఐదోతేదీ భూమిపూజచేసారు. ఆలయ పనులు మూడు షిఫ్టుల్లో కొనసాగించారు. దేశంలోని వివిధప్రాంతాలకు చెందిన 3500 మంది కార్మికులు ఈపనుల్లో ఉన్నారు. ఎల్‌అండ్‌టీ నిర్మాణ సంస్థకాగా పనుల పర్యవేక్షణ బాధ్యత టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌కు అప్పగించారు. శిల్పాలను తీర్చిదిద్దేందుకు ఒడిశానుంచి ఎక్కువమంది శిల్పులు వచ్చారు. సిమెంట్ లాంటి బైండింగ్ మెటీరియల్ వినియోగించారు. రాళ్లజోడించడమే క్లిష్టమైన ప్రక్రియ ఈ ప్రక్రియలో విశేష అనుభవం ఉన్న రాజస్థాన్ నిపుణనులకు ఆబాధ్యత ఇచ్చారు. కాపర్ క్లిప్స్ మాత్రమే వాడిరాళ్లను అనుసంధానించారు.



## పదివేల వజ్రాలతో రామమందిర రూపం

**అయోధ్య, జనవరి 21:** గుజరాత్‌లోని సూరత్ అంటేనే ప్రపంచప్రఖ్యాతిచెందిన వజ్రాలకు ప్రసిద్ధి. అయోధ్య రామమందిరప్రాణప్రతిష్ట జరగబోతున్న వేళ సూరత్‌లోని ఒకళాకారుడు రాములవారి కళాకృతిని పదివేలకు పైగా వజ్రాలతో రూపొందించారు. నల్లటిఅట్టపై ఈవజ్రాలను వరుసగాపేర్చి అయోధ్య రామమందిరంతో కూడిన శ్రీరాముడి కళాకృతిని డిజైన్ చేసారు. ఒక వజ్రాలవ్యాపారి ఐదు వేల వజ్రాలు, రెండు కిలోల వెండిని ఉపయోగించి రామాలయం నెక్లెస్‌ను కూడా తయారుచేసాడు.



## అయోధ్య ప్రాణప్రతిష్ఠ వేడుకకు వస్తున్నా.. -నిత్యానంద

**కైలాస, జనవరి 21:** దేశంనుంచి పరారయి ప్రత్యేక దీవిని సొంత దేశంగా ఏర్పాటుచేసుకుని కార్యకలాపాలు సాగిస్తున్న నిత్యానందన తనకు అయోధ్య రాముని ఆహ్వానం అందిందని ప్రకటించాడు. కైలాస దేశంగా ప్రకటించి హిందూమతానికి సుప్రీం అధిపతిగా చెప్పుకుంటున్న నిత్యానంద 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టకు ఆహ్వానం అందిందని తాను వస్తున్నట్లుప్రకటించాడు. ఈ చారిత్రకమైన, అసాధారణమైన సంఘటనను మిస్ అవ్వకండి. సాంప్రదాయ ప్రాణప్రతిష్ట సమయంలో రాముడు లాంఛనంగా ఆలయ ప్రధాన విగ్రహంలోనికి ఆవాహనం అవుతాడు. యావత్‌ప్రపంచాన్ని కరుణించేందుకు భూమిపైకి వస్తాడు అని వ్యాఖ్యలు సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లోప్రకటించాడు.

## ప్రాణప్రతిష్ఠ వేళ అయోధ్యలో 10 లక్షల దీపాలు

**అయోధ్య, జనవరి 21:** శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను పురస్కరించుకుని అయోధ్య నగరాన్ని సోమవారం నయనానందకరంగా తీర్చిదిద్దనున్నారు. సాయంత్రం పది లక్షల దీపాలతో అలంకరించ నున్నట్లు రామజన్మభూమి ట్రస్టు తెలిపింది. అందుకోసం దేశీయంగా తయారుచేసిన మట్టి ప్రమిదలనే ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. రామ మందిరం సహా రామ్ కీ పైడీ, కనక్ భవన్, గుప్తర్ ఘాట్, సరయు ఘాట్, లతామంగేష్కర్ చౌక్, మని రామ్‌దాస్ చవానీ వంటి ప్రముఖ ప్రదేశాలన్నింటినీ దీపాలతో అలంకరిస్తామని తెలిపింది. దేశవ్యాప్తంగాప్రతిఒక్కరూ సోమవారం సాయంత్రం తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో దీపాలు వెలిగించాలని ఇప్ప టికే ప్రధాని మోడీ పిలుపునిచ్చిన విషయం విదితమే. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గత ఏడేళ్లుగా అయోధ్యలో దీపోత్సవం నిర్వహిస్తోంది. 2017లో రాష్ట్ర ప్రభుత్వం 1.71లక్షల దీపాలతో దీనిని ప్రారంభించింది.

# అయోధ్యలో అందుకే కొత్త విగ్రహం

## ఆలయ నిర్మాణానికి రూ. 1,100 కోట్లకుపైగా వ్యయం!

**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య ముస్తాబైంది. 161 అడుగుల ఎత్తుతో మూడు అంతస్తులుగా (జి+2) చేపడుతున్న మందిర నిర్మాణానికి ఇప్పటివరకు రూ.1,100 కోట్లకుపైగా ఖర్చయినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. మొత్తంపనులు పూర్తి చేసేందుకు మరో రూ. 300కోట్లు అవసర మవుతాయని చెప్పారు. తాత్కాలిక మందిరంలోని పాత రామ్ లల్లా మూర్తిని కొత్త విగ్రహం ముందు ఉంచుతామని తెలిపారు. 51 అంగుళాల బాలరాముడి విగ్రహాన్ని గురువారం ఆలయ గర్భగుడి లోకి చేర్చిన విషయం తెలిసిందే. మొత్తం మూడింటిలో.. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్ చెక్కిన శిల్పాన్ని ఎంపిక చేశారు. మిగతా రెండింటినీ ఆలయంలో ఉంచుతామని గోవింద్‌దేవ్ గిరి వెల్లడించారు. వాటిలో ఒకదాన్ని రాముడి వస్త్రాలు, ఆభరణాలకు సంబంధించిన కొలతలు తీసుకునేందుకు ఉపయోగిస్తామన్నారు. 'పాత విగ్రహం ఐదారు అంగుళాల ఎత్తు ఉంది. 25-30 అడుగుల దూరం నుంచి ఇది స్పష్టంగా కనిపించదు. అందుకే పెద్ద మూర్తి అవసరమైంది' అని చెప్పారు. 'మూడు విగ్రహాల్లో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా కష్టమైంది. అవన్నీ అందంగా ఉన్నాయి. దివ్యమైన మెరుపుతో కూడిన పిల్లవాడి ముఖం, రాముడు ఆజానుబాహుడు కాబట్టి.. చేతులుపొడవుగా ఉండటం వంటి ప్రమాణాలను పాటించారు. మేం ఎంపిక చేసిన ప్రతిమ శరీర పుష్టి, మంచి వ్యక్తిత్వం కనబడేలా చక్కగా కుదిరింది. పిల్లవాడి సున్నిత స్వభావం దాని అందాన్ని పెంచింది. విగ్రహాలను చెక్కేందుకు నాలుగైదు నెలలు పట్టిందని వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# బాబ్రి మసీదు నుంచి.. రామమందిర్ దాకా

**అయోధ్య, జనవరి 21:** అయోధ్యలో రామమందిర నిర్మాణం వెనుక సుదీర్ఘపోరాటం ఉంది. శతాబ్దాల క్రితం నాటి రామాలయాన్ని దక్కించుకునేందుకు కరసేవకులు ప్రాణత్యాగాలే చేసారు. బాబర్ కాలం నాటి ఈ మసీదు నిర్మాణా నికి సంబంధించిన చరిత్రను మరోసారి పునరావలోకనంచేస్తే ఆసక్తికరమైన విషయాలు దాగి ఉన్నాయి.

మొఘల్ చక్రవర్తి బాబర్ హయాంలో 1528వ సంవత్సరంలో ఆయన జనరల్ మీర్‌బాఖీ ఈ మసీదును నిర్మించారు. అప్పట్లో ఈస్థలంలో ఉన్న రామమందిరాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని చరిత్రచెపుతోంది.


దీనితో అప్పటినుంచి పోరాటాలుప్రారంభం అయ్యాయి. 1843లో వివాదాల కారణంగా అప్పటి బ్రిటిష్ పాలకులు రామ్‌కోట్‌లోని ఈ మసీదుచుట్టూ కంచెను నిర్మించారు.

అప్పటి మొఘల్ రాజ్యంలోని అవధ్ పాలకుడు నవాబ్ వాజిద్‌షా ఆధ్వర్యంలో హిందుముస్లింల మధ్య పెద్ద పోరాటమే నడిచింది. ఆరేళ్ల తర్వాత కంచె రావడంతో కొంత సద్దుమణిగింది

అయితే ముస్లింలకు మసీదులోకి అనుమతించి హిందువులకు మసీదు బయట స్థలంలో ప్రార్థనలకు కోర్టు అనుమతించింది

1885 జనవరిలో మహంత్ రఘుబీర్‌దాస్ ఫజియాబాద్ జిల్లాకోర్టులో పిటిషన్‌వేసి రామ మందిరం నిరినమంచేందుకు అనుమతించాలని కోరారు. ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు.

ఆ తర్వాత 1949లో గోపాల్‌సింగ్ విశారద్ ఫైజాబాద్‌కోర్టులో పిటిషన్ దాఖలుచేసి మసీదులో శ్రీరాముని విగ్రహాలున్నాయని వాదించారు. తమకు పూజలుచేసేందుక అనుమతించాలని



సూచించారు.

అదే సమయంలో హసీమ్ అన్సారి విగ్రహాలను తొలగించి మసీదును ముస్లింకే కేటాయించాలని వాదించారు. అయితే ప్రభుత్వం ఈప్రాంతాన్ని తాళం వేసి రోజువారి పూజలకు అనుమతించింది.

1986వరకూ కొనసాగుతున్న ఈ వివాదంలో చివరకు హిందువులకు పూజలు చేసేందు అనుతించింది.

ఆ తర్వాత డిసెంబరు ఆరవ తేదీ 1992లో జరిగిన అతిపెద్ద రథయాత్రలో బాబ్రి మసీదును కర్‌సేవక్‌లు కూల్చివేసారు. విహెచ్‌పి, శివసేన, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

1990లో అధ్వాని ఆధ్వర్యంలో సోమ్‌నాథ్‌నుంచి అయోధ్యవరకూ రథయాత్ర నిర్వహించారు. 300 కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది.

1990 అక్టోబరు 23న ఆనాటి ప్రధాని విపిసింగ్ అప్పటి బీహార్‌సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు అధ్వానిని అరెస్టుచేసేందుకు అనుమతినిచ్చారు

అప్పటినుంచి కొనసాగుతూ వచ్చిన హిందూ ముస్లింలమధ్య హింస చివరకు 2వేల మందిప్రాణాలను బలిగొంది. గుజరాత్‌లోని సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో ఎస్6 బోగీ మొత్తం తగులబెట్టారు.

అయోధ్యనుంచి వస్తున్న కరసేవకులు ఎనిమిది మంది సజీవదహనమయ్యారు. తదనంతరం గుజరాత్‌లోని అల్లర్లలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.

2003లో పురవాస్తుపరిశోధన శాఖ వివాదస్పద స్థలంలో సర్వేనిర్వ హించింది.

2010లో అలహాబాద్ హైకోర్టు మూడు భాగాలుగా తీర్పుచెప్పింది.

2011లో ముగ్గురు పార్టీలు నిర్మోహి అఖారా, రామ్‌లల్లా విరాజ్‌మాన్, సున్నీ వక్ఫ్‌బోర్డు హైకోర్టు తీర్పుపై సుప్రీంలో అప్పీలుచేసాయి. ముందుస్తే విధించిన సుప్రీం ఆ తర్వాత

2019 నవంబరు తొమ్మిదవ తేదీన వివాదస్పద స్థలం 2.77 ఏకరాలనున ట్రస్టుకు బదలాయిస్తున్నట్లు తీర్పు వెలువరించింది. అదనంగా ప్రభుత్వం ఐదెకరాల భూమిని సున్నీ వక్ఫ్‌బోర్డుకు ఇవ్వాలని మసీదునిర్మాణానికి కేటాయించాలని తీర్పుచెప్పింది. నాడు చీఫ్‌జస్టిస్ రంజన్‌గగోయ్ పదవీ విరమణకు ఏడురోజుల ముందు ఈ తీర్పు చెప్పారు.

2020 ఆగస్టు ఐదవ తేదీ రామమందిర నిర్మాణానికి ప్రధానిమోడీ భూమి పూజ నిర్వహించారు.

అప్పటినుంచి నిరాఘాటంగా నిర్మాణం జరుగుతూ 2024 జనవరి 22వ తేదీ విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతోంది.

# ప్రాణప్రతిష్ఠ వివరాలు ఇలా..

**అయోధ్య, జనవరి 21:** ప్రపంచం యావత్తూ ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కళ్లకు పవిత్ర వస్త్రాన్ని చుట్టిన బాలరాముడి విగ్రహానికి ఉన్న ఆ వస్త్రాలను తొలగించడంద్వారా ప్రధానిమోడీ ఈ విగ్రహ ప్రాణప్రతిష్ఠను పూర్తిచేసినట్లవుతుంది. ఇందుకోసం ప్రధానితోపాటు అతిరథ మహారథులందరూ అయోధ్యకు విచ్చేస్తున్నారు. ఇప్పటికే బాలివుడ్, టాలివుడ్, కోలివుడ్‌ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు వంటి వారు అయోధ్యకు చేరుకున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ పవిత్రకార్యక్రమం వీక్షించేందుకు తరలివచ్చారు. 22వ తేదీ కూడా మరింతగా భక్తులు వస్తారని ట్రస్టుప్రతినిధులు చెపుతున్నారు. తెల్లవారు ఝామునుంచే విగ్రహప్రాణప్రతిష్టకార్యక్రమాలు, యాగశాలలో ప్రత్యేక యజ్ఞాలు, గర్భగుడిలో పవిత్రపూజాకార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

- సోమవారం తెల్లవారుఝామున బ్రహ్మముహూర్తంలో బాలరాముడికి సరయూనదిలో పుణ్యస్నానం ఆచరింపచేస్తారు.
- అక్కడినుంచి బాలరాముడి విగ్రహంతో శోభాయాత్ర మొదలవుతుంది.
- అయోధ్యకు అనుసంధానంగా మార్గం వెంబడి ఉన్న ఆలయాలన్నింటినీ బాలరాముడు సందర్శిస్తాడు.
- ఇవన్నీ పూర్తయిన తర్వాత గర్భాలయంలోప్రాణప్రతిష్టకు తరలిస్తారు.
- బాలరాముడు అయోధ్యలో స్నానపానాదులు చేస్తూ సంచరించినతరహాలో ఈ వేడుక నిర్వహిస్తారు.
- 6.30 గంటలకు శృంగార్, జాగరణ్ ఆర్తి ఉంటుంది
- 12 గంటలకు భోగ్ ఆర్తికూడా ఇస్తారు
- రాత్రి 7.30 గంటలకు సంధ్యా ఆర్తి షెడ్యూలులో చేర్చారు.
- ఉదయం పది గంటలకల్లా ప్రధానిమోడీ ఇతర కేంద్ర మంత్రులు అయోధ్యకు చేరుకుంటారు.
- అప్పటికే ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు ఉంటారు.
- మధ్యాహ్నం 12.15 గంటలకు రామాలయం గర్భగుడిలోపూజలునిర్వహిస్తారు.
- మధ్యాహ్నం 12.30 గంటలకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయి.
- విగ్రహానికి ఉన్న పవిత్ర వస్త్రాలను మోడీ స్వయంగా తొలగించడంతో ప్రతిష్టాపన ముగుస్తుంది.
- 22వ తేదీ భక్తులకు అనుమతి ఉండదు. 23వ తేదీనుంచి భక్తులందరికీ బాలరాముడి దర్శనం ఉంటుంది
- విగ్రహ ప్రతిష్టాపన ముగిసిన అనంతరం అయోధ్య ఆవరణలోనే ప్రధానిమోడీ ప్రసంగిస్తారు
- ఇదే సభలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్‌కూడా జాతినుద్దేశించి ఉపన్యసిస్తారు.
- ఇదే వేదికపైనుంచి యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇతర కేంద్రమంత్రుల ప్రసంగాలుంటాయి.

# అయోధ్యలో భక్తులకు ఉచిత ఆహారం



**అయోధ్య, జనవరి 21:** రామ మందిర ప్రారంభోత్సవానికి, ఆ తర్వాత దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత ఆహారాన్ని అందించేందుకు వీలుగా సామాజిక వంటశాలలు ఏర్పాటయ్యాయి. నిహాంగ్ సింగ్స్, ఇస్కాన్ వంటి సంస్థలు ఈ ఏర్పాట్లను చేశాయి. రాం కీ రసోయ్ నుంచి లంగర్ వరకూ వంటశాలలను ఏర్పాటు చేశాయి. అయోధ్యలోని ప్రతి వీధిలో ఇవి ఏర్పాటయ్యాయి. కిచిడీ, ఆలూ పూరీ, కఢీ చావల్, ఆచార్, పాపడ్‌లను భక్తులకు అందించనున్నారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో వేడి టీని భక్తులకు ఇస్తారు. బాబా హర్జీత్‌సింగ్ రసూల్‌పుర్ నేతృత్వంలో నిహాంగ్ సిక్కుల గ్రూపు శుక్రవారం అయోధ్య చేరుకుంది. ఛార్‌ధామ్ మఠలో వారు 2 నెలలపాటు లంగర్‌ను ఏర్పాటు చేసి ఆహారాన్ని అందించనున్నారు. పట్నాకు చెందిన మహావీర్ ఆలయ ట్రస్టు రోజుకు 10,000 మందికి ఆహారాన్ని అందించేలా రాం కీ రసోయ్ వంట గదిని సిద్ధం చేసింది. ఇస్కాన్ మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేసింది. రోజుకు 5,000 మందికి ఆహారాన్ని అందించనుంది.



పాల్గొన్న చినజీయర్‌స్వామి, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు తదితరులు

## తెలుగు సంగమం ఆధ్వర్యంలో సంక్రాంతి సమ్మేళనం

### హాజరైన హర్యానా, మిజోరాం గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** తెలుగు సంగమం సంక్రాంతి సమ్మేళనం-2024 ఉత్సవాలు నగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి.
ఈ ఉత్సవాలు తెలుగు సంగమం అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి, బిజెపి సీనియర్ నేత మురళీధర్‌రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మిజోరాం గవర్నర్ హరిబాబు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, మాజీఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీఎమ్మెల్యే రఘు నందన్‌రావు, నాయకులు జనార్దన్‌రెడ్డి, బండారు విజయలక్ష్మి, రాణి రుద్రమరెడ్డి, సినీనటి మాధవీలత, రంగారెడ్డి జిల్లా బిజెపి అధికారప్రతినిధి తొండ రవి, శంకర పల్లి నాయకులు సురేశ్‌యాదవ్, రవిచంద్ర, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకం

### ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి భారతి లక్‌పతినాయక్

**నస్పూర్, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 8వ తేదీ వరకు చేపట్టనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2024లో భాగంగా ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకుడు బి. భారతి లక్‌పతినాయక్ అన్నారు.
ఆదివారం మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు తదితరులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ అర్హత గల ప్రతిఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ నెల 22వ తేది వరకు ముసాయిదా జాబితా స్వీకరించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను ఫిబ్రవరి 2న పరిష్కరించి, 6న పారామీటర్లు పరిశీలించి తుదిజాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుగుతుందని, 8న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోతున్న చేతివృత్తిదారులను ఆదుకోవాలి

### ప్రభుత్వానికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వినతి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రపంచీకరణ ఫలితంగా వేగంగా ఉపాధి కోల్పోతున్న చేతి వృత్తిదారులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. అనేక మంది చేతివృత్తిదారులు ఉపాధి దొరకక వీధినపడి ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యాలయంలో కూనంనేని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని చేతివృత్తులను కాపాడుకోవడానికే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సాహాలను, సబ్సిడీలను అందించాలని కోరారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### ప్రభుత్వానికి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట (భాషలు)గా పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేసింది. జిఒ 317తో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం జరిగేలా చూడాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో చక్రవర్తుల శ్రీని వాస్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యవర్గ రెండేళ్ల కాలపరిమితి ముగియ డంతో.. 2023-25కి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్రప్రధాన కార్యదర్శిగా కర్రెం గౌరీశంకర్‌రావు తిరిగి ఎన్నికైనట్టు తెలిపారు. కోశాధికారిగా జగదీశ్వర్, సహ అధ్యక్షులుగా షేక్ హాజీ నూరానీ, సత్య నారాయణ కాంబ్లీ, సంయుక్త కార్యదర్శిగా ఎం రమేష్ ఎన్నికైనట్టు సంఘం నాయకులు చెప్పారు. రాష్ట్రంలో భాషా పండితుల సమస్యలను పరిష్క రించాలని సంఘం కోరింది. 2021 ఫిబ్రవరి 5న వచ్చిన జీవో నంబర్ 2, 3 ద్వారా ప్రభుత్వం ఎల్‌పీ భాషాలకు మాత్రమే ఎస్‌ఏ భాషలుగా పదోన్న తులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇచ్చిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. భాషా పండితులు తమ పూర్తి సర్వీసు కాలంలో ఎటువంటి పదోన్నతికి నోచుకోకుండా పదవీ విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### ప్రభుత్వానికి పిఆర్‌టియు తెలంగాణ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 317 జీవోతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పీఆర్‌టీయూ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకురావడానికి పోస్టులను జిల్లాల వారీగా సర్దుబాటు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా తీసుకువచ్చిన జీవో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను బదలీల ద్వారా సొంత జిల్లాలకు తీసుకురావాలని.. గత కొంత కాలంగా తీవ్ర ఆవేదనతో ఉన్న భార్యాభర్తల బదలీలను ఈ వేసవిలో చేపట్టాలని కోరారు. 317 మూలంగా జిల్లాలే మారి వారి కుటుంబ సభ్యులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవో 317 వలన మ్యూచివల్ బదలీ అయిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొటెక్షన్ ఇవ్వాల న్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం లక్షలాది ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు.

### రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా

## నేడు విద్యాసంస్థలు, ఆఫీసులకు సెలవు ప్రకటించాలి

### హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** అయోధ్యలో రామమందిరం ప్రారం భోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యా లయాలు, విద్యాసంస్థలకు ఈ నెల 22న (సోమవారం) సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది శ్రీనివాస్ ఈ వ్యాజ్యం దాఖలు చేశారు. శ్రీరాముడు జన్మించిన రామమందిరం 550 యేళ్ల క్రితం ఆక్రమణకు గురైందని, సుప్రీం కోర్టు తీర్పుతో తిరిగి హిందువులకు దక్కిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. శతాబ్దాల కల నెర వేరుతున్నవేళ కనీసం టివీలలోనైనా ప్రారం భోత్సవ అద్భుత దృశ్యాలు చూసే భాగ్యం కల్పిం చాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ వ్యాజ్యం సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# మంత్రి ఉత్తమ్ సుడిగాలి పర్యటన

### అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
### సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత
### స్థానిక సంస్థల నిధుల మంజూరుకు మంత్రి ఉత్తమ్ హామీ



మఠంపల్లి మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠం పల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహిం చారు. ఆయా మండలాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి పలు పనులకు శంకుస్థాపన చేశారు. మఠంపల్లి మండలం కాల్వపల్లి తండాలో గ్రామపంచాయితీ, అంగన్ వాడీ భవనాలను ఆయన ప్రారంభించారు. కొత్త దొనబండ తండాలో గ్రామపంచాయితీ, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. లాలితండాలో గ్రాపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. మేళ్ల చెరువు మండలం వేపల మాధవరంలో గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. చింతలపాలెం మండలం రేబల్లెలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఎర్రకుంట తండాలో గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. పులిచింతల ప్రాజెక్టు కాలనీ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చేయించి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సాగు నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇసు_న్నట్లు పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలు, బ్రిడ్జిలు, సబ్‌స్టేషన్లు, ఇళ్ల నిర్మాణం గతంలో చేపట్టినట్లు గుర్తు చేశారు. స్థానిక సంస్థలకు నిధుల పరంపర కొనసాగుతుందన్నారు. అమరారం లిఫ్టును 15 రోజుల్లో మరమ్మత్తులు పూర్తిగావించి అందు బాటులోకి తెస్తామన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించక ఇబ్బందులు ఎదు ర్కొన్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వివిధ పథకాల కింద హుజూర్‌నగర్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయించి ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. పేదలకు అండగా అభయహస్తమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో మంత్రికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కల్లుగీత వృత్తిదారులకిచ్చిన హామీలను అమలు చేస్తాం

### ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** కల్లుగీత వృత్తికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాలలో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మంత్రిని సంఘం ప్రతినిధులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.
ప్రతినిధిబృందాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న జీవో 560 అమలు ఎలా ఉందని మంత్రి అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సంఘం రాష్ట్ర నాయ కత్వంతో భేటి అయి అన్ని సమస్యల పరి ష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తరతరాల నుంచి ఏజెన్సీ ఏరియాలలో గ్రామాలలో గీతవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులు తమ సొసైటీలను రద్దు చేయడంతో పాటు ఉపాధి కోల్పోయారని, ప్రభుత్వం వృత్తి దారులకు ఇచ్చే సంక్షేమ పథకాలు వీరికి వర్తించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ఇదే అంశాన్ని ప్రస్తావించారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేసిన సొసైటీలను పునరు ద్ధరించడంతో పాటు సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని, ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా బెల్టుషాపులను పూర్తిగా తొలగించాలని, ప్రకృతి పానీయం కల్లును ప్రోత్సహించాలని మంత్రిని కోరారు.
ప్రతి సొసైటీకి చెట్ల పెంపకానికి 5ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని, 560 జీవో అమలు చేయాలని లేదా కొని ఇవ్వాలని, టిడిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 439 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించి తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వి.వెంకట నరసయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. కృష్ణస్వామిగౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్ తదితరులున్నారు.

## కాగితాలకే పరిమితమైన జీరో ఎఫ్ఐఆర్ అమలు

### హబీబ్‌నగర్ ఘటనలో వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు
### యువతి ఆత్మహత్యతో ఓ కుటుంబంలో విషాదం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** జీరో ఎఫ్ఐఆర్. రాష్ట్ర పోలీసు శాఖలో కొన్నేళ్లుగా వున్న ఈ విధానంపై అధికారులు, పాలకులు గొప్పలు చెప్పుకోవడానికే తప్ప ఆచరణలో బాధితులకు న్యాయం అందించలేకపోతోంది. ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసుల ఆలస్యం కారణంగా అనేక కుటుంబాల్లో విషాదం నెలకొనగా తాజాగా రెండు వారాలక్రితం హైదరాబాద్‌లోని హబీబ్‌నగర్ పరిధిలో ఓ యువతి అదృశ్యం ఘటన కూడా ఒక కుటుంబంలో తీరని శోకాన్ని నింపింది. ఈ తరహా ఘటనల్లో క్షేత్రస్థాయిలో వుండే పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నా ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూడడంలో విఫలమవుతున్నారు.
పోలీసుస్టేషన్‌కు బాధితులు వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేసినపుడు వీటికి సంబంధించిన నిజానిజాలు తెలుసుకుని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసులు కచ్చితంగా వ్యవహరించని పక్షంలో అనేక అనర్థాలు జరుగు తుంటాయి.
వెటర్నరీ వైద్యురాలైన యువతిని నలుగురు కామాంధులు కిడ్నాప్ చేయడంతో పాటు సామూహికంగా అత్యాచారం చేసి, శవాన్ని కూడా మరోచోటికి తరలించి దహనం చేయడం తెలిసిందే. 2019 నవంబర్‌లో జరిగిన ఈ దారుణం దేశవ్యాప్తంగా అందరిని కలచి వేసింది.
ఇక తాజా విషయానికి వస్తే హబీబ్‌నగర్ పరిధిలో నివసించే తహసీన్ అనే యువతి రెండు వారాల క్రితం ఇంట్లో నుంచి అదృశ్యమయ్యింది. దీనిపై ఆ యువతి సోదరుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆధార్‌కార్డు తేవాలని, ఇంకా వివరాలు కావాలని సవాలక్ష యక్షప్రశ్నలు వేయడంతో యువతి సోదరుడు వాటిని తెచ్చేసరికి మరింత సమయం గడిచిపోయింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు కావడంలో ఆలస్యం అయ్యింది. ఈలోపు ఆ యువతి మొయినాబాద్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. తన స్నేహితురాలు తనను విడిచి వెళ్లి పోవడంతో ఆ బాధతో తెహసీన్ బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనలో తెహసీన్ అదృశ్యం అయిన వెంటనే జిరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, యువతి సెల్‌ఫోన్ ఆధారంగా విచారణ చేసివుంటే ఆమెను కాపాడగలిగే అవకాశం వుండేది. ఆ సమయంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా వున్న ఇన్‌స్పెక్టర్ మరోచోట విధుల్లో వుండడం కూడా ఎఫ్ఐఆర్ నమోదు కావడానికి ఆలస్యం అయ్యిందని చెప్పాలి. ఎస్‌హెచ్‌ఓ పోలీసు స్టేషన్‌లో లేని సమయంలో విధుల్లో వుండే ఎస్ఐ ఫిర్యాదులపై వెంటనే ఎస్‌హెచ్‌ఓకు ఫోన్‌ద్వారా సమాచారం అందించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేబట్టాలి. ఎనిమిది గంటలపాటు విధుల్లో వుండాల్సిన సిబ్బంది రెండేసి గంటలపాటు వంతులవారీగా విధులు నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కారు. ఈ ఘటనలో ఎస్ఐపై వేటు పడగా, ఇన్ స్పెక్టర్, కానిస్టేబుళ్లకు తాఖీదులు అందాయి. ఈ తరహా ఘటనల్లో సామాన్యులే సమిధలవు తున్నారనేది కాదనలేని నిజం. తాజా ఘటన తరువాతైన ఉన్నతాధికారులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారో? లోదో? చూడాల్సి వుంది.

## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు

### త్వరలోనే అమల్లోకి : మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** జనగామ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయనుంది. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే జనగామ జిల్లా పేరును మార్చి సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ హామీ అమలు దిశగా అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా ఇటీవల రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర కలుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు తక్షణమే సర్దార్ సర్వాయి పాపన్న పేరు ను పెడతామనీ, ఆ దిశగా ప్రభుత్వం కార్యాచరణను ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు. త్వరలోనే జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారనుంది.

## కేన్సర్ స్క్రీనింగ్ కేవలం బసవతారకం ఆస్పత్రిలోనే

### సంస్థ అధినేత నందమూరి బాలకృష్ణ



మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ బస్‌ను ప్రారంభిస్తున్న సినీనటుడు నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ప్రత్యేకంగా మొబైల్ స్క్రీనింగ్ బస్‌ను ఏర్పాటు చేసిన ఏకైక సంస్థ బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి మాత్రమేనని సినీ హీరో, సంస్థ అధినేత నందమూరి బాలకృష్ణ అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించ డానికి వీలుగా ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసర్చ్ ఇనిస్టి ట్యూట్ అత్యాధునిక హంగులతో నెలకొల్పిన 'మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ బస్'ను ఆదివారం ప్రారంభించింది. బస్ నిర్మాణానికి అవసరమైన రూ.1.50 కోట్ల నిధులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమం కింది ఆర్థిక సహాయాన్ని అందించారు. బస్ సదుపాయాన్ని నందమూరి బాలకృష్ణ, బ్యాంక్ సీజీఎం రాజేశ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించి ప్రసంగించారు. రోటరీ క్లబ్, పలు ఇతర దాతలు అందించిన సహాయంతో ఈ బస్ రూపొందిం చడం జరిగిందని, పలు కారణాల చేత భయంతోనో, బిడియంతోనో, అవగాహన లేకనో పలువురు ఇబ్బందులున్నా పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రారని వివరించారు. అలాంటి వారి ఇంటి వద్దనే స్క్రీనింగ్ చేయడం ద్వారా వ్యాధిని త్వరగా గుర్తించి సరైన చికిత్స అందించి వారిని బ్రతికించుకోవచ్చన్నారు. ఈ బస్‌లో అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌రే, మెమోగ్రఫీ, అల్ట్రా సౌండ్ యంత్రాలతో పాటు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చేయవలసిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించే సదుపాయాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పరీక్షా ఫలితాలు కూడా వెనువెంటనే అందించేలా అత్యాధునిక సదుపాయాలను ఈ బస్‌లో ఏర్పాటు చేశారు. బ్యాంక్ సీజీఎం రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్‌బిఐ సామాజిక బాధ్యతగా వివిధ కార్యక్రమాలను చేయడానికి ముందుం టుందన్నారు. ఎపి, తెలంగాణలో తమకు 1177 శాఖలు న్నాయని, బసవతారకం సంస్థ 1177 క్యాంపులు చేశాయని చెప్పడం యాధృ చ్ఛికమైన అంశమే అయినా రెండు సంస్థలు కలిసి ముందుకు సాగడానికి సాను కూలమైన సంకేతాలుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికోటేశ్వరరావు, కేన్సర్ ఇన్స్‌టిట్యూట్ సీఈవో డాక్టర్ కె.కృష్ణయ్య, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, బ్యాంక్ డీజీఎం జితేంద్ర కుమార్‌శర్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు జెఎస్ఆర్.ప్రసాద్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టిఎస్.రావు, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో పెరుగుతోన్న హిందూత్వభావాలు

### భౌతికవాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విప్లవకారులదే
### లెనిన్ రచనల్లో వీటికి సమాధానాలున్నాయి
### లెనిన్ శతవర్ధంతి సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు




ప్రసంగిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షో భం లేని కష్టజీవుల రాజ్యం రావాలనీ, ఆ దిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మార్క్సిస్టు మహోపాధ్యా యుడు లెనిన్ శతవర్ధంతి సభ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు టి.జ్యోతి అధ్యక్షతన జరిగింది. సభలో పాల్గొన్న బీ.వీ.రాఘవులు మాట్లా డుతూ నాటి పరిస్థితుల్లో లెనిన్ చెప్పిన విషయాలు, సమాజన్ని ప్రపంచ దేశాల్లో నడిపించాలనే ప్రజా ఉద్యమాలకు విప్లవోద్యమాలకు మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. సమాజాన్ని పురోగమనంవైపు నడిపించాలనే వారికి ఇప్పటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. లెనిన్ సమాజాన్ని అనేక విషయాలను అనేక విధాలుగా అధ్యయనం చేశారని, సైద్ధాంతిక మార్పు, ఎంగెల్స్ సిద్ధాంతాలను మరింత అభివృద్ధి చేశారని అన్నారు.
రాజకీయ, సామాజిక, విద్యాతదితర అన్ని వ్యవస్థల్లో భావవాదం ఇమిడి ఉంటుందని, అందుకే దాన్ని నిలవరించే విప్లవకారులుండాలని, అందుకు తగిన ప్రచారం నిర్వహించాలన్నారు. కాలం మారుతున్నా కొద్ది కొత్తకొత్త సవాళ్ళు ముందుకు వస్తుంటాయని, వాటికి అనుగుణంగా మన ఆలోచనలు కూడా మారాలని అన్నారు. నేడున్న పరిస్థితుల్లో భావజాల రంగాన్ని పెట్టుబడిదారులఉ తమ గుప్పెట్లో పెట్టుకున్నారని, ప్రపంచాఅన్నంతా ఇప్పటికే గుత్తాపెట్టుబడి దారివర్గం నియంత్ర చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, చెరుపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యుటేషన్ల రద్దుకు సర్వం సిద్ధం

**పారదర్శకంగా సర్కార్ చర్యలు**
**వెంటనే ఉత్తర్వుల జారీకి రంగం సిద్ధం**
**జిఎడికి చేరిన జాబితా**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** పారదర్శక పాలన దిశగా ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతున్నది. కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులు ముగిసిన తర్వాత అన్ని శాఖలలో కిందిస్థాయిలో ఉద్యోగులనుంచి ఉన్నతస్థాయిలో అధికారుల దాకా వివరాలను రెడీ చేస్తున్నది. అన్ని ప్రభుత్వ శాఖల్లో రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపులకు చెక్, అక్రమ డిప్యుటేషన్ల రద్దుకు సర్వం సిద్ధమవుతోంది. గత ప్రభుత్వంలో ఇలా రీఅపాయింట్‌మెంట్ పేరుతో 1049 మంది ఉద్యోగులు పాతుకుపోయారని, రిటైర్ అయ్యాక పదవుల్లో కొనసాగుతున్న తీరుపై లెక్కలు సేకరించిన ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోనుండగా, ఇదే క్రమంలో డిప్యుటేషన్ల పేరుతో తిష్టవేసిన వారిని గుర్తించింది. ఇలా వీరందరికీ గడచిన పదేళ్లుగా వేతనాలు, ఇతరత్రా చెల్లింపులపై ఖజానానుంచి వివరాలను సేకరించింది. అన్నిఇ డిపార్ట్‌మెంట్లు, విభాగాలు, కార్పొరేషన్లు, ఏజెన్సీలు, తదితరాలనుంచి ప్రభుత్వానికి వివరాలు చేరడంతో పదవీ విరమణ ఉద్యోగులు ఇంటిదారి పట్టనున్నారు. ఈ నెలలో వీరిని ఇంటికి పంపేందుకు ప్రభుత్వం కీలక చర్యలు రెడీ చేస్తోంది.

ఇక అవినీతికి అడ్డాగా మారిన డిప్యుటేషన్ల వ్యవహారంపై కూడా ప్రభుత్వం చర్యలకు నిర్ణయించింది. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో మినహా ఏ ఇతర సందర్భాల్లోనూ డిప్యుటేషన్లకు అనుమతులు లేకుండా చేయాలని ఉన్నతస్థాయిలో నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఏ శాఖ అధికారులు, ఉద్యోగులు అదే శాఖలో విధులు నిర్వహించాలని, ఇతర శాఖల్లో డిప్యుటేషన్ల పేరుతో చేరవద్దని ప్రభుత్వం స్పష్టం చేయనుంది. ఈ నేపథ్యంలో డిప్యుటేషన్ల లెక్కలు తీస్తోంది. అన్ని శాఖలు, విభాగాలు, కార్పొరేషన్లు, ఇతర సెక్షన్లలో వివరాలను కోరింది. తాజాగా ట్రాన్స్‌పోర్టు శాఖలో డిప్యుటేషన్లు, ఓడీలను రద్దు చేసినట్లుగా అన్నిఇ శాఖలకు ఆదేశాలు ఇదే రీతిలో జారీ కానున్నాయి. మొత్తంమీద రాష్ట్రవ్యాప్తంగా 1000కిపైగా అధికారులు, ఉద్యోగులు అయిదేళ్లకు మించి డిప్యుటేషన్లలో ఉన్నారు. వీరిని త్వరలో సొంత శాఖలకు పంపించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు వీలుగా జీపీడి ఫైల్‌ను సిద్ధం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేయడంతో నిర్దిష్ట ఫార్మాట్‌లో వివరాలు చేరుతున్నాయి. దీంతో గత ప్రభుత్వంలో తమకు అనుకూలంగా ఇతర శాఖల్లో డిప్యుటేషన్ల పేరుతో వ్యవహారాలు నడిపిన పలువురు ఆందోళనకు గురవుతున్నారు. వీరు తప్పనిసరి పరిస్థితుల్లో సొంతశాఖలకు చేరనున్నారు.

తాజాగా వెలుగు చూస్తున్న లెక్కలు అధికారులను నివ్వెర పరుస్తున్నాయని తెలుస్తోంది. అన్నిఇ శాఖలలో 14వేలకుపైగా ఉద్యోగులు డిప్యుటేషన్లలో ఉన్నారని సమాచారం. అందరికీ వెసులుబాటు, ఇతర ప్రయోజనాలే లక్ష్యంగా హైదరాబాద్‌ను ఎంచుకుని 8వేల మంది వివిధ పైరవీలు, తమవారి అండదండలతో డిప్యుటేషన్లలో కొనసాగుతున్నారని వెల్లడైంది. దీంతో ఈ దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. అందరూ హైదరాబాద్ కావాలంటే మారుమూల ప్రాంతాల్లో విధినిర్వహణకు ఎవరూ ముందుకురారని భావించిన ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు అందరిని సమన్వయం చేసేలా యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా పలువురు మంత్రుల వద్దకు వచ్చిన వ్యక్తిగత సహాయకుల డిప్యుటేషన్లను పరిశీలిస్తోంది. ఎక్కువగా విద్యాశాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు డిప్యుటేషన్లలో ఉన్నారనిసహకార శాఖలో కూడా ఇదే వ్యవహారం ఎక్కువగా ఉందని గురినంతచారు. ఆ తర్వాత మున్సిపలన అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ, పరిశ్రమలు, పీఆర్, ఆర్థిక, ప్రణాళిక,, కమర్షియల్ టాక్సెస్, టూరిజం, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలలో డిప్యుటేషన్లు ఎక్కువగా ఉన్నాయని గుర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డి విదేశాలనుంచి రాగానే నిర్ణయం వెలువడనుంది. ఈనెలలోనే ఉత్తర్వుల జారీ దిశగా కార్యాచరణ మొదలైంది. జీఏడికి చేరిన జాబితాను సీఎస్‌కు అందజేశారు. సీఎం నిర్ణయంతో ఏకకాలంలోనే అవన్నీ రద్దు కానున్నాయి. సుదీర్ఘకాలంగా డిప్యుటేషన్ల పేరుతో ఇతర శాఖల్లో తిష్ట వేసిన వారి వివరాలు అందడంతో వారిపై సర్కార్ నజర్ పెట్టింది. 4వేలమంది అధికారులు, 14వేల మంది సిబ్బంది ఒక్క దెబ్బతో సొంత శాఖల్లో జాయిన్ కానున్నారు. ఇప్పటికే ఆయా అధికారులు, ఉద్యోగులకు ప్రభుత్వ కార్యాచరణ వివరాలు తెలియడంతో అయోమయంలో ఉన్నట్లు చెబుతున్నారు.

## అధికారులు జవాబుదారీగా ఉండాలి

**క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించండి**

**సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**




**ఖమ్మం, జనవరి 21, ప్రభాతవార్త:** అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పేర్కొన్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు జబాబుదారీతనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవల అందించి ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు 24+7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునః ప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యతప్రమాణాలతో అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్‌లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, పెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్‌గూడెంలో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పీ మంజూరు పనుల పురోగతిపై నివేధిక సమర్పించాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలోవ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. సమావేశంలో అదను కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, వివిధ శాకల అధికారులు పాల్గొన్నారు.




## అలరించిన శ్రీరామ గానామృతం

**సుశీల్ మనాక్సియా నివాసంలో అపూర్వగురు, అరుణ్‌దత్‌జీ కచేరీ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** అంతా రామమయమే... అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా దేశంలో ప్రతిఇంటా ప్రజలు శ్రీరామకీర్తనలు ఆలపి స్తున్నారు. శ్రీరామ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఆదివారం సాయంత్రం సుశీల్ మనాక్సియా కుటుంబం తమ నివాసంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రముఖ గాయనీ అపూర్వగురు (సోదరి), ప్రముఖ గాయకుడు అరున్ దత్‌జీ (సోదరుడు) రామ కీర్తనలు, భజనలు ఎంతో భక్తి పారవశ్యంతో ఆలపించారు. ఈ కార్యక్రమానికి వార్త సిఎండి, మాజీ ఎంపి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ కుటుంబసభ్యులు హాజరయ్యారు. ఇంకా పెద్దఎత్తున కుటుంబాలు, వందల సంఖ్యలో భక్తులు హాజరై శ్రీరామ కీర్తనలు, భజనలు విని భక్తిలో మునిగిపోయారు. ఈ భజన కార్యక్రమానికి ఠాకూర్ హరిజీత్‌సింగ్ తబల వాయించగా, ఉమర్‌ఖాన్ కీబోర్డు మోగించారు.

## కృష్ణానది ప్రాజెక్టులు అప్పగింతపై సుప్రీంను ఆశ్రయించనున్న జలశక్తి శాఖ

**హైదరాబాద్, జనవరి 21,ప్రభాతవార్త :** కృష్ణానదిపై ఉన్న శ్రీశైలం,నాగార్జునసాగర్‌తో పాటు ఇతర ప్రాజెక్టులు కృష్ణా నది యాజమాన్య బోర్డుకు అప్పగించడానికి ఏదైనా రాష్ట్రం వ్యతిరేకిస్తే కేంద్రజలశక్తి శాఖ సుప్రీంను ఆశ్రయించాలని నిర్ణయించింది. ఆతరువాతనే ఢిల్లీలో ఇటీవల బుధవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో కేంద్ర జలశక్తి శాఖ సమావేశమైంది. నెల రోజుల్లో కృష్ణాపై ఉన్న ఔట్‌లెట్స్ అప్పగించాలని ఈ సందర్భంగా కేంద్రజలశక్తి శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు తెలంగాణ అధికారులు కూడా అంగీకరించినట్లు మినిట్స్‌లో కేంద్రజలశక్తి శాఖపేర్కొంది. తెలంగాణ అధికారులు ఈ విధమైన నిర్ణయాన్ని అంగీకరించలేదని కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న తెలంగాణ మంత్రులు ముఖ్యంగా సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఖరాఖండిగా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని జగన్ ప్రభుత్వం ఎప్పటి నుంచో శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు కృష్ణా యాజమాన్య బోర్డుకు అప్పగించి, ఆపరేషన్ ప్రోటోకాల్ తేల్చి, వాటి నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తోంది.

కేంద్రజలశక్తి నిర్ణయం ఆ దిశగా వెలువడటంతో జివో ను కూడా దానికి అనుగుణంగా జారీ చేసి గెటిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి మొదటి వారం ఢిల్లీలో కృష్ణా గోదావరి బోర్డులు జాతీయ డ్యాం సేఫ్టీ అథార్టీ, పోలవరం ప్రాజెక్టు అథారిటి తదితర సంస్థల అధికారులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి కృష్ణాబోర్డు ఉమ్మడి ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని కేంద్ర జలశక్తి కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్ళారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన ఏడు నాగార్జున సాగర్‌కు చెందిన ఎనిమిది ఔట్‌లెట్లను కృష్ణాబోర్డుకు రెండు రాష్ట్రాలు అప్పగించాలని కేంద్రజలశక్తి అధికారులు కోరుతున్నారు.

ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం మొండికేస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించాలని కృష్ణా బోర్డుకు కేంద్రజలశక్తి శాఖ అధికారులు సలహా ఇచ్చారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం ఔట్‌లెట్ల అప్పగింతకు ఒప్పుకోవడంతో సున్నితంగా ఈ వ్యవహారం సాగిపోతుందని అంతా భావించారు. అయితే తెలంగాణ ప్రభుత్వంయు టర్న్‌తీసుకోవడంతో ఇక సుప్రీంలో వాజ్యం వేయాలని నిర్ణయించారు. కృష్ణారివర్ యాజమాన్య బోర్డు కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు కూడా చేస్తున్నట్లు తెలిసింది.

## నేటి నుంచి హైకోర్టు కొత్త పనివేళలు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు ) పని గంటలు మారాయి. మారిన పని వేళలు సోమవారం నుంచి అమలులోకి వస్తాయి. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం పూట 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు కోర్టులు పని చేస్తాయి . 1.30 గంటల నుంచి 2.15 గంటల వరకు మధ్యాహ్న భోజనానికి విరామం ఉంటుంది. తిరిగి 2.15 గంటలకు మొదలై 4.15 గంటల వరకు కోర్టులు పని చేస్తాయి.

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

**జిఎంఆర్ కస్టమర్ కేర్‌కు విదేశం నుంచి వచ్చిన ఫోన్**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఆదివారం సాయంత్రం ఈ విమా నాశ్రయాన్ని నిర్వహించే జిఎంఆర్ సంస్థ కస్టమర్ కేర్‌కు విదేశం నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి విమానాశ్రయంలో బాంబు పెట్టామని, ఇది త్వరలో పేలుతుంద ని హెచ్చరించాడు. దీనిపై వెంటనే అప్రమత్తమైన జిఎంఆర్ కస్టమర్ కేర్ అధికారులు పోలీసులతో పాటు విమానాశ్రయ భద్రతను పర్యవేక్షించే సిఐఎస్ఎఫ్ అధికారులకు సమాచారం అందించారు. వారు వెంటనే విమానాశ్రయంలో గాలింపు చేబట్టి ఎలాంటి బాంబు లేదని తేల్చారు. కాగా విమానాశ్రయానికి బాంబు బెదిరింపు హెచ్చరిక చేసిన విదేశీయుడి గురించి పోలీసులు ఆరా తీయసాగారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

**స్పీకర్‌కు ఎమ్మెల్సీ కవిత వినతి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతీరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆధునిక భారత దేశంలో పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా మహాత్మా .జ్యోతీరావు పూలే కృషి చిరస్మరణీయమన్నారు. ఈ మేరకు కవిత ఆదివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అణగారిన వర్గాలు,మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడుతూ ఈ దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన ఆద్యులని కొనియాడారు. వివక్షకు గురైన వర్గాల గుడిసెల్లో అక్షర దీపాలు వెలిగించిన కాంతిరేఖ పూలే అని పేర్కొన్నారు.

## తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు

**టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటైన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగలేదనీ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలే ఇందుకు కారణమని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ముందైతే నిరంకుశ పాలన పోయింది, ప్రగతి భవన్ చుట్టూ కంచలు పోవడమంటే మన ఇంటి చుట్టూ కంచెలు పోయినట్లు భావించారని పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడి ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో తెలంగాణ విభజన హామీల అమలు, కేంద్ర ప్రభుత్వ వివపక్షపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ కేంద్రం వెనుకబడిన రాష్ట్రానికి అందించాల్సిన సాయం అందించలేదనీ, హార్టికల్చర్ యూనివర్సిటీ, వరంగల్‌లోని కోచ్ ఫ్యాక్టరీలో గానీ రాలేదనీ, కేంద్రం చూపుతున్న ఈ వివక్ష ధరణి నశించాలని పేర్కొనారు. 2023 ఎన్నికల్లో సాధించిన విజయం యావన్నంది తెలంగాణ ప్రజానీకం సాధించిన విజయమన్నారు. ఈ ప్రజాస్వామిక స్ఫూర్తిని కొనసాగించాలనీ, ఇందుకో ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఖ్యలు కీలక పాత్ర పోషించాలాన్నరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినప్పుడు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను సాధించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గోరంగా విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం కేంద్రంతో కొట్లాడలేక పోయిందనీ, ఎవరు మాట్లాడినా నోళ్లు మూయించారని పేర్కొన్నారు. ప్రొ.హరగోపాల్ మాట్లాడుతూ ఇవ్వాళ తెలంగాణ ఒక ప్రజాస్వామిక వాతావరణమనీ, తెలంగాణ ఇప్పుడే వచ్చిందా అనే ఫీలింగ్ కలుగుతుందన్నారు.

## రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ఓర్వలేని మాజీమంత్రి కెటిఆర్

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణకు పెట్టుబడులు వస్తే కెటిఆర్ ఓర్వలేక పోతున్నాడని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం అసెంబ్లీ వద్ద మీడియాతో మాట్లాడుతూ దావోస్ పర్యటకు వెళ్లిన ముఖ్యమంత్రి 40వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారని తెలిపారు. కెటిఆర్ కరెంటు బిల్లులు కట్టొద్దని ఏ హక్కుతో చెపుతారని ఆయన నిలదీశారు. మేం హామి ఇచ్చాం అది మేం నెరవేర్చుతాం అని అన్నారు. ఆదాని ఎలా పెట్టుబడులు పెడితే మీకు ఏం నొప్పి అదాని అక్రమార్కుడైతే మేం దూరం పెడుతాం కదా అని ఆయన అన్నారు. కాళేశ్వరం కుంగుబాటుకు కెసిఆర్ నైతిక బాధ్యత వహించాలి మీ దనదాహంకు కాళేశ్వరం ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు.

ప్రాంతం వాళ్ళు ద్రోహం చేస్తే పాతరేస్తామనే కాళోజి నారాయణ వ్యాఖ్యను ప్రామాణికంగా తీసుకొని రేవంత్ లండన్‌లో వ్యాఖ్యలు చేశారని అందులో తప్పేముందని అన్నారు. కెసిఆర్ కమీషన్ కక్కుర్తితో అప్పుల కుప్పగా రాష్ట్రం చేశారని ఆయన దుయ్యబట్టారు.

## ప్రమాదవశాత్తు గోతిలోపడి ఇద్దరు విద్యార్థులు మృతి

**సత్తుపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామంలోని హరిజన వాడకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రమాద వశాత్తు గోతిలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. హరిజనవాడకు చెందిన మహేష్, నాగమణి దంపతుల కుమారుడు కోలా సిదార్ద (11) ఐదవతరగతి, ఇస్రం శ్రీను, గంగ దంపతుల కుమారుడు ఇస్త్రం వికాష్ (9) మూడవ తరగతి చదువుతున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో వీరు బాతుపిల్లతో ఆడుకుంటూ సమీపంలో ఉన్న నీటితో నిండి ఉన్న గోతిలో పడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పిల్లలు ఇద్దరిని చూసి మృతి చెందినట్లు చెప్పారు.

**కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే**

కాకర్లపల్లి గ్రామంలోని హరిజన వాడకు చెందిన కోలా సిద్దార్ధ,,ఇస్రం వికాష్ అనే ఇద్దరు విద్యార్థులు ప్రమాద వశాత్తు గోతిలో పడి మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు వారి స్వగృహాలకు వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న పిల్లలు ప్రమాద వశాత్తు మృతి చెందడం పల్ల ఎమ్మెల్యే డా. రాఘమయి తీవ్ర మనస్థాపం చెందారు. నిరుపేద కుటుంబాలైన వీరికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తానని చిన్నారుల తల్లిదండ్రులతో అన్నారు.

# 'హోదా' సాధనలో ఎపి సర్కార్ విఫలం



ఆదివారం విజయవాడలో షర్మిలకు నియామకపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేతలు

**జగన్, చంద్రబాబు ఇద్దరూ ఎపి ప్రయోజనాలు తాకట్టు పెట్టారు**
**రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే వైఎస్ ఆశ**
**పిసిసి చీఫ్‌గా ప్రమాణం చేసిన షర్మిల**
**ఆమె కాన్వాయ్‌ని అడ్డుకొన్న పోలీసులు**
**24న ఇచ్ఛాపురం నుంచి షర్మిల పర్యటనలు**

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో విఫలమైందని పిసిసి అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.ఈ విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వం,ఇప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకో లేదని వ్యాఖ్యానించారు.గత,ప్రస్తుత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ, టిడిపి దొందూ దొందనేని,ఇవి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మలన్నారు. విజయ వాడలో ఆదివారం ఆమె కానూరులోని ఓ ప్రత్యేక సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పిసిసి అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి షర్మిల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపైన, విపక్షం తెలుగుదేశంపైన ఘాటుగా విరుచుకుని పడ్డారు. ప్రత్యేక హోదా విషయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు, ప్రస్తుతముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు రావడంతో పాటు పన్ను రాయితీలు లభిస్తాయన్నారు.యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. దాన్ని తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారన్నారు.హోదా కోసం చంద్రబాబు ఎప్పుడైనా ఉద్యమం చేసారా?, ఉద్యమించే వాళ్లను జైల్లో పెట్టారన్నారు.జగన్ ప్రతపక్షనేతగా ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం నిరాహారదీక్షలు కుడా చేసారు.సిఎం అయిన తచువాత జగన్ ఒక్కసారైనా నిజమైన ఉద్యమం చేసారా అన్నారు. రాజధాని అమరావతిని చంద్ర బాబు పూర్తి చేయలేదు.జగన్ మూడు రాజధా నులని చెప్పి ఒక్కటీ చేయలేదన్నారు. రాజధాని ఏదంటే ఇప్పుడు ఏమీ అర్ధంకాని పరిస్దితి. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలోనే పోలవరం ప్రాజెక్టు కుడి,ఎడమ కాల్వల పనులు పూర్తి అయ్యాయి,చంద్రబాబు వచ్చి చేసిందేమీటీ? ఇప్పటి ప్రభుత్వం ఏమీ చేస్తుందన్నారు.అప్పులేని రైతు ఉన్నాడా,రైతులు ఆత్మహత్యలు చేసుకుం టుంటే ఎవ్వరు పట్టించుకునే వారెవ్వరు అన్నారు. విదేశాల్లోని నల్లధనం తీసుకుని వస్తామన్న భారతీయ జనతా పార్టీ హామీ ఏమైందన్నారు.22 మంది వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీలు,ముగ్గురు తెలుగు దేశం పార్టీ ఎంపీలు కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ చేతుల్లో ఉన్నారన్నారు.ఆ పార్టీ ఏం చెబితే అది చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న అప్పు రూ.లక్షకోట్లు,చంద్రబాబు రూ.రెండు లక్షల కోట్లు చేస్తే, ప్రస్తుతం సీఎం జగన్ ప్రభుత్వం భారీగానే అప్పులు చేసిందన్నారు. కార్పోరేషన్ రుణాలు ఇతర బకాయిలన్ని కలిపితే రూ.10లక్షల కోట్లు అప్పుల భారం రాష్ట్రంపై ఉందన్నారు.ఇంత అప్పు చేసినా రాష్ట్ర అభివృద్ది జరిగిందా? అని భూతద్దంలో వెతికినా కనిపించద న్నారు. రాష్ట్రానికి రాజధాని ఉందా? విజయ వాడలో కనీసం ఒక మెట్రో అయినా ఉందా?ఈ పదేళ్లలో కనీసం 10 పరిశ్రలు వచ్చాయా? రోడ్డు వేసుకోవడానికి కూడా నిధుల్లేని పరిస్థితి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి కుడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి అన్నారు.దేనికి డబ్బులేదు, అభివృద్ధి జరుగడం లేదు,దళితులపై దాడులు మాత్రం పెరిగాయి,ఎక్కడ చూసినా ఇసుక అక్రమ తవ్వకాలు,దోపిడి జరుగుతున్నాయన్నారు.అధికార పార్టీయే కాదు,విపక్షం అక్రమాలు చేస్తుందన్నారు. దేశంలో భారతీయ జనతాపార్టీ లౌకిక రాజ్యం ఉనికి లేకుండా చేస్తోందన్నారు.రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్న తన తండ్రి ఆశయాన్ని నేరవేరుస్తామన్నారు.అంతకు ముందు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను స్వీకరించిన షర్మిల ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకు న్నారు. ఎనికేపాడు దగ్గర కాంగ్రెస్ పార్టీ ర్యాలీగా వెళ్తున్న వాహనాలను దారి మళ్లించారు.దాదాపు 20 నిమిషాల పాటు రోడ్డు మీదనే షర్మిల కారును పోలీసులు నిలిపివేసారు.దీంతో తమ పార్టీ వాహనాలను డైవర్ట్ చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీతో పాటు,పలువురు కార్యకర్తలు రోడ్డు మీద బైఠాయించి ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సంగతి తెలిసి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బందురు- విజయవాడ రోడ్డుపై రాస్తారోకు చేరారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుం దని షర్మిల తీవ్ర ఆరోపణలు చేసారు.చివరికి కాన్వాయ్ ముందుకు సాగింది.ఈ పరిణామాల నడుమ ఆంధ్రరత్నభవన్‌కు షర్మిల చేరుకున్నారు. పిసిసి చైర్మన్ బాధ్యతలను స్వీకరించి పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 24 నుంచి రాష్ట్ర పర్యటనను ఇచ్ఛాపురం నుంచి ప్రారంభిం చాలని నిర్ణయించారు.

## అరచేతిలో న్యాయస్థానాల సమాచారం

**అందుబాటులోకి ఇ-కోర్ట్స్ యాప్**

**మున్సిఫ్ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు మొబైల్‌లోనే**

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ఇంటర్నెట్ ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చిన విషయం తెలిసిందే ...ఈ సౌకర్యం భారత న్యాయవ్యవస్థను సైతం అరచేతిలోకి తెచ్చింది. అభివృద్ధి చెందిన దేశాల సరసన మన న్యాయవ్యవస్థ నిటారుగా నిలిపేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ ) డివై చంద్రచూడ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. సిజేఐ చొరవతో చిన్న పట్టణాలలో ఉండే మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు నుంచి దేశరాజధాని ఢిల్లీలో ఉన్న సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణల వివరాలను ఇంటివద్దే కూర్చుని తెలుసుకునే సౌకర్యం ప్రజలకు అందుబాటులోని వచ్చింది. అందుకు మన వద్ద మొబైల్ ఉంటే చాలు. కేసుల ఫైలింగ్, విచారణ ప్రక్రియతో పాటు ఇతర సమాచారాన్ని తెలుసుకునేందుకు సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేకంగా ఈ - కోర్ట్స్ సర్వీసెస్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయస్థానాలు, పోలీస్ , ప్రభుత్వ సంస్థలు, సమాచారం తెలుసుకోవాలని అనుకునే వారు కోర్టులకు వెళ్లకుండానే ఈ యాప్ ద్వారా తెలుసుకునే వీలుంది. రోజు వారీ కేసు నంబర్, ఫైలింగ్ సంఖ్య, కక్షిదారుల పేరు, ఎఫ్ఐఆర్ సంఖ్య, న్యాయవాదుల వివరాలు, చట్టాలు, కేసుల వివరాలు, కేసుల చరిత్ర, రోజువారీ చర్యలు, వ్యాజ్యాల జాబితా, తీర్పులను కూడా ఈ అప్లికేషన్‌తో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇతర అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేసుకున్న విధంగానే అండ్రాయిడ్ ప్లే స్టోర్ లేదా ఐపాడ్, ఐఫోన్స్‌లోనైతే యాప్ స్టోర్‌ని ఉపయోగించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆరు భారతీయ భాషలలో ప్రస్తుతానికి ఈ యాప్ అందుబాటులోని వచ్చింది. దశల వారిగా ఇతర భాషలకు కూడా అందుబాటులోకి తెచ్చేందుకు సుప్రీంకోర్టు కృషి చేస్తోంది. హిందీ, తెలుగు, కన్నడ, తమిళం, మరాఠీ, గుజరాతీ భాషలలో ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకునే వీలుంది. ఒక న్యాయవాది పేరుతో ఎన్ని కేసులు ఉన్నాయి...పరిష్కారం కాని కేసులెన్ని ? కానీ, న్యాయవాది బార్ కోడ్‌ను ఉపయోగించి సమాచారం తెలుసుకోవచ్చు.

# అల్లు స్నేహలతారెడ్డి ముచ్చట్లు

వ్యాపార రంగాల్లో ఎపుడూ ముందుండే అల్లు కుటుంబం నుంచి అల్లు స్నేహరెడ్డి స్థాపించిన షికాబు9 సంస్థ నిర్మిసునతన్న ఫైర్‌ప్లే కార్నివల్సీ శనవారం వెబ్ కన్వెక్షన్‌లో నిర్వహించారు.. ఈ ఫ్యామిలీ కార్నివాల్ గ్రాండ్‌గా చేయటం కోసం షికాబు సంస్థ టాప్ స్టిచ్ సంస్థతో జతకట్టింది. ఈ కార్నివాల్‌లోకి ముఖ్య తారాగణంగా నటిస్తున్నారు. ఈసందర్భంగా



అల్లు అర్జునన మాట్లాడారు.. పుష్క షూట్‌లో మధ్యలో నఉంచి వచ్చానని, ఈ ఫైర్ ప్లై కార్నివాల్ ఇంత ఘనంగా ఏర్పాటుచేసిన అల్లు స్నేహారెడ్డి, నాగురెడ్డి , స్మిత రెడ్డికి అభినందనలు అని తెలిపారు., ఈ కార్యక్రమానికి మంచి సపోర్ట్‌చేసిన అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు.

# ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్ ప్రారంభం

ఏషియన్ సినిమాస్ చాలా అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి అధునాతన టెక్నాలజీతో స్క్రీన్స్‌ని తీసుకురావటం చాలా ఆనందంగా ఉంది.. మా హనుమాన్ చిత్రంతో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రారంభం కావటం సంతోషంగా ఉందని దర్శకుడు ప్రశాంత్ వర్మ అనాననరు. ఆర్సీపురంలోని ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్‌ను హనుమాన్ టీం ఘనంగా ప్రారంభించింది. హనుమాన్ చిత్ర దర్శకుడుప్రశాంత్ వర్మ హీరో తేజ సజ్జా నిర్మాత కె.నిరంజన్ రెడ్డితోపాటు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యర్నేని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దర్శకుడు ప్రశాంత్‌వర్మ మాట్లాడుతూ, మా హనుమాన్ చిత్రంతో ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్ ప్రారంభం కావటం సంతోషంగా ఉందనాననరు. ఏషియన్ సినిమాస్ చాలా అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటానికి అధునాతన టెక్నాలజీతో స్క్రీన్‌ని తీసుకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఏషియన్ సునీల్ గారు లాంటి వారు




ఉండటం అనేది ఫిల్మ్‌మేకర్‌గా అదృష్టంగా భావిస్తున్నామన్నారు., సినిమాను ఇంత అద్భుతంగా ప్రోత్స హిస్తున్న సునీల్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, హనుమాన్ చిత్రానికి ప్రేక్షకులు చూపిస్తుననన అసాధారణమైన ప్రేమకు కృతజ్ఞతలు అన్నారు. హనుమాన్ సినిమాతోన ఈ ఏషియన్ వైష్ణవి మల్టీప్లెక్స్ ప్రారంభం కావటం ఆనందంగా ఉంద న్నారు. ఇది మాకు, థియేటర్స్‌వారికి ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు.. కార్యక్రమంలో సునీల్ నారంగ్, భరత్ నారంగ్, జ్యేష్ట నారంగ్, మైత్రీ మూవీ మేకర్స్ యలమంచిలి రవిశంకర్, శశి, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# 'గేమ్ స్టార్ట్' చేశాం... ప్రేక్షకులే గెలిపించాలి..

గీతాంజలి,నేహాసోలంకి నటించిన చిత్రం గేమ్ ఆన్... సీనియర్ నటులు మధుబాల, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ ఇంగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దయానంద్ దర్శకత్వంలో రవి కస్తూరి నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈమూవీ ఫిబ్రవరి 2న విడుదలకానుంది. ఈసందర్భంగా శనివారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది. దక్కకుడు దయానంద్ మాట్లాడుతూ, కమర్షియల్ స్క్రిప్ట్‌ను రా అండ్ రస్టిక్‌గా చిత్రీకరించారు.. ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుం




దన్నారు. ఈ గేమ్‌ను ఎవరు ఆడిస్తున్నారు.. అనే అంశాలతో గేమ్ ఆన్ సినిమా తెరకెక్కింది.. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి. కచ్చితంగా మాసినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇస్తుందనాననరు. కార్యకమంలో ఆదిత్యమీనన్, నేహా సోలంకి, గీతానంద్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: ఆలియాభట్

# అయోధ్య రాముడికి 'మిషన్ సి 1000' పాట అంకితం

అయోధ్య రామమందిరరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న నేపథనయంలో శ్రీరామచంద్ర భగవానుడికి అంకితం ఇస్తూ ఎస్‌వి క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన 'మిషన్ సి 1000' సినిమా యూనిట్ శ్రీరాముడి పాటను విడుదల చేసింది.. బిజెపి గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఉమమహేంద్ర ఆవిష్కరించారు.. సంగీత దర్శకుడు శ్రీధర్ ఆత్రేయ ఈ సంగీతం



అందించారు.. రాముడి పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు.. తేజేశ్వర్ దర్శకత్వంలో తెరకెక్కు తున్న ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. అన్ని పనులు పూర్తిచేసి మార్చిలో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తేజేశ్వర్ తెలిపారు. ఈసినిమాలో తేజేశ్వర్, ప్రజ్ఞ నయన్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రంలోని ఇతర కీలకపాత్రల్లో జెపి, సుధ, కబీర్ సింగ్, సంజయ్ పాండే, అనీష్ కురువిల్లా నటించారు. స్పెషల్ క్యారెక్టర్‌లో కాళిచరణ్ మహారాజ్ నటించారు.

# 'ఊర్వి' హిట్ అందుకుంటుంది

నంజనా ఫిలింస్ లయన్ గిరి వయ్యావుల నిర్మాతగా రూపొందుతున్న చిత్రం ఉర్వి... న్యూ ఏజ్ లవ్‌స్టోరీ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ద్వారా కిరణ్ అనే దర్శకుడు పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 12 విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. నవీన్‌యాదవ్‌ను మాట్లాడుతూ, కిన్పంచారు. కిస్మస్ వంటకాలను ఆస్వాదించారు.వయ్యావుల కేశవ్



మాట్లాడుతూ, ఈచిత్రం ఇంత విజయం సాధించటానికి మహేష్‌బాబు అవసరం అన్నారు., కార్యక్రమంలో నటుడు మహేష్, దర్శకుడు కిరణ్ ప్రస్తుతం సమాజంలో ఆయన లేకపోతే, మేం ఎవ్వరికీ లేమన్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో చేసిన ఫస్ట్ హారర్ ఫిల్మ్ అనాననరు. ప్రస్తుతం మన సమాజంలో జరుగుతున్న ఒక అంశాన్ని తీసుకుని ఈ సినిమా తీయం జరిగిందన్నారు.. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందన్నారు.. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నామన్నారు.. కార్యక్రమం లో నటుడు మహేష్, సంగీత దర్శకుడు లక్ష్మణసాయి తదితరులు మాట్లాడారు.

# '105 మినిట్స్' సంగతులు

**మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది?**

మొదట టాలీవుడ్ ఇండస్ట్రీలో రైటర్‌గా పనిచేశా... నేను కథలు రాయటం మొదలుపెట్టి డైరెక్షన్ ట్రైల్స్‌లో ఉండగా, నాకు వచ్చిన సినిమా '105 మినిట్స్' 105 మినిట్స్ ఒక కొత్త కాన్సెప్ట్ అసలు ఈ ఆలోచన ఎలా వచ్చింది? 100 కథలు చాలానే వస్తుంటాయి.. నేను ఒక సినిమాకు డైలాగ్ వెర్షన్ రాస్తున్న పుడు డిఫరెంట్ క్యారెక్టర్స్ డిఫరెంట్ లొకేషన్స్ , టైం పీరి యడ్స్...అలా రాయటం జరిగింది. కానీ ఒకే క్యారెక్టర్‌ని ఒక పర్టిక్యులర్ టైంలో ఒక లెంగ్తీ షాట్ తీస్తే,, ఎలా ఉంటుంది? అన్నఆలోచన వచ్చింది. రియల్ టైంలో తీయాలనే ఆలోచన వచ్చింది.. అలా మొదలైంది.. ఈ చిత్రం. కథ తయారు చేసుకున్న తర్వా త చాలామందికి చెప్పాను.. కానీ అదల మరుగున పడిపోయి లాక్‌డౌన్‌లో మళ్లీ బయటికి వచ్చింది.. బొమ్మక్ శివ గారికి నాకు మంచి రిలేషన్ ఉండటం ఆయన నేను ఒక కమర్షియల్ సినిమా తీయాలని అనుకున్నాం... కానీ అపుడు హీరో డేట్స్ అడ్జస్ట్ అవ్వకపోవటం వల్ల ఈ కథను విన్పించటం జరిగింది... కథ చెప్పాను.. సింగిల్ క్యారెక్టర్ సింగిల్ క్యారెక్టర్‌తో రెండున్నర గంటలు ఎలా కూర్చొబెడతావు రాజు అని అడిగారు.. కూర్చొబెడతాను.. మ్యూజిక్ బ్యాగ్రౌండ్ చాలా ఇంపార్టెంట్ అన్నాను. నేను ఇంతకుముందు ఏం చేశాను... అని కూడా అడక్కుండా కథని, నన్ను నమ్మారు.



**ఈ 105 మినిట్స్ టైటిల్‌కు జస్టిఫికేషన్ ఏంటి?**

ఇది రియల్ టైంలో మీకు అకనకడ కూర్చొని లైవ్‌లో మీరుచూస్తే ఎదురుగా జరుగుతుందో అలా అన్పించే కథ... ఒక్క ఫ్రేమ్ కూడా ఎక్కువ రాలేదు.. కరెక్ట్‌గా ఎగ్జాక్ట్ 105 మినిట్స్‌లోన కంప్లీట్ చేశాం.

**హన్సికను తీసుకోవటం ఎలా అన్పించింది?**

హన్సికగారు మా ప్రాజక్టు ఒప్పుకోవటం చాలా హ్యాపీ... ఫస్ట్ కథ అనుకున్నపుడు సింగిల్ షాట్ అనుకోలేదు.. కానీ మా డిఓసి కథ విన్నాక, ఇది సింగిల్ షాట్‌లో చేయొచ్చు కదా అని ఐడియా ఇచ్చారు.. సింగిల్ షాట్ అనేది నేను వినలేదు.. కానీ అలాంటిది ఒకటి ఉంది దాని గురించి ఒక రిఫరెన్న ఇచ్చాడు.. ఆ రోజు నుంచి మా డిఓపి కిషోర్ నేను చాలా గ్రౌండ్‌వర్క్‌చేశాం...స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసుకుని స్టోరీ బోల్డ్ చేసుకున్నాం. చేసుకుని స్క్రిప్ట్ వర్క్ సోన్టరీ బోర్డు కలిపి హన్సికగారికి చెప్పాం... వినగానే ఎక్సయిట్ అయ్యి యాక్సెప్ట్ చేయటం కూడా మాకు చాలా ఆనందంగా అన్పించింది

**డెబ్యూ డైరెక్టర్ అయ్యుండి కూడ మంచిగా గారితో చేయటం ఎలా అన్పించింది?**

హన్సికగారు ఎపుడ ఏం చేశారు.. అని కూడ అడగలేదు. కథ నచ్చి క్యారెక్టర్‌లో ఎలా చెప్తే అని చేశారు. హన్సికగారు ఈసినిమా చేయటం చాలా హ్యాపీ.. ఒక గ్లామర్ గాలిని రెండో షేడ్‌లో చూపిద్దాం అన్న ప్రయత్నం సక్సెస్ అయ్యింది.

**మీరు ప్రొడ్యూసర్ అనుకున్నట్టుగానే సినిమా కంప్లీట్ అయ్యింది?**

100 శాతం సక్సెస్ అయ్యాం.అనుకున్నది అనుకున్నట్టుగానే తీశాం... ఒక గ్లామర్ గర్ల్‌ని చాలా డిఫరెంట్‌గా చూపించాం.. హీరోయిన్ అంటే సాంగ్స్, రొమాన్స్ అని కాకుండా ప్రతి ఫ్రేమ్‌లోన పెర్ఫామెన్స్ ఉంటుంది.

**ఈ సినిమాతో ఆడియెన్స్ ఎలా కూర్చొబెట్టబోతున్నారు?**

ఈసినిమాలో సాంగ్స్‌లేవు... ఎంటర్‌టైన్‌మెంట్ లేదు.. డైలాగులుకూడా లేవు.. కానీ స్క్రీన్‌ప్లే బాగుంటుంది. నార్మల్‌గా ప్రతి ఒక్కరూ నెక్ట్స్ ఏంటి? అనేది కనిపెడతా ఉంటారు. కానీ ఛాలెంజ్ చేసి చెబుతున్నా.. నెక్ట్స్ ఏం జరుగుతుందనేది తెలుసుకోవటంచాలా కష్టం.. నెక్ట్స్ మినిట్ కాదు నెక్ట్స్ సెకండ్ కూడా ఏం జరుగుతుంది? ఎక్స్‌పెక్ట్ చేయలేరు.. ఆడియెన్స్ కచ్చితంగా సినిమా ఎంజాయ్ చేస్తారు.

**ఫైనల్‌గా థియేటర్స్‌కు ఆడియెన్స్ రావాలంటే ఏం చెబుతారు?**

కొత్త కాన్సెప్ట్ , పాటులు, ఫైట్లు, కామెడీ ఎలా చాలా ఉంటాయి సినిమాల్లో... కానీ అవేంలేకుండా ఒక కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమా '105 మినిట్స్'.. స్క్రీన్‌ప్లే బేస్ చేసుకుని తీసుకున్న సినిమా ఇది.. ప్రతి ఆడియెన్ కచ్చితంగా ఎంజాయ్ చేసే సినిమా ఇది.

# సమాజానికి స్ఫూర్తినిచ్చేలా 'కంచర్ల'

ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచ్ల ఉపేంద్ర హీరోనగా, మీనాక్షి జైస్వాల్, ప్రణీత హీరోయిన్లుగా రెడ్డెం యాదకుమార్ దర్శకత్వంలో కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న చిత్రం కంచర్ల టాకీపార్ట్ పూర్తిచేసుకుని త్వరలో విడుదలకు రెడీ అవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత కంచర్ల అచ్యుతరావు తెలిపారు.. ప్రస్తుతం పాటల చిత్రీకరణ కేరళ, గోవా, శ్రీకాకుళం, విశాఖల్లో జరుపుతున్నామని తెలిపారు. మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయని తెలిపారు.. యువత రాజకీయాల్లోకి రావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూమిమీద ప్రజలకు పంచాలన్నది



ఈచిత్ర ప్రధానాంశమన్నారు.. దీనికి కమర్షియల్ హంగులను మేళవించి, ప్రేక్షకులను అలరింప జేసేలా చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు.. హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ, ఇటీవల తాను నటించిన ఉపేంద్ర గాడి అడ్డా.. చిత్రం విడుదలైన సంగతి తెలిసిందే అన్నారు. దాని ద్వారా ప్రేక్షకులకు దగ్గరైన తాను ఈచిత్రం ద్వారా మరింత దగ్గరవుతాననే నమ్మకంగా చెబుతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రెడ్డెం యాదకుమార్ తదితరులు మాట్లాడారు.



బేగంపేట విమానాశ్రయం నుంచి అయోధ్యకు బయలుదేరివెళుతున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ

## అయోధ్యకు విజయేంద్ర సరస్వతీస్వామి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 21, ప్రభాతవార్త :** కంచి కామకోటి పీఠం 70వ శంకరాచార్య శ్రీ శంకరవిజయేంద్ర సరస్వతిస్వామిజీ ఆదివారం ఉదయం గం 8.15 నిలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. అయోధ్య ఆలయ ప్రతిష్ఠకోసం యజ్ఞశాల చివరి పూర్ణాహుతి నిర్వహించేందుకు ఆయన హైదరాబాద్ నుంచి అయోధ్యకు బయలుదేరి వెళ్లారు.

## మకరవిళక్కు పూజలతో శబరిమలై ఆలయం మూసివేత

**తిరువనంతపురం, జనవరి 21:** శబరిమలై అయ్యప్పస్వామి ఆలయంలో మండల మకరు విళక్కు పూజలు ముగిసాయి. దీనితో పడిపూజ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని ఆదివారంనుంచి మూసివేసారు. గత ఏడాది నవంబరు 16న అయ్యప్ప ఆలయాన్ని మండలపూజలకోసం తెరిచి నవంబరు 17 నుంచి భక్తుల దర్శనానికి అనుమతించారు. మండలపూజల అనంతరం మూడురోజులపాటు ఆలయాన్ని మూసివేసి తిరిగి డిసెంబరు 30న మకరు విళక్కుకోసం దర్శనాలు ప్రారంభించారు. సీజన్ పూర్తికావడంతో ఆదివారంనుంచి దేవాలయాన్ని మూసివేసారు. దేశం నలుమూలలనుంచి ఈ ఏడాది 50,06,412 మంది భక్తులు వచ్చారని ట్రావెన్కూరు దేవస్వామ్ బోర్డు వెల్లడించింది. గత ఏడాది



44 లక్షలమంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే ఆలయానికి భారీ ఆదాయం కూడా వచినచందని, మొత్తం 357.47 కోట్లరూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించింది. గత ఏడాది ఇదేసీజన్‌లో స్వామివారికి 347.12కోట్ల ఆదాయం వచ్చింది. స్వామివారి అరవణప్రసాదం వినరకయాలతో 146.99 కోట్లు, అప్పం అమ్మకాలతో 17.77 కోట్ల ఆదాయం వచినచందని ఛైర్మన్ పిఎస్‌ప్రశాంత్ తెలిపారు. ఈ ఏడాదిభక్తులకు సౌకర్యాల కల్పనపరంగాను, రద్దీనియంత్రణపరంగాను దేవస్వామ్ బోర్డు, కేరళ పోలీస్ శాఖలు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాయి.

## పాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి

### తెలంగాణ పాడి పరిశ్రమ సమాఖ్యకు రైతు ప్రతినిధుల లేఖ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** పాల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ సహకార సమాఖ్య అధికారులకు రైతు ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అలాగే అసెంబ్లీ న్నికల సందర్భంగా చేసిన ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు లీటరుకు 5 రూపాయల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు సమాఖ్య అధికారులకు రైతు ప్రతినిధులు లేఖ రాశారు.
గత రెండు, మూడు దశలుగా విజయ డెయిరీ నుండి పాలు సరఫరా చేసినందుకు గాను చెల్లించాల్సిన మొత్తం పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. దీంతో ప్రత్యమ్నాయంగా ప్రైవేటు డెయిరీలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఫలితంగా పాల సేకరణ తగ్గుముఖం పట్టిందన్నారు. అలాగే పశు గ్రాసం వంటి ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్ల పాడి పశువుల రైతులపై ఆర్థిక భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని లీటరుకు 5 రూపాయలను ప్రోత్సాహకం కింద ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా పాడి పశువులకు బీమా సౌకర్యం, బ్యాంకుల నుండి రుణాలు ఇప్పిండం తదితర వాటిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత



స్వాధీనం చేసుకున్న డ్రగ్స్

**శంషాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం పెద్దఎత్తున్న మాదకద్రవ్యాన్ని పట్టుకున్నారు. దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ డ్రగ్స్‌ను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఉదయం జాంబియా నుండి హైదరాబాద్ వచ్చిన మహిళా ప్రయాణికురాలి వద్ద పెద్ద ఎత్తున మత్తు పదార్థాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిందితురాలు సౌత్ ఆఫ్రికా చెందిన యువతిగా గుర్తించారు. మహిళ తన వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌తో పాటు, సూట్ కేసు, డ్యాకుమెంట్ ఫోల్డర్‌లో డ్రగ్స్‌ను దాచిపెట్టి తీసుకువచ్చింది. మహిళ వద్ద నుండి 5.93 కేజీల హెరాయిన్ స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రపంచంలోనే 5వ ఆర్థిక శక్తిగా భారత్

### ● ఎటిఐ నూతన భవనం ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా భారతదేశం నిలించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. నల్లకుంట శివం రోడ్డులో ఉన్న అడ్వాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (ఎటిఐ)లో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో నిర్మించిన నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(ఎన్ఎస్‌టిఐ) నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్కిల్ డెవప్ మెంట్ సెంటర్లను 16కు పెంచి స్వశక్తితో ఎదిగేలా కృషి చేశామన్నారు.
ఇక్కడ ప్రారంభమైన ఇనిస్టిట్యూట్‌లో మహిళలకు షార్ట్‌టర్మ్ కోచింగ్‌లు నిర్వహించుకునేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోది మహిళల అభున్నతి, సంక్షేమం, సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారని పేర్కొన్నారు. దేశంలో స్వచ్ఛభారత్, బేటి బచావో బేటి బడావో పథకాన్ని తీసుకోచ్చారని చెప్పారు. నేడు డిఫెన్స్ రంగంలో ఐటి రంగంలో సెక్యూరిటీ విభాగాల్లో మహిళలు ముందు వరుసల్లో ఉన్నారని పేర్కొ న్నారు. మారుమాల గ్రామాల్లో పేద మహిళల కోసం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు.
హర్ ఘర్ జల్ పథకంతో 12 కోట్ల ఇండ్లకు నల్లా కనెక్షన్లు అందాయని పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 12 వారాల నుంచి 26 వారాలకు పెంచడం జరిగిందన్నారు. ఆర్టికల్ 370 రద్దుతో మహిళలకు వర్థించే హక్కులు పొందారని చెప్పారు.
మహిళలకు పూచికత్తు లేని రుణాలు, సైనిక్ స్కూల్లు, మిలిటరీ అకాడమిలో అవకాశం ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ట్రిపూల్ తలాక్ చట్టాన్ని రద్దు చేసి ముస్లీం మహిళల గౌరవాన్ని పెంచి వారి హక్కులను కల్పించింది నరేంద్రమోది ప్రభుత్వమే అన్నారు.



నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# రుణమాఫీ లాంఛనమే.. త్వరలో ప్రకటన

### నిధుల సమీకరణ దిశగా ఆర్థిక శాఖ బిజీ
### బ్యాంకర్ల నుంచి అందిన జాబితా
### మార్గదర్శకాల ఖరారులో సర్కార్
### రూ. 40వేల కోట్ల సర్దుబాటుకు శ్రీకారం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** త్వరలో రైతురుణమాఫీకి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా బ్యాంకులనుంచి జాబితాలను సేకరిసునతన్నది. అధికారంలోకి వస్తే రూ. 2లక్షల రైతురుణాలను మాఫీ చేస్తామని ప్రకటించినట్లుగానే కసరత్తును ప్రభుత్వం మొదలుపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీఈ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి చర్యలు తీసుకుంటుండగా, ఆర్థిక శాఖ నిధుల సమన్వయంపై లోతుగా అధ్యయనం ప్రారంభించింది. రైతు రుణాలకు చెందిన అసలు, వడ్డీ కలిపి రూ. 2 లక్షల వరకు మాఫీ చేయాలని, ఇందుకు 39లక్షల మంది రైతులు అర్హులుగా ఉన్నారని గుర్తించారు. వీరి రుణమాఫీకి రూ. 40వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ భావిస్తున్నది. ప్రభుత్వం ప్రకటించిన మరుక్షణం నిధుల విడుదలకు వీలుగా ప్రత్యామ్నాయాలను సిదనదం చేసుకుంటున్నది. బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలనుంచి రుణగ్రహీతల జాబితాను ప్రభుత్వం సేకరించింది. గతంలో రుణాలు తీసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ చేసునతందని వేచిచూసిన రైతులు వేలాదిమంది రెన్యూవల్ చేసుకోకపోవడంతో డీఫాల్టర్లుగా మారారు. వీరు కూడా ఇప్పుడు రుణమాఫీ ప్రకటనపై ఆశక్తితో ఎదురు చూస్తున్నారు.
ఈ దఫా రుణమాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. రూ. 40వేల కోట్లను కొంతమేర తగ్గించుకునేందుకు కుటుంబ యూనిట్‌గా తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని అధికారులు చెబుతున్నాఆరు. ప్రభుత్వానాకి ఈ మేరకు నివేదిక అందజేసినట్లు తెలిసింది. అయితే ఇప్పటికీ మార్గదర్శకాలు ఖరారు కాని నేపథ్యంలో ఆర్థిక శాఖ ఎటువంటి అబ్దిదారుల వివరాలను వెల్లడించడంలేదు. అధికారికంగా ప్రభుత్వం ఫైనల్ చేసి ఇచ్చఇన జాబితా మేరకు నిధులను విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది.
తాజాగా రానున్న బడ్జెట్‌లోపే రుణమాఫీ ప్రకటన చేసి జాబితాలను వెల్లడించాలని ప్రభుత్వం భావిస్తున్నది. బ్యాంకర్లతో సంప్రదించి ప్రభుత్వమే రుణం తీసుకొని రైతుల రుణాలను తన పేరుపై బదలాయించుకోవాలని యోచిస్తోంది. బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని చూపి లాంగ్‌టర్మ్ రుణాలుగా చూపే వెసులుబాటుపై ఆరా తీస్తోంది. మార్గదర్శకాల రూపకల్పనలో జాప్యం, బ్యాంకర్ల సమ్మతిలేని పక్షంలో బడ్జెట్‌లో రుణమాఫీ పద్దును ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. ఈ మేరకు అన్ని మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మరోవైపు రుణమాఫీకి కటాఫ్ తేదీపై కూడా భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తేదిని లేకపోతే హామీనిచ్చిన తేదీని కటాఫ్ తేదీగా తీసుకోవాలా అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. ఏదేమైనా వీలైనంత త్వరగా రైతు రుణమాఫీ అంశాన్ని ముగించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఏకకాలంలో రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేయాలని ప్రభుతన యోచనగా ఉంది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఇప్పటినుంచే నిధుల సమీకరణపై ఫోకస్ పెట్టింది.
పెండింగ్‌లో ఉన్న 4.78లక్షల బిల్లుల చెల్లింపు కూడా కష్టసాధ్యంగా మారింది. ఇందుకు రూ. 40,154కోట్లు అవసరం కానున్నాయి. వీటిని ఇప్పటికిప్పుడు చెల్లించొద్దని ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో కొంత సమయం చిక్కనుంది. అప్పుల పరిమితి కూడా ప్రస్తుత ఆర్థిక ఏడాది ముగియడంతో కొత్త అప్పులకు వీలు లేకుండా పోయింది. అదేవిధంగా భూముల విక్రయాలు, ఓఆర్ఆర్ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 26వేలకోట్లు గత ప్రభుత్వమే ఖర్చు చేసింది. మద్యం లైసెన్సుల జారీతో రూ. 4వేల కోట్లు ఇప్పటికే వ్యయం చేశారు. దీంతో ఈ ఆర్థిక ఏడాది ఆదాయంపై ఆందోళన వ్యక్తమవుతోంది.
అంతేకాకుండా కొత్త పథకాలు, రైతు బంధు చెల్లింపుల వంటివి ఆలస్యమవుతున్నాయి. దీంతో రుణమాఫీ నిధుల సమీకరణకు ఆర్థిక శాఖ ప్రాధాన్యతనిచ్చి ముందుకు సాగుతోంది. నిధుల సాధనకు వీలున్న అన్ని మార్గాలను పరిశీలిస్తోంది.

## ఉడాన్‌తో సామన్యుడికి సైతం విమానం ఎక్కే ఛాన్స్

### ● హరియానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 21, ప్రభాతవార్త :** ఉడాన్ కార్యక్రమం ద్వారా అతి సామాన్యుడు కూడా విమానం ఎక్కే పరిస్థితులను కేంద్రం కల్పిస్తుందని హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. పౌరవిమానయాన శాఖ ఆధ్వర్యంలో బేగంపేట విమానాశ్రయంలో ఈ నెల 18న ప్రారంభమైన వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ ప్రదర్శనను ఆదివారం సాయంత్రం బండారు దత్తాత్రేయ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ తదితర కార్యక్రమాల ద్వారా దేశీయ ఉత్పత్తి రంగానికి తగిన ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇందుకు అనుగుణంగానే విమనాయాన రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోని అన్ని మారుమూల గ్రామాలు కూడా వాయు మార్గం ద్వారా అనుసంధానమవు తాయన్నారు. అన్ని రంగాలతోపాటు విమానయాన రంగంలో కూడా జరిగే ఉత్పత్తులు విదే శాలకు ఎగుమతి అవుతుండటం దేశం సాధిస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. దేశంలోనే మరిన్ని విమానాలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పౌర విమాన యాన రంగంలో సాధిసఉన్న అభివృద్ధికి వింగ్స్ ఇండియా 2024 షో అద్దం పడుతుందని అభినందించారు. ఈ సందర్భంగా ఈ ప్రదర్శనలో ఉన్న పలు విమానాలను దత్తాత్రేయ ఎక్కి పరిశీలించారు. ఏవియేషన్ విడిభాగాల ప్రదర్శనను ఆసక్తిగా చూసారు. భారత వాయుసేన ఆధ్వర్యంలో హెలికాప్టర్ విన్యాసాలు చేస్తున్న సారంగ్ బృందంతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.



సారంగ్ బృందంతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

## ఈసారి నైరుతి రుతుపవనాలు సాధారణమే

### ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ఈ సారి నైరుతి రుతుపవనాలు సాధారణంగానే ఉంటాయని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ అంచనావేసింది. ప్రస్తుత ఏడాదికి సంబంధించి ప్రాథమిక రుతుపవన సూచన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది.
స్కైమెట్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణ వర్షపాతం పరిధి ఎల్‌పిఎలో 96 నుండి 104 శాతం మేర 868.6 మిల్లీమీటర్ల వరకూ ఉండవచ్చని తెలిపింది. పసిఫిక్ మహాసముద్రం యొక్క శీతలీకరణ ద్వారా ప్రేరేపించబడిన ఎల్‌నినోకు మద్దతు ఇచ్చే రుతుపవనాలు, సీజన్ చివరి భాగంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

# వేసవిలో 243 గిగావాట్ల విద్యుత్ డిమాండ్

### వచ్చే ఐదేళ్లలో విద్యుత్ సామర్థ్యం 900 గిగావాట్లకు పెంపు
### ప్రస్తుత యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం 427 గిగావాట్లు
### విద్యుత్ రంగాన్ని సంస్కరించే దిశగా అడుగులు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం ఏటా గణనీయంగా పెరుగుతోంది. ఇందులో భాగంగా ఈ వేసవి కాలంలో దేశ వ్యాప్తంగా 243 గిగావాట్లకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. ఈ వినియోగం క్రమేపీ పెరుగుతూ వచ్చే ఐదేళ్లకు 366 గిగావాట్ల మేరకు గరిష్ఠ విద్యుత్ డిమాండ్ చేరుకోనుంది. విద్యుత్ డిమాండ్, సామర్థ్యంలో ఈ గణనీయమైన పెరుగుదల దేశం యొక్క వేగవంతంమైన ఆర్థిక వృద్ధి, అభివృద్ధి లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి కీలకమైనదిగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఏటా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అధికమించేందుకు గాను దేశంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం పెంచడంతో పాటు, కొత్త యూనిట్లను ఏర్పాటు చేసే దిశగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రణాళిను రూపొందించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 427 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన కేంద్రాలు ఉండగా, దాన్ని 2030 నాటికి 900 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యానికి పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తోంది. వీటితో పాటు, 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించే దిశగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే గత నెలాఖరు నాటికి 187.5 గిగావాట్ల మేర నాన్ ఫాసిల్ ఇంధన వనరుల నుండి విద్యుత్ ఉత్పతి సాధించింది. ఇదే సమయంలో విద్యుత్ రంగాన్ని సంస్కరించే లక్ష్యంతో గ్రీన్ హైడ్రోజన్ తయారీ వంటి ఇటెన్సివ్ పరిశ్రమలకు ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో కొత్తగా నిబంధనలు అమల్లోకి తెస్తోంది. మరోపక్క విద్యుత్ మెరుగుదలను పెంపొందించే విస్తృత వ్యూహంలో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలను తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీంతో 2014లో 27 శాతం ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలు 2023 నాటికి 15.41 శాతానికి గణనీయంగా తగ్గుదల నమోదైంది. ఇక కేంద్రం తీసుకొస్తున్న కొత్త నిబంధనల ప్రకారం అంతరాష్ట్ర పంపిణీ విధానంలో 25 మెగావాట్ల కంటే తక్కువ లోడ్ లేని వినియోగదారులు, ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌లు (ఇఎస్ఎస్), ఇంట్రా స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌లో ఇప్పుడు 10 మెగావాట్లను స్థాపించే అవకాశం కల్పించింది. లైసెన్స్ అవసరం లేకుండా ట్రాన్స్మిషన్ లైన్లకు అనుసంధానం చేసే వీలును కలిస్తూ నిర్ణయించింది. అలాగే ఓపెన్ యాక్సెస్ చార్జీల హేతుబద్ధీకరణ ఈ కొత్త నిబంధనల్లో ఒకటిగా ఉంది. కొన్ని రాష్ట్రాలు విధించిన అధిక చార్జీలు గతంలో వినియోగదారులచే ఓపెన్ యాక్సెస్‌ను సమర్థవంతంగా ఉపయోగించడాన్ని అడ్డుకున్నాయి. అయితే ప్రస్తుత సవరించిన నియమాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఈ చార్జీలను మరింత సహేతుకైనఇందువల్ల విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు, పంపిణీ సంస్థలకు నష్టాలను మరింత తగ్గించి, వాటి సాధ్యతను పెంచుతాయని విద్యుత్ మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యాదర్శి ఒకరు వెల్లడించారు.

## అఫ్ఘాన్ కొండల్లో కుప్పకూలిన మొరాకో విమానం



**కాబూల్, జనవరి 21:** మాస్కోవైపునకు వెళుతున్న చిన్న విమానం ఒకటి ఆఫ్ఘనిస్తాన్ పర్వతశ్రేణుల్లో కుప్పకూలింది. దేశంలోని తోప్‌ఖానా పర్వతప్రాంతంలో కూలినట్లు ఆఫ్ఘన్ వార్తాసంస్థ టోలో వెల్లడించింది. బదాక్షన ప్రానవిన్సుల్లో ఆదివారంఉదయం ఈఘటన చోటుచేసుకుంది. ఈ విమానంరష్యాలోని మాస్కోకు వెళుతున్నట్లు సమాచారం. బదాక్షన్‌ప్రావిన్స్‌లోని కురాన్, ముంజన్, జిబాక్ జిల్లాలతోపాటు తోప్‌ఖానా పర్వతాల సమీపంలో భారతీయ ప్రయాణీతకుల విమానంకూలిపోయిందని బదాక్షన్ సమాచార సంస్కృతిక విభాగం అధిపతి జబీహుల్లా అమిరి తెలిపారు. ఘటనపై స్పందించిన భారత డిజిసిఎ భారతీయ విమానం ఏదీ కూలిపోలేదని ధృవీకరించింది. మొరాకో రిజిస్టర్ అయిన ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోయిందని, భారతీయ విమానంకాదని వెల్లడించింది. చిన్న విమానమని, విమానంలో ఎంతమంది ఉన్నారు ప్రాణనష్టంగురించి వివరాలుర ఆలేదన్నారు. ఈ విమానంలో పది మందిలోపు ప్రయాణీకులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉంటుందని డిజిసిఎ స్పష్టంచేసింది. కాగాప్రమాదానికి గురయిన విమానం మొరాకో దేశం రిజిస్ట్రేషన్‌తో ఉందని, డిఎఫ్10 ఎయిర్‌క్రాఫ్ట్ అని ధృవీకరించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం
### జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు వరుస భేటీ
### సౌదీ అరేబియా ప్రభుత్వం వర్గాలతోనూ చర్చలు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రమని బహుళజాతి కంపెనీలు ముందుకు రావాలని రాష్ట్ర ఐటి పరిశ్రమలశాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. పెట్టుబడుల సాధనలో భాగంగా సౌదీఅరేబియాలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం పర్యటించారు. జెడ్డాలో ఆయన పలు సంస్థలతో రాత్రి వరకు సమావేశమయ్యారు. సౌదీ యువరాజు ప్రత్యేక కార్యాలయపు జనరల్ డైరెక్టర్ మహ్మద్ బిన్ అబ్దుల్లా అల్ రాయేస్‌తో సమావేశమైన శ్రీధర్ బాబు తెలంగాణ పరిశ్రమల విధానం ఐటి పరిశ్రమలకు ఇచ్చే సదుపాయాలను వివరించారు. సౌది కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని ఆయన కోరారు. అకోరాసంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు కలిసి పెట్టుబడులను కోరారు. ఆ సంస్థ పరిశ్రమలకు మంచి మార్కెట్ కూడా వుంటుందని ఆయన వివరించారు. అకోరా సంస్థ రసాయనాలు, ఇంధన రంగంకు దిగ్గజకంపెనీ అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఆల్‌షరీఫ్‌నవాబు బిన్‌ఫైజ్ బిన్ అబ్దుల్ హకీమ్ హోల్డింగ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షరీఫ్ నవాబ్ బిన్ ఫైజ్ బిన్ అబ్దుల్ సులేమాన్‌కే తో సమావేశమైనారు. విద్యుత్ హస్పెటాలిటి రియల్ ఎస్టేట్ టెన్నాలోజజి ఆవిష్కరణలో అగ్రగామిగా వున్న అల్‌ఫరీఫ్ నవాబ్‌హోల్డింగ్ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో జెడ్డ చాంబర్‌తో ఆహార ఉత్పత్తుల దిగ్గజ సంస్థ సవోలా గ్రూప్ సిఇవో వలీద్ ఫతానాతో సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సిఈవో, మోర్డ్సభ్యులతో ప్రెటోమిన్ కారొరేషన్ ప్రతినిధులతో బట్టర్జీ హోల్డింగ్ కంపెనీ ఛైర్మన్ మాజెన్ బెటర్జీతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమైనారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితుల గురించి మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు తెలిపరు. విద్యుత్ పుష్కలంగా ఉందని పుష్కలమైన నీటిలభ్యత, మానవ వనరులు కూడా వున్నాయనితెలిపారు. మౌళిక వసతులు పెరగడంతో రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో కూడా రవాణాసౌకర్యాలువేగంగావెళ్ళడానికి మౌళిక వసతులు ఉన్నాయని వివరించారు. అనేక సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపుతున్నాయని ఆయన తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు వెంట ఐటిప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ విష్ణువర్ధన్‌రెడ్డిలు వున్నారు.

# ధర్మారం బేస్ క్యాంపుపై దాడి చేసింది మేమే

### ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి
### మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత

**చర్ల, ప్రభాతవార్త :** జనవరి 16న ధర్మారంలో పీఎల్‌జీఏ బేస్ క్యాంపుపై దాడి చేసిన ఘటనలో విరోచితంగా పోరాడి ముగ్గురు కామ్రేడ్‌లు అమరులయ్యారని, ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం నిర్భంద కాండకు ఆపరేషన్ (క్రధార్) అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశ్యంతోనే ధర్మారం పోలీసు క్యాంపుపై దాడి చేశామని, ఈ దాడికి పూర్తి బాధ్యత కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, రాష్ట్ర హోం మంత్రి విజయ్‌శర్మలే బాధ్యత వహించాలని మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో తెలిపారు. సుమారు ఆరు గంటల పాటు సాగిన ఈ వీరోచిత పోరాటంలో అమూల్యమైన ముగ్గురు కామ్రేడ్‌లు అమరులయ్యారని, వీరిలో కరిగుండంకు చెందిన కటకం దేవాల్ (కంపెనీ కమాండర్), సుక్మా జిల్లా చింతగుప్ప గ్రామానికి చెందిన కామ్రేడ్ మూసిక విక్రం (చందా), యర్రం గ్రామానికి చెందిన మడకం దేవాల్ వీరి ముగ్గురు పీఎల్‌జీఏలో వివిధ హోదాల్లో పనిచేశారని అన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది పోలీసులు చనిపోయి, గాయపడ్డారని, వీరు పేద, మధ్యతరగతి వర్గాల నుండి వచ్చిన వారేనని, చదువుకుని ఉద్యోగాలు లేక సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, డీఆర్జీ, బస్తర్ ఫైటర్ వంటి ప్రజా వ్యతిరేక పోలీసు విభాగాల్లో చేరి ఇటువంటి ఘటనల్లో దోపిడి వర్గాల కోసం తమ ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు వారి కుటుంబాలకు మా సానుభూతిని తెలియ జేస్తున్నామని, ఈ సందర్భంగా తెలియ జేసేదేంటంటే చదువుకున్న యువత ఇటువంటి ప్రజా వ్యతిరేక పోలీసు దళాల్లో చేరవద్దని, వేరే ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోరాడాలని కోరారు. ఇంత జరిగినా ఈ ఘటనపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకుండా తేలు కుట్టిన దొంగలా ఉండిపోయిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దేశంలోని వనరులను, సంపదను ప్రభుత్వరంగ సంస్థలను వేగంగా కార్పొరేట్‌లకు అప్పగిస్తూ ఇది అభివృద్ధి అని, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందన్నారు. ధర్మారం క్యాంపు మీద జరిగిన దాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగిందని అభివర్ణిస్తూ రైతులు, వ్యాపారులు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనార్టీలు, విద్యార్థులు, యువకులు, మేధావులు, అందరూ కలిసి కట్టుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఫాసిస్టు దుర్మార్గ మారణకాండకు వ్యతిరేకంగా కలిసి పోరాడదాం, బీజేపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని, దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.



మావోయిస్టులు విడుదల చేసిన లేఖ

## ఇంగ్లండ్ సిరీస్ నుంచి హ్యారీబ్రూక్ ఔట్

**న్యూఢిల్లీ:** భారత గడ్డపై ఈసారి టెస్టుసిరీస్ గెలిచే పట్టుదలతో నెలన్నరరోజులముందేజట్టును ప్రకటించి ప్రత్యేకశిబిరం ఏర్పాటుచేసి ముమ్మర సాధనచేస్తోంది. మరో నాలుగురోజుల్లో మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా జట్టుకు భారీషాక్ తగిలింది. కొన్ని రోజులుగా



ఇంగ్లీష్‌జట్టుటెస్టు విజయాల్లో కీలకంగా ఉన్న యంగ్‌ప్లేయర్ హానయరీబ్రూక్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఈ సంగతి ఇంగ్లండ్‌వేల్స్ క్రికెట్‌బోర్డు ధృవీకరించింది.

ఈనెల 25నుంచి షురూ అయ్యే టెస్టుసిరీస్‌నుంచి హ్యారీబ్రూక్ తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలవల్ల ఆతడు ఈ సిరీస్‌మొత్తానికి అందుబాటులో ఉండటంలేదని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. ఇంగ్లండ్‌టెస్టు విజయాల్లోబ్రూక్‌ది కీలకపాత్ర. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి వన్డే తరహాలోపరుగులుచేయడం ఈతడి స్పెషల్. బ్రూక్‌స్థానంలో మరోప్లేయర్‌ని ఎంపికచేసారు. సర్రే బానయటర్ డాన్ ఆలరెన్స్‌ను జట్టుకు నియమించింది. 26 ఏళ్ల లారెన్స్ ఇప్పటివరకూ 11 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 29 సగటుతో 551పరుగులుచేసాడు.



## అండర్19 మ్యాచ్‌లో... భారత్-బంగ్లా ఆటగాళ్ల వాగ్వాదం

**బ్లూఫోంటీన్:** అండర్19 వన్డేప్రపంచకప్‌లో భారత్ బంగ్లాజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో క్రికెటర్లమధ్య ఘర్షణ జరిగింది. టీమిండియా కెప్టెన్ ఉదయ్ సహారన్ బంగ్లాదేశ్ ఆటగాడు ఆరిఫుల్ ఇస్లాంమధ్య మాటల యుద్ధం జరిగింది. టీమిండియా ఇన్నింగ్స్ 25వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారత జట్టు 31 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయి కష్టాల్లో ఉన్న దశలో ఓపెనర్ ఆదర్శ్ సింగ్ కెప్టెన్ ఉదయ్ సహారన్‌లు కలిసి మూడో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈజోడీని చీల్చడంలో బంగ్లా బౌలర్లు విఫలం అయి సహనం కోలన్పయారు. ఈక్రమంలో ఫీల్డర్లలో ఒకరయిన ఆరిఫుల్ ఇస్లాం ఉదయ్ సహారన్‌ను ఏదో అన్నాడు. అదివిన్న సహారన్ ఆరిఫుల్‌లో వాగ్వాదానికి దిగాడు.మరో బంగ్లా ఆటగాడు ముహ్ఫుజుర్ రేమాన్ రబ్బీకూడా అక్కడికి వచ్చాడు. మాటలయుద్ధం మరింతపెరిగింది. బంగ్లా ఆటగాడిపైకి ఉదయ్ దూసుకెళ్లడం విడియోలోకనిపించింది. ఇంతలోనే అంపైర్‌జోక్యంచేసుకుని ఆటగాళ్లకు సర్దిచెప్పాడు. దీనితో ఘర్షణ సద్దుమణిగింది.

## అయోధ్యరాముడికి సెంచరీ అంకితమిచ్చిన కీపర్ భరత్



**ముంబయి:** భదారత జట్టు వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ శ్రీరాముడిపై తన భక్తిని చాటుకున్నాడు. స్వదేశంలో ఇంగ్లండ్ లయన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అజేయ శతకంతోమెరిసిన భరత్ ఈ సెంచరీని అయోధ్యరాముడికి అంకితంచేసాడు. సెంచరీ కొట్టాక ఈ బ్యాటర్ వినూత్న సంబరాలుచేసాడు. శ్రీరాముడిలా విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలినట్లు అభినయించి కెమేరా కంటపడ్డాడు. ప్రస్తుతం ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో జనవరి 22న బాలరాముడి ప్రాణప్రతిష్ట జరగనుంది. రెండురోజుల క్రితమే 51 అడుగుల ఎత్తయిన రామ్‌లల్లా కృష్ణశిలా విగ్రహాన్ని గర్భగుడిలో పెట్టారు. ఈ బారాముడికే తన సెంచరీని అంకితమిస్తున్నట్లు శ్రీకర్‌భరత్‌ప్రకటించి తన భక్తిభావాన్ని చాటుకున్నాడు. భరత్ భారత్‌ఏజట్టు తరపున మూడు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతున్నాడు. రెండోమ్యాచ్‌లో భరత్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 165 బంతుల్లో 116 పరుగులుచేసి జట్టును ఓటమినుంచి బయటపడేశాడు. భరత్ వీరోచిత ఇన్నింగ్స్‌తో భారత ఏ జట్టు మ్యాచ్‌ను డ్రాచేసుకుంది. ఈసెంచరీతో భరత్ తన ఎంపిక సరైనదేనని చాటాడు. అయితే తొలిమ్యాచ్‌లో వికెట్‌కీపర్ ఛాన్స్‌వస్తుందో లేదో అనుమానంగానే ఉంది.



## ప్రీక్వార్టర్స్‌తో ముగిసిన ఆండ్రీవా పోరు!

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచలన విజయాలతోనాలుగోరౌండ్‌కుచేరుకున్న రష్యా స్టార్ మిర్రా ఆండ్రీవా పోరాటం ప్రీక్వార్టర్స్‌లోనే ముగిసింది. రెండో రౌండ్‌లో ఆరో సీడ్‌ఒనస్ జబేర్‌ను ఓడించిన ఈ 16 ఏళ్ల యువతి ప్రీక్వార్టర్స్‌లో తొమ్మిదోసీడ్ బార్బరా క్రెజికోవా చేతిలో ఓడింది. ఆదివారంజాన్‌సెనా ఎరీనా వేదికగా ముగిసిన మహిళల ప్రీక్వార్టర్స్ పోరులో ఆండ్రీవా 6-4,3-6,2-6 తేడాతో క్రెజికోవా చేతిలో పరాజయం పాలయింది. ఈ విజయంతో క్రెజికోవా క్వార్టర్‌నసలో డిఫెండింగ్ ఛాంపియన్ అరీనా సబలెంకతో పోటీపడుతోంది. తొలిసెట్ గెలిచిన ఆండ్రీవా తర్వాత అదేజోరు చూపించలేదు. రెండోసెట్‌నుంచి నరకెజికోవా పుంజుకుంది. ఆండ్రీవాను కోలుకోనీయకుండాచేసింది. వరుస సెట్లలో గెలిచి మ్యాచ్‌ను సొంతంచేసుకుంది. తొలిరౌండ్‌లోబ్రిటన్‌కుచెందిన పెరాను ఓడించిన ఆండ్రీవా రెండోరౌండ్‌లోజబేర్‌నుచిత్తుచేసింద.ఇ మూడోరౌండ్‌లో ప్యారీని ఓడించి ప్రీక్వార్టర్స్ అర్హత సాధించింది. అయితేప్రీక్వార్టర్స్‌లో మాత్రం గెలవలేకపోయింది.



## ఖేల్‌రత్న జోడీకి ఇండియా ఓపెన్‌లో నిరాశే!

**న్యూఢిల్లీ:** ఖేల్ రత్న అవార్డుగ్రహీతలజోడీ రుత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలకు ఇండియా ఓపెన్‌లో నిరాశే ఎదురయింది. స్వదేశంలోజరుగుతున్న టోర్నీలో ఈజోడీ 21-15, 11-21, 18-21 తేడాతో దక్షిణకొరియాకు చెందినమిన్ హ్యుక్ సియో సియుంగ్ జేలచేతిలో ఓడింది. ఇటీవలే మలేషియా ఓపెన్ ఫైనల్‌లోనున తదిపోరులో తడబడిన ఈ భారత్‌జోడీ తాజాగా ఇండియా ఓపెన్‌లో కూడా తడబడింది. ఆదివారం ముగిసిన పురుషుల డబుల్స్‌లో సాత్విక్ చిరాగ్‌లు తొలిసెట్‌ను గెలుచుకున్నారు. కానీ దక్షిణ కొరియా జోడీ రెండో రౌండ్‌లో అనూహ్యంగాపుంజుకుని సెట్‌ను చేసుకుంది. మిన్ సియోల దూకుడు ముందు భారత ద్వయం తేలిపోయింది. ఇక మూడో రౌండ్‌లోమన షట్లర్లు పోరాడినామూడు పాయింట్ల తేడాతో దక్షిణకొరియా జంటనే సెట్‌తోపాటు మ్యాచ్‌ను కూడా సొంతంచేసుకుంది. అలాగే పురుషుల సింగిల్స్ టైటిల్:లో చైనా ప్లేయర్ షియుకి 23-21, 21-17 తేడాతో హాంకాంగ్ కు చెందిన లీచెక్‌యూను చిత్తుచేసి టైటిల్‌సాధించాడు. మహిళల సింగిల్స్‌లోచైనీస్ తైఫీకిచెందిన తైజూయింగ్‌టైటిల్ సాధించింది. తుదిపోరులో ఆమె 21-16, 21-12 తేడాతో చైనా క్రీడాకారిణి చెన్‌యూఫీని ఓడించింది. మహిళల డబుల్స్‌లోజపాన్ ద్వయం మత్సుమొటో నగహార 21-12, 21-13తేడాతో ఝంగ్ షుగ్జియన్ జెంగ్‌యు చైనా షట్లర్లనోడించి విజేతగా నిలిచింది.

## షోయబ్ మాలిక్ అరుదైన రికార్డు!



**కరాచి:** పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ సృష్టించిన ఓ రికార్డు నెట్టింట వైరల్ అవుతోంది. మళ్లీపెళ్లిచేసుకున్నట్లుప్రకటించిన తర్వాత షోయబ్ అరుదైన రికార్డు సాధించాడు. టి20ల్లో 13 వేలకుపైగా పరుగులుచేసిన తొలి ఆసియా క్రికెటర్‌గా అవతరించాడు. బంగ్లాదేశ్‌ప్రీమియర్‌లీగ్‌లో ఫార్చ్యూన్ బరిషల్‌తరపున బరిలోకి దిగాడు. రాంగ్‌పూర్ రైడర్స్ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యఛేదనలో షోయబ్ 18 బంతుల్లో 17 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి తన జట్టును గెలిపించాడు. టి20 కెరీర్‌లో 13,010 పరుగులుచేసిన బ్యాటర్‌గా షోయబ్ నిలిచాడు. ఆతడి కంటేక్రిస్‌గేల్ 14,562 పరుగులు చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. మాలిక్ మొత్తం 526 మ్యాచ్‌లు ఆడాడు. 124 అంతర్జాతీయ టీ20ల్లో 2435 పరుగులుచేసాడు. మిగిలినవన్నీ కూడా ఫ్రాంచైజీక్రికెట్‌లోనే ఆడాడు. పిపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్ పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్, కరేబియన్ లీగ్, బిపిఎల్‌తోసహా ఇతర టోర్నీల్లో పాల్గొన్నాడు. ఇక టెస్టులు వన్డేలకు వీడోనకలుపలికిన మాలిక్ టి20లకు రెస్ట్ ఇవ్వలేదు. ఫ్రాంచైజీ లీగుల్లో ఆడుతూనే జాతీయ జట్టులోకి వచ్చే ఛాన్స్‌కోసం ట్రైచేస్తున్నాడు. జూన్‌నుంచి ప్రారంభం అయేనయ పొట్టికప్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

## ఎలాంటి ఒటిపి లేకుండా కొత్త రకం చీటింగ్..కేంద్రం అలర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 21:** సైబర్ నేరాలను అరికట్టేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇలాంటి నేరాల విషయంలో కేంద్రం వినియోగదారులను పదేపదే హెచ్చరికలు జారీ చేస్తోంది. తాజాగా మరో మోసం గురించి హెచ్చరిక జారీ చేసింది. దేశ ప్రజలను సురక్షితంగా ఉండాలని కోరింది. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖ కొత్త హెచ్చరికలు జారీచేసింది. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఎలాంటి ప్రమేయం లేకుండానే వినియోగదారుల బ్యాంకు ఖాతాలో డబ్బు ఖాళీ అవుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీచేసిన హెచ్చరిక. చాలా సందర్భాల్లో వినియోగదారులు ఒటిపిని అడగకుండానే బ్యాంకులో సొమ్ము ఖాళీ అవుతోంది. హ్యాకర్లు వ్యక్తులను ట్రాప్ చేసేందుకు ఫోన్‌కు సందేవం పంపుతున్నారు. మరో మాటలో చెప్పాలంటే, మీరు హ్యాకింగ్‌ను నివారించాలనుకుంటే ఇలా చేయండి అంటూ ఓ మెసేజ్ వస్తోంది. ఇది ఒక సంఖ్యను కూడా ఇస్తుంది. ఈ నంబర్‌కు డయల్ చేయాలని, లేని పక్షంలో తన ఫోన్ స్విచ్ ఆఫ్ అవుతుందని మెసేజ్ ఉంటుంది. అంటే ఫోన్ వల్ల ఉపయోగం ఉండదు. చాలా మందికి ఇది తెలియదు. మెసేజ్‌లో హ్యాకర్లు పంపుతున్న నంబర్‌కు మీరు డయల్ చేస్తే వారు ముందుగా మీ ఫోన్‌కు అన్ని యాక్సెస్‌ను కలిగి ఉంటారు. ఫలితంగా మీరు ఫోన్‌లో ఏమి చేస్తున్నారో హ్యాకర్ లేదా స్కామర్ తెలుసుకోవచ్చు. అప్పుడు మీరు ప్రమాదంలో పడిపోతారు. అంటే మీరు ఫోన్‌లో ఒటిపిని పొందరు. కానీ మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన పూర్తి వివరాలు వారు తెలుసుకుంటారు. మీరు ఇలాంటి మోసాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలనుకుంటే, ముందుగా అలాంటి సందేశాలకు ప్రత్యుత్తరం ఇవ్వకండి. ఎందుకంటే ఫోన్ లేదా సిమ్ కార్డు హ్యాక్ అయితే ఫోన్లలో ఎలాంటి సమాచారం ఇవ్వరు. చాలా సందర్భాలలో మీరు యాప్‌ని ఫోన్‌కి డౌన్‌లోడ్ చేయమని కూడా అడగబడతారు. వాస్తవానికి ఇది విపిఎన్ యాప్, ఇది మీ ఫోన్ నుంచి మొత్తం డేటాను దొంగిలిస్తుంది. అయితే తెలియని నంబర్‌ల లింక్‌పై క్లిక్ చేయవద్దు.



## భారత్‌లో గ్లోబల్ కంపెనీల రిటైల్ బాట !

**న్యూఢిల్లీ, జనవరి 21:** అభివృద్ధి చెందుతున్న ఎమర్జింగ్ ఎకానమీగా ఇండియా ఎదుగుతోంది. దాంతో అంతర్జాతీయంగా చాలా దేశాల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తోంది. అందులో భాగంగానే గ్లోబల్ రిటైల్ కంపెనీలు ఇండియా బాట పడుతున్నాయి. దేశీయ వినియోగదారులను ఆకర్షించడానికి పెద్ద మొత్తంలో స్టోర్లు ఓపెన్ చేస్తున్నాయి. యువత గ్లోబల్ బ్రాండ్లకు ఆకర్షితులు అవుతుండడంతో ఇండియాలో తమ మార్కెట్ పెంచుకోవాలని కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఈ యేడాది ఇండియాలో విదేశీ కంపెనీలు స్టోర్లు ఓపెన్ చేయడానికి సుమారు 160 బ్రాండ్లు లోకల్ సంస్థలతో లేదా సొంతంగా స్టోర్లు పెట్టడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. విదేశీ కంపెనీలకు లోకల్ పార్టనర్లను వెతకడంలో సాయపడే ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ తాజాగా నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఒక యేడాదిలో ఇంత భారీగా విదేశీ బ్రాండ్లు ఇండియాకు రావడం ఇదే మొదటిసారి. విదేశీ కంపెనీలు వచ్చే ఐదేళ్లలో సుమారు 5వేల స్టోర్లను ఓపెన్ చేస్తాయని అంచనా. ఫలితంగా దాదాపు రూ.2078 కోట్లు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంది. ఇండియాలో తమ కార్యకలాపాలు సాగించాలనుకుంటున్న కంపెనీల్లో ఫుడ్ అండ్ బెవరేజెస్ సెక్టార్ సంస్థలే ఎక్కువగా ఉన్నాయని ఫ్రాంచైజ్ ఇండియా హోల్డింగ్స్ చైర్మన్ గౌరవ్ మౌర్య పేర్కొన్నారు. ముఖ్యంగా కేఫ్, కాఫీ, చెయిన్స్ ఏర్పాటు చేయడానికి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని చెప్పారు. సాధారణంగా బర్గర్లు, పిజ్జా స్టోర్లను విదేశీ కంపెనీలు ఎక్కువగా ఓపెన్ చేయడానికి ఆసక్తి చూపిస్తుంటాయి.



## మరిన్ని లేఆఫ్స్ తప్పవు: సుందర్ పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 21:** టెక్ కంపెనీల్లో కొలువుల కోతల కాలం కొనసాగుతోంది. రోజుకో కంపెనీ మొహమాటం లేకుండా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ నుంచి అతిపెద్ద ప్రకటన ప్రస్తుతం ఉద్యోగుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సహా కొత్త ప్రాధాన్యతలపై దృష్టిసారించిన గూగుల్ సెర్చ్ ఇంజిన్ దిగ్గజంలో మరిన్ని ఉద్యోగాల తొలగింపులు తప్పవని భారత సంతతికి చెందిన సిఇఒ సుందర్ పిచాయ్ టెక్కీలను హెచ్చరించారు. ఈ రోల్ ఎలిమినేషన్‌లు కూడా సంవత్సరం తగ్గింపుల స్థాయిలో లేవని, ప్రతి బృందాన్ని తాకబోవని సిబ్బందికి తాజాగా పంపిన ఇ-మెయిల్ ద్వారా వెల్లడించారు. మార్పుల్లో చాలా వరకు ఇప్పటికే ప్రకటించబడ్డాయని, కొన్ని బృందాలు అవసరమైన చోట యేడాది పొడవునా నిర్దిష్ట వనరుల కేటాయింపు నిర్ణయాలను తీసుకుంటాయని, కొన్ని పాత్రలు ప్రభావితం కావచ్చన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణ ప్రమాదాల కారణంగా గూగుల్ గడచిన యేడాది కాలంలో ఏకంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఇదే క్రమంలో పనిలో సమర్థత, సృజనాత్మకత కోసం ఏఐని ఉపయోగించాలనే ఒత్తిడి మధ్య కంపెనీ తన గ్లోబల్ యాడ్ టీమ్ నుంచి వందల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇవి గూగుల్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రకటనలు చేసే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు మెరుగైన మద్దతును అందించే క్రమంలో తీసుకున్న కోతలుగా చెప్పబడింది. కొత్త యేడాది 2024 ప్రారంభం నుంచి గమనిస్తే అమెజాన్ తన ట్విచ్ విడియో స్ట్రీమింగ్, మెజాన్ ఎంజిఎం స్టూడియోలలో వందలాది మంది వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని సిబ్బందిని కూడా తగ్గించింది. కరోనా కాలంలో అమెరికాకు చెందిన సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ దాదాపు 20వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. అలాగే అమెజాన్ మొత్తంగా 27వేల మందిని తొలగించాల్సి వచ్చింది.



## వాణిజ్యం

## కంపెనీల ఆర్థికవృద్ధిపై సిఇఒల ధీమా

**ముంబై, జనవరి 21:** పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల్లో భారతీయ సిఇఒ హవా కొనసాగుతూ ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి తాజాగా వారిపై జరిపిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఎక్కువ శాతం మంది ఒకే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్‌లోని మెజారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (సిఇఒ) రాబోయే 12 నెలల్లో దేశ ఆర్థిక వృద్ధిపై ఆశాజనకంగా ఉన్నట్లు పిడబ్ల్యుసి సర్వే వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 4,702 మంది సిఇఒలలో దేశంలోని 79 సిఇఒలు అభిప్రాయాల ఆధారంగా నివేదిక తయారైంది. వారిలో 86 శాతం మంది ఆర్థిక వ్యవస్థ మెరుగుదలపై నమ్మకంతో ఉన్నారు. గతయేడాది తో పోలిస్తే 30శాతం మంది పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. ఇందుకు విరుద్ధంగా గ్లోబల్ సిఇఒలలో కేవలం 44 శాతం మంది మాత్రమే తమ భూభాగాల్లోని ఆర్థిక అవకాశాల గురించి ఒకే విధమైన ఆశావాదాన్ని పంచుకుంటున్నారు. 2023లో తొమ్మిదవ ర్యాంకు సాధించిన ఇండియా, గ్లోబల్ సిఇఒలకు ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానంగా ఐదవ స్థానానికి చేరుకుంది. దీంతో ప్రపంచ స్థాయిలో భారతదేశ సానుకూల ఆర్థిక దృక్పథం కనిపిస్తోంది. దేశంలోని 62 శాతం మంది బిజినెస్ హెడ్స్ వచ్చే యేడాది తమ కంపెనీల వృద్ధిపై చాలా నమ్మకంగా అంచనాలను వ్యక్తం చేశారు. అయితే గ్లోబల్ సిఇఒలలో కేవలం 37శాతం మంది మాత్రమే ఇలాంటి విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు సర్వే హైలైట్ చేస్తోంది. ద్రవ్యోల్బణం, సైబర్ అటాక్‌లు రాబోయే 12నెలల్లో తమ కంపెనీలకు ప్రాథమిక ముప్పుగా భారత సిఇఒలు గుర్తించారు. ఇండియన్ సిఇఒలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ, 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని సగం మంది ప్రధాన ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నట్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఇటీవల నివేదించింది. కఠినమైన ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ చీలికలు, జనరేటివ్ ఏఐ వేగవంతమైన అభివృద్ధి వంటి సవాళ్లు ఉన్నాయి. ఇందుకు అదనంగా నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ డేటా ప్రకారం ఆహార ధరల పెరుగుదల కారణంగా డిసెంబరు 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుంది.



## టైర్ల పరిశ్రమకు రెడ్ సీ ఎఫెక్ట్..

**ముంబై, జనవరి 21:** భారతదేశంలోని టైర్ల పరిశ్రమ ఎర్ర సముద్రం అంతరాయం కారణంగా రవాణా సమయాలు, సరకు రవాణా ధరలపై ప్రభావం చూపుతోంది. ఈ పరిణామాలు టైర్ల ఎగుమతులతో పాటు వాటికి అవసరమైన ముడిపదార్థాల దిగుమతులను కూడా భారీగా దెబ్బతీస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కేప్ ఆఫ్ గుడ్ హోప్ ద్వారా నౌకలను మళ్లించడం వల్ల ఇండియా-రోటర్‌డ్యామ్ సరకు రవాణా ధరలు 3-4రెట్లు పెరిగాయని, అలాగే రవాణా సమయం 14 రోజులు పెరిగిందని ఆటోమోటివ్ టైర్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ బుధ్రాజా వెల్లడించారు. తూర్పు తీరానికి 8-10 రోజులు పెరిగిందన్నారు. పశ్చిమ తీరానికి సరకు రవాణా ధరలు రెట్టింపు కాగా, తూర్పు తీరానికి 40 శాతం పెరిగింది. కంటైనర్ లభ్యత కూడా కొంతమేర ప్రభావం చూపిందని, అయితే కార్యకలాపాలకు అంతరాయం కలగలేదని స్పష్టం చేశారు. భారత్ నుంచి యుఎస్ ఈస్ట్ కోస్ట్, యూరప్, పశ్చిమ ఆసియా తూర్పు, ఆఫ్రికా దేశాలకు సరకులను పంపడానికి ఎర్ర సముద్రం ఒక ప్రముఖ ఛానెల్. సౌత్‌ల్యాండ్ రబ్బర్ గ్రూప్‌తో కలిసి పనిచేస్తున్న రాజీవ్



థారియన్, భారతీయ మార్కెట్‌కు సహజ రబ్బరు ప్రధాన ప్రాసెసర్ అలాగే దిగుమతిదారు కూడా. ప్రస్తుత సమయంలో వివిధ దేశాల మధ్య రవాణా ఛార్జీలు 100 నుంచి 300శాతం మేర పెరిగాయి. కంటైనర్‌ల కొరత తీవ్రంగా ఉంది. సముద్రయానంలో బాక్కులకు ఎక్కువ సర్క్యులేషన్ సమయం ఉండడం వల్ల అన్ని ప్రదేశాల నుంచి ప్రణాళికాబద్ధమైన సరుకులు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా, యూరప్‌లోని అనేక టైర్ కంపెనీలు సమీప షిప్‌మెంట్‌ల కోసం దూకుడుగా కొనుగోలు చేయడానికి, రాబోయే వారాలు, నెలల్లో షిప్పింగ్‌లో ఆలస్యం అయ్యే ప్రమాదం కారణంగా ఎన్ఆర్‌తో సహా ముడిపదార్థాల బఫర్ స్టాక్‌ను పెంచడానికి దారితీసిందన్నారు. సాధారణంగా రబ్బర్ ఉత్పత్తి అత్యధికంగా నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య కాలంలో ఉంటుంది. ఆ తర్వాత చలికాలం కారణంగా చాలా దేశాలు తక్కువ ఉత్పత్తి సీజన్‌లోకి వెళతాయని తెలుస్తోంది. ఎర్ర సముద్ర సంక్షోభం పరిశ్రమ దేశీయ కొనుగోళ్లను ప్రభావితం చేయలేదని ఇండియన్ రబ్బర్ డీలర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.